


GST NO: 36ACPPF9587L2ZM
TELTEL/2013/53323

# సమయజ్యోతి

ప్రతీ అక్షరం – ప్రజలకోసం
తెలుగు దిన పత్రిక
CELEBRATING 12TH YEAR ANNIVERSARY

సంపుటి : 12 సంచిక : 89 పేజీలు : 12 ఆదిలాబాద్ వెల రూ : 01 ఆదివారం 08 జూన్ 2025 ఎడిటర్ : ఫైసల్ ఖాన్




## తెలంగాణ రైతాంగానికి కెసిఆర్ శ్రీరామరక్ష

రైతు ప్రయోజనాలు కాపాడేది బిఆర్ఎస్సే

కాంగ్రెస్, బిజెపిలు గోదావరి,కృష్ణ దోపిడీలపై మాట్లాడరు

కాళేశ్వరంపై కావాలనే పదేపదే అబద్దాల ప్రచారం

మాజీమంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రిసడెంట్ కెటిఆర్


హైదరాబాద్,జూన్7(సమయజ్యోతి):

గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఎప్పటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు.. ఇదే కాంగ్రెస్ పాలన అని విమర్శించారు. నీళ్ల విషయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీజేపీ దుష్ప్రచారం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుళ్లు వస్తే దాన్ని పట్టుకొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాళ్లు అంటే.. దాన్ని పట్టుకొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు అంటున్నారని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు తెలంగాణ భవన్‌లో పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'తెలంగాణ ఉద్యమానికి శీర్షిక నీళ్లు, నిధులు, నియామకాలు. అందుకే పదేండ్ల కేసీఆర్ ప్రభుత్వం ఈ మూడు రంగాల్లో సంపూర్ణమైన న్యాయం చేసింది. నీళ్ల విషయంలో కృష్ణా, గోదావరిలో ప్రతినీటి బొట్టు-ను ఒడిసిపట్టి చుక్క నీటిని వదలకుండా కాళేశ్వరం లాంటి ప్రాజెక్టును కాలంతో పోటీపడి కట్టినా, పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని దాదాపు 90 శాతం పూర్తిచేసినా, సీతారామ ప్రాజెక్టును కూడా 90 శాతం పూర్తిచేసి తెలంగాణ రైతాంగం ప్రయోజనం కోసం కేసీఆర్ సర్కారం నిరంతరం పనిచేసింది. కానీ నేడు నీళ్లు, నిధులు, నియామకాలు అనే శీర్షిక ఎక్కడో పోయింది. ఇవాళ రాష్ట్రంలో జరుగుతున్న నిందలు, దందాలు, చందాలు. బీఆర్ఎస్ మీద నిందలు, బిల్డర్లు కాంట్రాక్టర్లతో దందాలు, రాహుల్ గాంధీకి చందాలు.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పని ఇది. నిస్సిగ్గుగా రాష్ట్ర ముఖ్యమంత్రి గానీ, బీజేపీ నీళ్ల విషయంలో చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టడానికి హరీశ్‌రావు వివరంగా సమాచారం అందిస్తారు. గుజరాత్‌లో మార్బీ అనే ప్రాంతంలో ఒక పెద్ద బ్రిడ్జి కూలి పోయి 140 మంది చనిపోయినా ఏ ఎన్‌డీఎస్‌ఏ పోదు, ఏజెన్సీ పోదు. ఆ 140 మంది చావులకు ఫలానావాడు బాధ్యుడని ఏ ఏజెన్సీ గానీ, కేంద్ర ప్రభుత్వం గానీ మాట్లాడదు. బీహార్‌లో నాలుగు రోజులకి ఒక బ్రిడ్జి కూలిపోతున్నా అడిగే నాథుడు లేడు.




## ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ విధానం

భారత విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ శనివారం న్యూఢిల్లీలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీని కలిశారు. డేవిడ్ లామీ తన ప్రతినిధి బృందంతో కలిసి భారతదేశానికి చేరుకున్నారు. ఈ సమావేశంలో డాక్టర్ జైశంకర్ మాట్లాడుతూ భారత్ ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ పాలసీని కలిగి ఉందని, మిత్ర దేశాన్ని దాన్ని అర్థం చేసుకుంటాయని ఆశిస్తున్నామన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిని ఖండించినందుకు, ఉగ్రవాదానికి వ్యతిరేకంగా మద్దతు ఇచ్చినందుకు భారత విదేశాంగ మంత్రి బ్రిటిష్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.బ్రిటిష్ విదేశాంగ మంత్రి డేవిడ్ లామీ రెండు రోజుల భారత పర్యటన కోసం శనివారం ఉదయం న్యూఢిల్లీ చేరుకున్నారు. లామీ బృందం పర్యటన రెండు దేశాల మధ్య సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని సమీక్షించనున్నది. ఈ సందర్భంగా మంత్రి జైశంకర్ మాట్లాడుతూ తాము ఉగ్రవాదంపై జీరో టాలరెన్స్ పాలసీని అవలంబిస్తామన్నారు. తమ మిత్రదేశాలు దీన్ని అర్థం చేసుకుంటాయని ఆశిస్తున్నామన్నారు. ఇటీవల ముగిసిన భారతదేశం-యూకే స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాన్ని పదం నిజమైన అర్థంలో ఒక మైలురాయిగా జైశంకర్ అభివర్ణించారు.



ఈ సమావేశంలో పాకిస్తాన్ నుంచి సరిహద్దు ఉగ్రవాదం అంశాన్ని కూడా భారతదేశం లేవనెత్తింది.గత నెలలో జరిగిన సైనిక ఘర్షణ సమయంలో ఉద్రిక్తతలను తగ్గించే ప్రయత్నంలో భారతదేశం, పాకిస్తాన్ రెండింటితోనూ సంప్రదింపులు జరిపిన దేశాల జాబితాలో బ్రిటన్ సైతం ఉంది. మే 16 నుంచి లామీ ఇస్లామాబాద్‌లో రెండు రోజులు పర్యటించారు. ఈ సందర్భంగా సైనిక కార్యకలాపాలను నిలిపివేయడానికి మే 10న భారతదేశం, పాకిస్తాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఆయన స్వాగతించారు. భారతదేశ పర్యటనకు ముందు, డేవిడ్ లామీ కూడా పాకిస్తాన్‌లో రెండు రోజుల పర్యటించిన ఆయన.. భారతదేశం -పాకిస్తాన్ మధ్య కుదిరిన కాల్పుల విరమణను కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.

## కాళేశ్వరం వివాదంలోకి లాగే యత్నం

కావాలనే ఈటెల కమిషన్ ముందు అబద్దాలు

మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వివరణ

సుమోటోగా కమిషన్ ముందు హాజరవుతానని వెల్లడి

హైదరాబాద్,జూన్7(ప్రజా ఎన్‌కౌంటర్ ):



కాళేశ్వరం వివాదంలోకి తనను కావాలని లాగుతున్నారని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి ఈటల అబద్ధాలు చెప్పారన్నారు. సబ్ కమిటీకి, కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధం లేదని.. మేడిగడ్డ ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చిన తర్వాత కమిషన్ వేశారని చెప్పారు. కాళేశ్వరం విషయంలో మాజీ మంత్రి ఈటల చేసిన ప్రకటన పూర్తిగా అవాస్తవమని చెప్పారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్ ముందు ఈటల అబద్ధాలు చెప్పాల్సిన అవసరమేంటి? ఈటల ఆనాలోచితంగా వాంగ్మూలం ఇచ్చారా? అలాంటి పరిస్థితులు వచ్చాయా? తప్పుడు ప్రకటనలతో ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరు.



## సోనియాకు అస్వస్థత : సిమ్లా ఆస్పత్రిలో చేరిక

సిమ్లా,జూన్7(ప్రజా ఎన్‌కౌంటర్ ):

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. దీంతో ఆమెను సిమ్లాలోని ఇందిరాగాంధీ మెడికల్ కాలేజీ ఆసుపత్రిలో శనివారం నాడు చేర్చారు. ప్రస్తుతం ఆమెకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఆసుపత్రిలో సోనియాగాంధీ చేరిన విషయాన్ని హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుఖు ప్రిన్సిపల్ అడ్వైజర్ (మీడియా) నరేష్ చౌహాన్ ధ్రువీకరించారు. స్వల్ప ఆరోగ్య సమస్యలతో రొటీన్ హెల్త్ చెకప్ కోసం ఆమె ఆసుపత్రిలో చేరినట్టు- చెప్పారు. ఆమె ఆరోగ్యం నిలకడగా ఉందని తెలిపారు. సోనియాగాంధీకి ఎంఆర్ఐ పరీక్షలు జరిపినట్టు- తెలుస్తోంది. 78 ఏళ్ల సోనియాగాంధీ చివరిసారిగా మే 27న దివంగత ప్రధాని జవహర్‌లా నెహ్రూ 61వ వర్ధంతి సందర్భంగా కనిపించారు.

## ఛత్తీస్‌ఘడ్‌లో కొనసాగుతున్న ఎన్‌కౌంటర్

తాజా కాల్పుల్లో మరో ఐదుగురు మావోల హతం



రాయ్‌పూర్,జూన్7(సమయజ్యోతి):

ఛత్తీస్‌గఢ్ అడవుల్లో గత కొన్ని రోజులుగా తుపాకుల మోత మోగుతోంది. ఆపరేషన్ కగార్‌లో భాగంగా యాంటీ నక్సల్ ఆపరేషన్ చేపట్టిన భద్రతా దళాలు.. కంటికి కనిపించిన మావోయిస్టులను కాల్చుకుంటూ పోతున్నాయి. ఇప్పటికే పలువురు అగ్రనేతలు ఎదురు కాల్పుల్లో మృతి చెందిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం కూడా ఛత్తీస్‌గఢ్‌లో భారీ ఎన్‌కౌంటర్ చోటుచేసుకుంది.బీజాపూర్ ల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మరణించారు. ఘటనాస్థలిలో రెండు ఏకే 47 రైఫిళ్లు, భారీగా ఆయుధాలు, పేలుడు పదార్థాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నాలుగు రోజులుగా అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఏడుగురు మావోయిస్టులు మరణించారు. బీజాపూర్ జిల్లాలోని నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు సంచరిస్తున్నారనే సమాచారం మేరకు జిల్లా రిజర్వ్ గార్డ్స్(డీఆర్‌జీ), స్పెషల్ టాస్క్‌ఫోర్స్(ఎస్‌టీ-ఎఫ్) భద్రతా దళాలు గత నాలుగు రోజులుగా సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో గురు, శుక్రవారాల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సుధాకర్, భాస్కర్ మరణించారు. భాస్కర్‌పై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రూ.20 లక్షలు, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం రూ.25 లక్షల రివార్డు ప్రకటించగా, సుధాకర్‌పై రూ.40 లక్ష రివార్డు ఉన్నది.



## బనకచర్లపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు

ఎపి ప్రభుత్వం కేంద్రానికి డిపిఆర్ ఇచ్చింది సిఎం రేవంత్ కూడా

జలవనరుల శాఖను కలవాలి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,జూన్7(సమయజ్యోతి):

బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. బనకచర్ల మీద కేంద్రం నిర్ణయం తీసుకోలేదని తేల్చి చెప్పారు. గోదావరి జలాల పంపిణీ మేరకు తెలంగాణకు అన్యాయం జరగవద్దని, ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయాలని కోరుతున్నాను.. ఎందుకు బనకచర్ల ప్రాజెక్టును నిలిపి వేయాలనే దానిపై పూర్తి వివరాలతో జల వనరుల శాఖను కలవాలని కోరారు. బనకచర్ల ప్రాజెక్టు వలన తెలంగాణకి ఏ విధంగా నష్టం జరుగుతోందో డీటెయిల్డ్ గా లేఖ రాయాలని తెలంగాణ ప్రభుత్వానికి సూచనలు చేశారు. అయితే, గత వారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి డీపీఆర్ ఇచ్చిందని అన్నారు. కేంద్రం ఇంకా ఆ రిపోర్ట్ పరిశీలించలేదు.. బనకచర్ల ప్రాజెక్ట్ రిపోర్ట్ చదవలేదు.. అధ్యయనం చేసిన తరువాత నిర్ణయం తీసుకుంటుంది.. కేంద్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా వ్యవహరిస్తోందని కిషన్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు ఎలిజిబిలిటీ- వచ్చింది అని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.త్వరలో అధ్యక్షుడి ఎన్నిక ఉంటుంది.. నేను మరోసారి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండను.. సేవ్ తెలంగాణ నినాదంతో బీజేపీ ముందుకు వెళ్తుంది..

## కాళేశ్వరం విచారణకు హాజరవుతా

కమిషన్ ముందు వాస్తవాలు ఉంచుతా కాళేశ్వరంపై ఎవ్వరికీ

భయపడేది లేదు కాళేశ్వరం ద్వారా లక్ష ఎకరాలకు పైగా నీరందించిన

ఘనత మాది నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది విచారణకు

వెళ్లడం ద్వారా నిజాలు నిరూపిస్తా మాజీమంత్రి హరీష్ రావు వెల్లడి

హైదరాబాద్,.జూన్7(సమయజ్యోతి):

కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరవుతానని కాళేశ్వరం కమిషన్ విచారణపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు కీలక వ్యాఖ్యలు చేశారు. కాళేశ్వరం కమిషన్‌కు తాము భయపడుతున్నామని సీఎం రేవంత్ రెడ్డికి ఎవరు చెప్పారని ప్రశ్నించారు. కాళేశ్వరం కమిషన్ ముందు వాస్తవాలను ఉంచుతామని చెప్పారు. కాళేశ్వరంపై కాంగ్రెస్ దుష్ప్రచారాన్ని పటాపంచలు చేస్తామని తెలిపారు. బీజేపీకి ఎన్‌డీఎస్‌ఏ జేబు సంస్థలా మారిందని ఆయన పేర్కొన్నారు. మిగతా 2లో



# మెడికల్ కళాశాలకు పార్థివ అందజేత

**సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా జూన్-07సమయజ్యోతి**



తాను మృతి చెందిన తన దేహాన్ని పలువురికి ఉపయోగపడే విధంగా మలచాలనే సంకల్పంతో మృత్యువాత పడిన అనంతరం తన దేహాన్ని కుటుంబ సభ్యుల సహకారంతో మెడికల్ కళాశాలకు అందించాలన్న సంకల్పాన్ని వారి కుటుంబ సభ్యులు నెరవేర్చారు. పలువురు మెడికల్ విద్యార్థులు తన దేహంతో వైద్య వృత్తిలో రాణిస్తారని సంకల్పించిన వారి కోరికను కుటుంబ సభ్యులు నెరవేర్చారు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన కీ.శే. పెగడ లక్ష్మి నారాయణ శుక్రవారం రాత్రి సమయంలో అనారోగ్యంతో మృతిచెందగా వారి ఆశయం మేరకు, కుటుంబ సభ్యులు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ,ప్రతిమ మెడికల్ కాలేజీ కరీంనగర్ వారికి శరీర దానం చేశారు. ,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మా చారిని సంప్రదించగా,ప్రతిమ మెడికల్ కాలేజీ కరీంనగర్ వారి సహకారంతో దేహాన్ని వారికిఅందించారు.మరణించి కూడా వైద్య విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడుతున్న శరీరదాత లక్ష్మి నారాయణ కి నివాళులు అర్పిస్తూ సహకరించిన కుటుంబ సభ్యులు పెగడ రాజమౌళి, రమేష్, అయిలయ్య, పరుష రాములు, చందు, శ్రీనివాస్, ఆంజనేయులు,కిషన్,సూర్యం ల కు ప్రతిమ మెడికల్ కాలేజీ అనాటమీ హెడ్, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిషన్ రెడ్డి, సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి,కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి, గౌరవ అధ్యక్షులు సానా రామకృష్ణా రెడ్డి, లయన్స్ క్లబ్ జిల్లా చీఫ్ కో-ఆర్డినేటర్ వలస నీలయ్య, ముఖ్య సలహాదారులు నూక రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, ముత్యాల నరసయ్య, అభినందనలు తెలిపారు..



# సమాజ సేవలో అవోపా ఎల్లప్పుడూ ముందుంటుంది

## - ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్మాసు కాంతయ్య

**లక్షెట్టిపేట, జూన్ 7 సమయజ్యోతి**

సమాజ సేవలో అవోపా ఎల్లప్పుడు ముందుంటుందని ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్మాస్ కాంతయ్య అన్నారు. శనివారం స్థానిక వాసవి మాత దేవాలయంలో మంచిర్యాల జిల్లా అవొపా, యూనిట్ అవోపాల ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా హాజరూ అయి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నల్మాసు కాంతయ్య మాట్లాడుతూ....... మానవసేవయే మాధవసేవ అని అన్నట్టు అవోపానిజం చేస్తుందన్నారు. పేద వర్గాలకు ఆరోగ్య, విద్య వంటి కనీస సదుపాయాలలో సమగ్ర అవగాహన పెంపొందించడంలో అవొపా విజయం అయిందన్నారు. మంచిర్యాల జిల్లా యూనిట్ అవోపాలు ఇక ముందు కూడా అనేక కార్యక్రమాలు చేపట్టాలని వారికి తన వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. కాలేశ్వరంలో పుష్కరాల సమయంలో 70 లక్షల రూపాయలతో లక్ష మందికి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడంలో ఆర్యవైశ్య సంఘాల పాత్ర ఎనలేనిది అని ఆయన కొనియాడారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు రాజమౌళి, యూనిట్ అధ్యక్షుడు కొత్త కిరణ్ కుమార్ లు మాట్లాడుతూ.... భవిష్యత్తులో ప్రతి ఒక్కరికి బ్లడ్ గ్రూప్ పరీక్ష చేయించి బ్లడ్ బ్యాంకు ను ఏర్పాటు చేసే ఆలోచన ఉందన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు సేవలు అందిస్తే మానవ జన్మ ధన్యమవుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ఎన్నికైన జిల్లా కార్యదర్శి కొంజర్ల శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి రవీందర్, యూనిట్ కార్యదర్శి చింతల శ్రీనివాస్, ఆర్థిక కార్యదర్శి దొమ్మాటి శ్రీకాంత్, మహిళా ఆవోపా జిల్లా అధ్యక్షురాలు వజ్జల రమాదేవి, పట్టణ అధ్యక్షురాలు సరిత, కార్యవర్గం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆవోపా రాష్ట్ర కార్యదర్శి గుండా ప్రభాకర్, ఐక్య వ్యాపార సంఘం అధ్యక్షుడు మైలారపు సుధాకర్, లక్షెట్టిపేట కిరాణా సంఘం అధ్యక్షుడు సాయిని రవీందర్, ఉత్కూర్ కిరాణా సంఘం తాటికొండ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# బడి ఈడు పిల్లలు అందరూ బడిలో

**సమయజ్యోతి యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జూన్ 07**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం ఆత్మకూరు యం మండలం ప్రాథమిక పాఠశాల కూరెళ్ళ ఆధ్వర్యంలో శుక్రవారం నుండి జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో శనివారం కూరెళ్ల గ్రామంలో డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేశారు.అదేవిధంగా బడి ఈడు పిల్లల్ని గుర్తించి,ఒకటవ తరగతిలో విద్యార్థులను కూడా జాయిన్ చేసుకోవడం జరిగింది.డోర్ టు డోర్ క్యాంపెయిన్ లో భాగంగా ఉపాధ్యాయులు అందరూ గ్రామస్తులను మీ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి,మీ విద్యార్థుల బాధ్యత మాది అని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కట్ట రమేష్,ఉపాధ్యాయులు మౌనిక,ఆనంద్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంకా గ్రామస్తులందరూ ఉపాధ్యాయుల వెంట పాల్గొన్నారు.

# తెలంగాణ రైతాంగానికి కెసిఒఆర్ శ్రీరామరక్ష

మొదటి పేజీ తరువాయి

అదే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా సుంకిశాల రి-ట్రైనింగ్ వాల్ కూలిపోయి రూ.100 కోట్లు- నష్టం జరిగితే ఎన్‌డీఎస్‌ఏ రాదు, ఎవడు రాడు. అలానే అవినీతి, కమీషన్ల కక్కుర్తితో ఎస్‌ఎల్‌బీసీ టన్నెల్ కుప్పకూలిపోయి 8 మంది చనిపోయినా.. ప్రమాదం జరిగి 100 రోజులు గడుస్తున్నా ఇప్పటికీ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రేవంత్ రెడ్డి, కేంద్రంలో ఉండే ఒక్క మంత్రి ఒక్క మాట కూడా మాట్లాడరు. ఎవరూ బాధ్యత తీసుకునేవారు లేరు. అలాగే వట్టెం పంప్ హౌస్ మునిగిపోతే దాని గురించి మాట్లాడే వాళ్ళు లేరు, పెద్ద వాగు ప్రాజెక్ట్ రెండు సార్లు కొట్టుకు పోయినా అడిగేవాడు లేడు. కానీ కాళేశ్వరంలో 100 కాంపోనెంట్లు ఉంటే ఒక్క మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లలో ఒక దగ్గర పగుల్లు వస్తే దాన్ని పట్టు-కొని దున్నపోతు ఈనిందని కాంగ్రెస్ వాడు అంటే దాన్ని పట్టు-కొని దుడ్డెని కట్టేయమని బీజేపీ వాళ్లు రెండు రోజుల్లో ఎన్‌డీఎస్‌ఏ రిపోర్టును వారి పార్టీ ఆఫీసులో తయారు చేశారు ప్రజలను భ్రమింపచేసే ప్రయత్నం చేశారు. దానికి తిరుగులేని విధంగా ఎల్ అండ్ టీ-సంస్థ ఎన్‌డీఎస్‌ఏ నివేదికను తిరస్కరిస్తున్నామని స్పష్టం చెప్పింది. అది చెత్తబుట్టలో పడేయడానికి తప్ప ఎందుకు పనికిరాదని చెప్పారు. మేడిగడ్డ బ్యారేజీని కట్టిన సంస్థ పనికిరానిదైతే కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని అదే సంస్థతో ఎందుకు కట్టించావని రేవంత్ రెడ్డిని అడుగుతున్నా. కాంగ్రెస్ కార్యాలయాన్ని కూడా తెలంగాణ నుంచి పోయిన మూటలతో కట్టారని అందరికీ తెలుసు. వాస్తవాలు తెలియజెప్పడానికి, కాంగ్రెస్, బీజేపీలు కుమ్మ-క్కై-÷-క నీళ్లిచ్చిన కేసీఆర్ మీద, నీళ్లిచ్చి కన్నీళ్లు తుడిచిన కేసీఆర్ ప్రభుత్వంపైన అభాండాలు వేసే ప్రయత్నం చేస్తున్నారు. కమిషన్ పేరుతో నాటకాలు ఆడుతున్న విషయంలో వాస్తవాలను బట్టబయలు చేయడానికే హరీశ్ రావును తానే కోరాను. ఈ పరంపరలో ఇది మొదటి మీటింగ్. డాలస్, లండన్‌లో చాలామంది ఎన్‌ఆర్‌ఐలు తమకు కూడా వివరాలు చెప్పాలని, మేము కూడా సోషల్ మీడియాలో చెప్తామన్నారు. ఈ విషయంలో ఒకడేమో బట్టకాల్చి మీదేస్తుంటే.. మరొకడేమో తానా అంటే తందానా అంటు-న్నడు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు కలిసి తెలంగాణ బొండిగ పిసికే ప్రయత్నం చేస్తున్నరు. తెలంగాణ ముఖ్యమంత్రిగా కేసీఆర్ చేసిన పనిని కావాలని అపవాదులు వచ్చేవిధంగా అనుమానాలు కలిగేలా ప్రచారం చేస్తున్నరు, వాస్తవాలు చెప్పాలని కోరారు. జిల్లాల్లో కూడా ఇలాంటి మీటింగ్‌లు ఏర్పాటు-చేస్తాం. ఇది మొదటి ప్రయత్నం కాదు. ఇప్పటికే మేడిగడ్డం పోయాం. దానిని వెంటనే రిపేర్ చేయాలని, నీళ్లిచ్చే అవకాశం ఉన్నా ఇవ్వడం లేదని ఎన్‌డీఎస్‌ఏ యాక్ట్ కూడా చూపెట్టాం. ఓనరే రిపేర్ చేయాలని అందులో ఉంది. ప్రభుత్వం దానిని ఇప్పటికీ పట్టించుకోవడం లేదు. రైతుల పొలాలను ఎండబెడుతున్నది. ఈ విషయంలో ప్రభుత్వం తన వైఖరిని చెప్పాలి. గోదావరి జలాల విషయంలో ఏపీ అనుమతుల్లేకుండా కడుతున్న ప్రాజెక్టు మీద ముఖ్యమంత్రి మాట్లాడడు, బీజేపీ కేంద్ర మంత్రులు మాట్లాడరు, కాంగ్రెస్ బీజేపీ వాళ్లు నోరు తెరవరు. అందుకే గోదావరి, కృష్ణా జలాల విషయంలో రాష్ట్ర రైతాంగానికి, రైతాంగ ప్రయోజనాలకు ఏనాటికైనా కేసీఆర్ నాయకత్వమే శ్రీరామరక్షని కేటీఆర్ అన్నారు.

# కాళేశ్వరం విచారణకు హాజరవుతా

మొదటి పేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్టు రాష్ట్రానికి కల్పతరువని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా మొత్తం 20 లక్షల 33 వేల 572 ఎకరాలకు సాగునీరు అందిస్తే, ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. ఒక ఏడాది కరువు వస్తే, ఎస్సారెస్పీకి కూడా నీళ్లను రివర్స్ పంపింగ్ చేశామన్నారు. తెలంగాణ భవన్‌లో కాళేశ్వరం ప్రాజెక్టుపై హరీశ్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మిడ్ మానేర్ నుంచి ఎల్‌ఎండీకి నీళ్లు తెచ్చి, అక్కడి నుంచి ఎస్సారెస్పీ స్టేజ్ 1కు నీళ్లిచ్చామన్నారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2లో తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ దాకా నీరు అందించామని చెప్పారు. కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం నీళ్లు పంపించి పంటలు కాపాడిందని తెలిపారు. ఇది వాస్తవమైన రిపోర్టు అని, నీటి పారుదలశాఖ అధికారులిస్తున్న నివేదిక అని వెల్లడించారు. కానీ కాంగ్రెస్ నాయకులు 50 వేల ఎకరాలే పారిందని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పడక ముందు గోదావరి జలాల సద్వినియోగానికి ఎవరూ కృషి చేయలేదు. 2007 నుంచి 2014 వరకు కేంద్రంలో, మహారాష్ట్రలో, ఏపీలో కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నప్పటికీ తుమ్మడి హట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణం కోసం కేంద్రం నుంచి ఏ అనుమతి సాధించలేదు. బీఆర్‌ఎస్ పార్టీలో ఆలోచన చేసినం, తెలంగాణ పచ్చబడాలంటే గోదావరి జలాలే కావాలనుకున్నం. గోదావరి నది 1465 కిలోమీటర్లు ప్రవహిస్తుంటే, అందులో 750 కిలోమీటర్లు తెలంగాణలోనే ప్రవహిస్తున్నది. ఉమ్మడి ఏపీ రాష్ట్రంలో 1480 టీ-ఎంసీల కేటాయింపులుంటే, తెలంగాణ వాటా 969 టీఎంసీలు. కానీ, వాస్తవంగా అందులో తెలంగాణ వాడకం ఏనాడూ 400 టీ-ఎంసీలు మించలేదు. 2014 వరకు తెలంగాణలో గోదావరిపై కట్టిన ప్రాజెక్టులు ఎస్సారెస్పీ, దేవాదుల మాత్రమే. తెలంగాణ ఉద్యమం ఉప్పెనలా వస్తే, తలొగ్గిన కాంగ్రెస్ ప్రభుత్వం.. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత - చేవెళ్ల ప్రాజెక్టుకు రూపకల్పన చేసింది. అక్కడ నీటి లభ్యత ఉండదు. ప్రాణహిత-చేవెళ్ల నీటి నిల్వ సామర్థం కేవలం 11 టీ-ఎంసీలు మాత్రమే. కాళేశ్వరం ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థం 141 టీ-ఎంసీలు.. రెండింటి మధ్య ఎంత తేడా.. 2014 వరకు కాంగ్రెస్ నాయకులు సర్వే, మొబిలైజేషన్ అడ్వాన్సుల కింద రూ.2328 కోట్లు- కాంట్రాక్టర్లకు ఇస్తే, పనులు జరగనేలేదు. ఇందులో త-÷-టటె-డు మట్టి కూడా ఎత్తకుండా మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరిట రూ.1052 కోట్లు- కాంగ్రెస్ ప్రభుత్వం స్వాహా చేసిందని స్వయంగా కాగ్ తన రిపోర్టులో వెల్లడించింది. ఇట్లా ఆ పైసలు కాంగ్రెస్ నాయకులు తీసుకొని జేబులు నింపుకున్నరు. అప్పుడు మంత్రులుగా ఉన్నది కూడా ఇదే కోమటిరెడ్డి, ఉత్తమ్, శ్రీధర్ బాబులే. ఆనాడు రేవంత్ రెడ్డి తెలుగుదేశం పార్టీలో ఉండి విమర్శించిండు. జలయజ్ఞం కాదు.. ధనం యజ్ఞం అన్నడు. కానీ ఈరోజు రేవంత్ రెడ్డే కాంగ్రెస్ అవినీతిని వెనకేసుకొస్తున్నడు. ఈ మధ్య ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడిండు. ప్రాణహిత చేవెళ్ల కోసం మేం రూ.10 వేల కోట్లు- ఖర్చు పెట్టినం, ఇంకో రూ.20 వేల కోట్లు- పెడితే అయిపోతుండె అన్నడు. నేను లెక్కలన్నీ తీయిస్తే కాంగ్రెస్ ఖర్చు చేసింది రూ.3700 కోట్లు- మాత్రమేనని తేలింది. ఎందుకీ గోబెల్స్ ప్రచారం?. ప్రాజెక్టు ఖర్చు పెరిగిందని దుష్ప్రచారం చేస్తున్నరు ఈ కాంగ్రెస్ నాయకులు. 2007లో రూ.17,875 కోట్లకు జీవో ఇచ్చి, ఏ పని చేయకుండానే ప్రాజెక్టు ఖర్చును రూ.38,500 కోట్లకు పెంచింది కూడా వీళ్లే. ఆ తర్వాత కేంద్రానికి పంపినపుడు రూ.40,300 కోట్లకు పెంచారు ఇదే కాంగ్రెస్ నాయకులు. ఇదీ వీళ్ల నిర్వాకం అని హరీశ్‌రావు అన్నారు. కాళేశ్వరం కమిషన్ ముందు విచారణకు వెళ్తామని హరీశ్ రావు చెప్పారు. ఇక్కడ ఎవరూ భయపడడం లేదని తెలిపారు. తమకేం భయం లేదని, బాజాప్తా విచారణకు హాజరవుతామని స్పష్టం చేశారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,జూన్7 (సమయజ్యోతి):**

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. రాహుల్ వాదనలు నిరాధారమని, చట్ట నియమాలకు అవమానమని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ 2024 డిసెంబర్ 24న కాంగ్రెస్‌కు పంపిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తడం ద్వారా ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టంపై అగౌరవానికి సంకేతం మాత్రమే కాకుండా, వారి సొంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధుల ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఇది ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరాశ పరుస్తుంది. ఓటర్ల నుంచి ఏదైనా ప్రతికూల నిర్ణయం తర్వాత ఇలా చెప్పడం ద్వారా ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం అని పేర్కొంది. గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఇదే తరహాలో త్వరలో బిహార్‌లో జరుగనున్న ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరుగుతుందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన తన ఎక్స్‌లో షేర్ చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుందన్నారు. ఐదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని రాహుల్ పేర్కొన్నారు. తొలి దశలో ఎన్నికల సంఘంలో రిగ్గింగ్ ప్రక్రియ ప్రారంభమవుతుందని.. ఎలక్టోరల్ రోల్‌కు నకిలీ ఓటర్లను జోడిస్తారని ఆరోపించారు. ఆ తర్వాత బోగస్ ఓట్ల ఆధారంగా బీజేపీ గెలుస్తుందని, ఆధారాలను దాచిపెడుతారని విమర్శించారు. రిగ్గింగ్‌ను మ్యాచ్ ఫిక్సింగ్‌తో పోల్చారు. చీటింగ్ చేసిన పార్టీ గెలుస్తుందని, కానీ దాని వల్ల వ్యవస్థలన్నీ నష్టపోతాయన్నారు. ప్రజల్లో విశ్వాసం నాశనం అవుతుందన్నారు. మహారాష్ట్రలో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్ .. త్వరలో బీహార్ ఎన్నికల్లో జరుగ బోతోందన్నారు. మ్యాచ్ ఫిక్స్ ఎన్నికలు ఏ ప్రజాస్వామ్య దేశానికైనా విషం లాంటిందని వ్యాఖ్యానించారు.

# వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దు

**ప్రజల్లోకి వెళ్లండి..కార్యక్రమాలు వివరించండి**

**ప్రతి ఒక్కరూ పనితీరు మెరుగు పర్చుకోవాల్సిందే**

**కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే లాగా వ్యవహరించాలి**

**ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా 12న ర్యాలీలు, విజయోత్సవాలు**

**పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్**

**అమరావతి,జూన్7 (సమయజ్యోతి):**

కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని.. ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగు పరుచుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరించాలని కోరారు. శనివారం తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సందర్భంగా జూన్ 12వ తేదీన అమరావతిలో 2 వేలమందితో ఓ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఏడాది పాలనపై 12న నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేయాలని నిర్ణయించారు. అదే రోజున సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నారు. వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై ఇక్కడ చర్చించనున్నారు.ఆ తర్వాత కూడా ఏపీవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నేతలు నిరంతరం ప్రజలకు అందుబాటు-లో ఉండాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీలో ఉన్న పరిస్థితులు కూడా ప్రజలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. 2024 జూన్‌కి ముందు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని గుర్తుచేశారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని.. కానీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని వెల్లడించారు. అయినా ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. మనం రాష్ట్ర సంక్షేమం కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కొంతమంది భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఏపీలో గతంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అయ్యేదని.. ఇప్పుడు కంట్రోల్ చేస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలు, గంజాయి, రౌడీయిజాన్ని నిర్ధాక్షిణ్యంగా అణచి వేస్తామని.. ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహానాడు ఈసారి బాగా జరిగిందని చెప్పారు. వచ్చే నెల నాటికి అన్ని కమిటీ-లు, రాష్ట్ర కమిటీ-లను నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. యోగా డేను జయప్రదం చేయాలని కోరారు. కార్యకర్తలు యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఏడాది కాలంలో స్పష్టమైన మార్పు చూపించినట్లు-సీఎం చంద్రబాబు తెలిపారు. అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నాం. బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుంది. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి. వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది నా ఆలోచన. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు.

మొదటి పేజీ తరువాయి

# సుంకిడిలో రెండవ రోజు కొనసాగిన బడిబాట కార్యక్రమం

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిది ఆదిలాబాద్**

తలమడుగు మండలం సుంకిడి గ్రామంలో ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శనివారం ఉదయం గ్రామంలో ఇంటింటికి తిరిగి తమ పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తద్వారా నాణ్యమైన ఉచిత విద్యను పొందాలని తల్లిదండ్రులను, విద్యార్థులను కలిసి ప్రభుత్వ బడుల్లో లభించే సౌకర్యాల గురించి వివరిస్తూ "ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట" కార్యక్రమాన్ని రెండవ రోజు కొనసాగించారు. జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ స్వామి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయ బృందం తో విద్యాబోధన జరుగుతుందని అలాగే పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, రాగి జావా, మధ్యాహ్నం భోజనం ఉచితంగా లభిస్తాయని, అలాగే విశాలమైన క్రీడా మైదానం ఉందని ఆటలు నేర్పించడానికి అనుభవజ్ఞులైన పీ.డిచే జిల్లా, రాష్ట్రస్థాయిలో ఆటల పోటీల్లో విద్యార్థుల ఎంపిక




జరుగుతుందని అలాగే ఎన్సిసి యూనిట్ కూడా మా పాఠశాలలో ఉందని ఎన్సిసి లో క్యాడేట్స్ గా చేరడం వల్ల భవిష్యత్తులో ఆర్మీలో చేరవచ్చని అలాగే విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉంటుందని వివరిస్తూ బడిబాట కార్యక్రమాన్ని కొనసాగించారు . ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు బి. గజానన్, సుకుమార్ పేట్కులే, పి.డి నాందేవ్ తదితరులు పాల్గొన్నారు.

# జొన్నల డబ్బులకోసం ఇంకెన్ని రోజులు వేచి చూడాలి

## -రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షుడు సంగేపు బొర్రన్న

**సమయజ్యోతి న్యూస్ జూన్ 7**

**బజార్ హత్నూర్**

బోథ్ మండల కేంద్రంలో ఆర్థిక సంక్షోభంతో కూడుకున్న వ్యవసాయ రంగాన్ని రైతులు తమ ప్రేమతో తమ పంటభూమిలో సాగుచేసిన జొన్న పంటని గత నెల రోజుల క్రితం మార్క్ఫెడ్ ఆధ్వర్యంలోని పాక్స్ కి జొన్నలు అమ్ముకున్న రైతులకి ఇంత వరకు ఏ రైతుకి కూడా తన బ్యాంక్ ఖాతాలోకి డబ్బులు జమ చేయలేనటువంటి రాష్ట్ర ప్రభుత్వం, ఇప్పటికైనా రైతుల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని రైతులకు జొన్న డబ్బులు తొందరగా ఇవ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్రన్న ఒక ప్రకటనలో కోరడమైనది.రైతులకి ఒక పక్క పంట రుణమాఫి కాకా, సకాలంలో పంట పెట్టుబడి కింద ఆర్థిక భరోసా సహాయం అందక, మరొక పక్క బ్యాంక్ పంట రుణాలు సరైన సమయంలో అందక పోవడంతో రైతులు తమ ఆర్థిక స్థితి బాగాలేకపోవడం మూలంగా తాను కష్టపడి ఇష్టపడి రబిలో పండించిన జొన్న పంటని అమ్ముకున్న ఇప్పటి వరకు జొన్నల డబ్బులు జమ కాలేటువంటి పరిస్థితి దాపూరించిందని ఆయన అన్నారు. రైతుల చేతిలో కొన్ని డబ్బులున్నట్లయితే ప్రస్తుత పరిస్థితిలో తాను సాగుచేస్తున్న పంట భూమిలో విత్తనాలు కొనుక్కొని విత్తనాలు వేసుకునే సమయం, కాని రైతుల చేతిలో చిల్లిగవ్వ కూడా లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే జొన్నల డబ్బులు కోసం వేయి కళ్ళతో వేచి చూసే సమయం దాపూరించిందని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఈ రెండు,మూడు రోజులలో డబ్బులు జమచేయలేకపోతె రైతులతో కలిసి రోడ్ మీదికి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు చేస్తామని రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాము తమ తమ బ్యాంక్ అకౌంట్ లలో జొన్నల డబ్బులు జమకాని రైతులు భరత్, రాంచందర్, విలాస్, రాజు, శంబు తదితరులున్నారు



# హిందూ ముస్లీంలందరు నదుల సంగమం వలె కలిసిమెలిసి ఉండాలి

## -కంది శ్రీనివాస రెడ్డి

## -ఈద్గా వద్ద ముస్లీం సోదరులను కలిసి బక్రీద్ శుభాకాంక్షలు

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

హిందూ ముస్లీంలందరు నదుల సంగమం వలే కలసి మెలసి ఉండాలని ఆదిలాబాద్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జి కంది శ్రీనివాస రెడ్డి అన్నారు.శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా పట్టణంలోని ఈద్గా వద్ద ముస్లిం సోదరులను కలిసి ఆలింగనం చేసుకుని పండగ శుభాకాంక్షలు తెలిపారు.త్యాగనిరతికి ఈ పండగ నిదర్శనమని,పేద,ధనిక అనే తారతమ్యం లేకుండా ముస్లీంలందరు పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకుంటారని,అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి అందరు సుఖ శాంతులతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డీసీసీబీ ఛైర్మెన్ అడ్డి భోజారెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని,మాజీ కౌన్సిలర్లు బండారి సతీష్,రషీద్,దర్శనాల లక్ష్మణ్,సిపిఐ జిల్లా కార్యదర్శి ముడుపు ప్రభాకర్



రెడ్డి,ముజాహిదీన్,సుధాకర్ గౌడ్,ఎల్టి భోజారెడ్డి,ఎంఎ షకీల్,దాసరి ఆశన్న,అఫ్రోజ్,ఖయ్యుమ్,అతీఖ్,అఖిల్ రెడ్డి,ఉదయ్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు..

# కాకతీయ నగర్ లో శివ స్పటికలింగ ప్రతిష్ఠ

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

శనివారం పటాన్చెరు నియోజకవర్గం రామచంద్రాపురం డివిజన్ కాకతీయ నగర్ లో శ్రీ సీతరామచంద్రస్వామి దేవాలయం లో శ్రీ మాధవానంద సరస్వతి స్వామి ఆశీస్సులతో గత నాలుగు రోజులుగా సాగుతున్న శివపంచయతన శైనశ్చర మరియు నాగ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి పటాన్చెరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి రామచంద్రాపురం మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య కురుమ పాల్గొన్నారు అనంతరం వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు వారితో దేవాలయం కమిటీ పాల్గొని వారిని సన్మానించారు



# బాల్కొండలో ఘనంగా బక్రీద్ వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బక్రీద్ పండుగను శనివారం ముస్లిం సోదరులు ఘనంగా జరిపారు. పట్టణ శివారులోని ఈద్గా, జామ మసీదులో మతపెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కిసాన్ నగర్, వన్నెల్, చిట్టాపూర్ గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు.



# ఘనంగా బక్రీద్ వేడుకలు

## -ఈద్గాల వద్ద ప్రార్థనలు చేసిన ముస్లింలు

**సమయజ్యోతి న్యూస్ కృష్ణ... నారాయణపేట జిల్లా**

బక్రీద్ పర్వదిన వేడుకలను శనివారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. కృష్ణ మండల కేంద్రంతోపాటు హిందూపూర్,తంగిడిగి, గుడెబల్లూర్ మరియు ముడుమల్ ముస్లిం సోదరులు ఈద్గాల వద్దకు చేరుకొని ఈదుల్ -అజా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. తర్వాత ఒకరికొకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ వేడుకలలో మాజీ కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్,యువజన మండల అధ్యక్షుడు షేక్ సర్ఫరాజ్,మౌలాలి,అల్తాఫ్, నవాబ్, ఇస్మైల్ తదితరులు పాల్గొన్నారు.



# బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన - ఎమ్మెల్యే జిఎంఆర్

**సమయజ్యోతి న్యూస్ రామచంద్రాపురం**

త్యాగానికి చిహ్నామైన బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరీ సోదరీమణులందరికీ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు ప్రతి ఒక్కరూ బక్రీద్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు



# చేనులకు వెళ్లే దారులకు భూమి పూజ చేసిన

## -ఎమ్మెల్యే పాయల్ శంకర్

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

వర్షాకాల సమయంలో రైతులు తమ చేనులకు వెళ్లడానికి సరైన రహదారులు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల తను అసెంబ్లీలో ప్రస్తావించడంతో ప్రభుత్వం స్పందించి పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు.ఇందులో భాగంగా శనివారం జైనథ్ గ్రామం నుండి చేనులకు పోవడానికి 28 లక్షల నిధులతో సుమారు 5 కిలోమీటర్ల రహదారి పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేశారు.విడతలవారీగా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల రైతులు వర్షాకాలం సైతం చేనులకు వెళ్లే విధంగా రోడ్డు సౌకర్యం కల్పించడానికి కృషి చేస్తున్నామన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఇప్పటికే ఒక ప్రణాళిక రూపొందించామని అన్నారు.చేనులకు రోడ్లు వేసే సమయంలో ఇరుకుగా ఉన్న మార్గం ఉన్న చోట రైతులు సైతం స్థలం ఇవ్వడానికి ముందుకు రావాలని కోరారు.కార్యక్రమంలో అధికారులు,మండల అధ్యక్షులు కర్ణాకర్ రెడ్డి,నాయకులు అశోక్ రెడ్డి,రాకేష్ రెడ్డి,రమేష్ రెడ్డి,ప్రతాప్ యాదవ్,లక్ష్మన్న,అశోక్,లింగారెడ్డి, గంగంగాధర్,సన్నీ,విశాల్ తదితరులు పాల్గొన్నారు.



సమయజ్యోతి
తెలుగు దినపత్రిక

## సంపాదకీయం

# ఎన్‌డిఎ పక్షాలు మోడీ భజన మానాలి !

ఎన్‌డిఎ పక్షంలో ఉన్న ఆయా పార్టీల నేతలు అధికారం కోసం కాకుండా దేశ హితం కోసం పనిచేయాలి. సమస్యలను దేవం ముందు ఉంచాలి. వాటి పరిష్కారానికి ఒత్తిడి తేవాలి. ప్రధానంగా నిరుద్యోగం, ఉపాధి రంగాలు క్షీణంచాయి. గత పదేళ్ల మోడీ అధికారం వేరు. ఇప్పుడు మోడీ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తోంది. అది కూడా ఎన్‌డిఎ పక్షాల మద్దతుతో కొనసాగుతోంది. ఈ క్రమంలో చంద్రబాబు, నితీశ్ కుమార్లాంటి వారు సమర్థత కనబర్చాలి. జలవనరులు మొదలుకుని అనేక సమస్యలపై చర్చించాలి. ప్రజల ఆకాంక్షలను దృష్టిలో పెట్టుకుని ఎన్‌డిఎ పక్షాలు ఇక దేశం కోసం పనిచేయాల్సి ఉంది.ఏడాది కాలం గడిచింది. ఎన్‌డిఎ పక్షాలప్రభావం ఏమాత్రం లేదన్నది సుస్పష్టంగా కనిపిస్తోంది. కేవలం సొంత రాష్ట్రాల ప్రయోజనాలు కాకుండా దేశం కోసం ఆలోచన చేయాల్సిన బాధ్యత ఎన్‌డి పక్షాలపై ఉంది. కేవలం మోడీని పొగడ్తలతో ముంచెత్తకుండా ముందుకు సాగాలి. మోడీ పదేళ్ల కాలం పాలన ఒక ఎత్తు..ఈ ఐదేళ్ల కాలం మరో ఎత్తు అన్న విషయం గుర్తించి ముందుకు సాగాల్సి ఉంది. ఇందులో ఏడాది గడిచింది. ఇక మిఇలింది నాలుగేళ్ల కాలమే. ఇప్పుడే ఎన్‌డిఎ పక్షాలకు అధికారం వచ్చింది. ఉమ్మడిగా పాలించే అవకాశం చిక్కింది. ఈ క్రమంలో వీరంతా దేశం కోసం కఠిన పరిశ్రమ చేయాలి. దేశం ఎన్నో సమస్యలను, సవాళ్లను ఎదుర్కొంటోంది. అవేమీ పరిష్కరించ లేని సమస్యలు కాదు..అవన్నీ కూడా పరిష్కార యోగ్యంగా ఉన్నవే. కాకపోతే చిత్తశుద్ధి పెట్టి పనిచేయాల్సి ఉంది. ప్రధానంగా ఎన్‌డిఎ పక్షాలు ముందుగా దేశం ముందున్న సమస్యలపై చర్చ చేయాలి. తమతమ రాష్ట్రాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజల ఆకాంక్షలను తెలుసు కోవాలి. వాటిని ఎన్‌డిఎ వేదికపై పెట్టి చర్చించాలి. ముందుగా ప్రజలు తమంతగా తాము ధైర్యంగా బతకగలిగే పరిస్థతులను తీసుకుని రావాలి. ఇందుకు సంకల్పం కూడా కావాలి. ఎన్నికల్లో గెలిచాం..మరో ఐదేళ్ల తరవాత గెలవడం ఎలా అన్న తరహాలో పథకాలతో పోటిపడుతూ పోతే ప్రజలు మరో పార్టీని ఆదరిస్తారని గుర్తించాలి.దేశీయంగా విమానయాన రంగం పూర్తిగా దెబ్బతింది. అనేక నగరాలకు నేరుగా వెళ్లేలా విమాన సర్వీసులను గుర్తించాలి. ప్రజలకు అందుబాటు ధరల్లో విమాన సౌకర్యం కలిగించేలా కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ప్రణాళికలు సిద్ధం చేయాలి. ఇక ప్రధానంగా ఉచిత పథకాలకు, తాయిలాలకు స్వస్తి పలకాలి. ప్రజలను బిచ్చగాళ్లుగా చేసే పథకాల రచనను మానాలి. ప్రజలు స్వయం శక్తితో బతికేలా చేయాలి. వండివార్చి పెడతామన్న రీతిలో డబ్బుల పందేరం చేసే పద్దతులను మానుకోవాలి. ప్రధానంగా విద్య,వైద్యరంగాలను బలోపేతం చేయాలి. ప్రతి ఒక్కరు సర్కార్ స్కూళ్ల వైపు చూసేలా చేయాలి. కార్పోరేట్ దోపిడీని అడ్డుకోవాలి. వైద్యరంగంలో కూడా విప్లవాత్మక మార్పులు తీసుకుని రావాలి. ప్రభుత్వ ఆస్పత్రులు కార్పోరేట్ ఆస్పత్రులను తలదన్నేలా పటిష్టం చేయాలి. ఇందుకు ఎంతైనా ఖర్చు చేయాలి. అలాగే ధరలను అదుపు చేసేందుకు కసతరత్తు చేయాలి. నిరుద్యోగ సమస్యను ప్రధాన అంశంగా తీసుకుని ముందుకు సాగాలి. అదేపనిగా ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే కుట్రలను అడ్డుకోవాలి. విశాఖస్టీల్ కావచ్చు..ఎల్ఐసి లాంటి సంస్థలను బలోపేతం చేస్తే కొంతయినా నిరుద్యోగ సమస్య తీరుతుందని గుర్తించాలి. కొత్తగా సంస్థలను తీసుకుని రావాలి. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు ప్రాధాన్యం ఇవ్వాలి. అవంతేగాకుండా సమస్యలు ఏవైనా పార్లమెంటులో చర్చ జరిగేలా చూడాలి. గత పదేళ్లలో ఏ అంశంలోనూ సమగ్ర చర్చ జరగలేదు. విపక్షాలను పురుగులకన్నా హీనంగా చూశారు. మాట్లాడితే సభనుంచి బయటకు పంపారు. ఈ తరహా పార్లమెంటరీ ప్రజాస్వామ్యం నుంచి బయటపడాలి. బీజేపీలో ఆత్మవిమర్శ వస్తుందని..ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటారని..ప్రజలకు మేలు జరుగుతుందని అంతా భావించేలా చేయాలి. బిజెపి అంటే ఇక్కడ మోడీ అని మాత్రమే గుర్తించాలి. మంచి చేసి ప్రజల మనసులు గెల్చుకోవడం ద్వారా ఎన్నికల్లో గెలవాలన్న భావన లేదా ఆలోచన స్థిరపడాలి. ధరలు తగ్గించడం, ముఖ్యంగా గ్యాస్, పెట్రో ధరలు తగ్గించడం, నిత్యావసరాల ధరలు తగ్గించడం, జిఎస్టీ భారాలపై కోతలు పెట్టడం, బ్యాంకుల వడ్డీ రేట్లు తగ్గించడం, నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన చేయడం వంటి విషయాల్లో ఆలోచన చేయడం వంటివి బిజెపి నేతల ఎజెండాలో ప్రధానం కావాలి. ఎన్‌డిఎ నేతల ఎజెండాలో ఇవి చేరాలి. వీటికోసం చంద్రబాబు,నితీశ్ తదితరులు పట్టుబట్టాలి. కేవలం బిజెపిని 240 సీట్లకే పరిమితం చేయడం ద్వారా ఎన్‌డిఎ నేతలకు పగ్గాలు అప్పగించారు. ఇప్పటికయినా బిజెపి అగ్రనాయకులుగా ఉన్న మోడీ, అమిత్ షా లు ఈ పరిణామాలను గుర్తించాలి. అన్ని పార్టీలకన్నా తాము భిన్నమని చెప్పుకుంటున్న బిజెపి ప్రజల కోణంలో పాలన చేయడం మొదలు పెట్టాలి. ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై చర్చ చేయాలి. ప్రజలకు నమ్మకం కలిగించాలి. ఇలాంటి సమయంలో బీజేపీ అగ్ర నాయకత్వం స్పీడ్ పెంచాలి. బీజేపీ ఆశించిన స్థాయిలో పరిస్థితులు కనిపించడం లేదన్నది నూటికినూరు శాతం నిజం. ఈ క్రమంలో బిజెపి తన ఎజెండాను మార్చుకోవాలి. ముందుగా ప్రజల ఆశాలు, ఆకాంక్షలను అర్థం చేసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికతో ముందుకు సాగాలి. ఇకపోతే దేశంలో రాజకీయాల తీరు మారాలి. ఇంతకాలం దూకుడు ప్రదర్శించిన బిజెపి ఇప్పుడు దేశం కోసం దూకుడు ప్రదర్శించాలి. ఉమ్మడి పౌరస్మృతి రావాల్సిందే. విపక్షాలను తిట్టిపోస్తూ..అసలు సమస్యలను పక్కదారి పట్టించే రాజకీయాలను మానుకోవాలి.

# మారుతున్న యువత తీరు



సమయజ్యోతి తెలుగు దినపత్రిక ప్రత్యేకం

ప్రపంచదేశాలలో కంటే అతి ప్రధానంగా మన భారతదేశానికి ఉన్న గొప్ప పేరు భారత్ అత్యధికంగా యువ సంపద ఉన్న దేశం అని పిలువబడడామే!ఇతర దేశాలతో పోల్చితే మన దేశ జనాభాలో యువతీయువకుల జనాభా శాతం ఎక్కువగా ఉంది.మరీ ఇంత ప్రాధాన్యత ఉన్న యువభారత్ కు దేనినైనా సాధించడంలో అడ్డులేదాని భావించవచ్చు.మరీ అలాంటి పరిస్థితులు నేడు మన కనులముందు ఉన్నాయా?అని ఆలోచించాల్సిన అవసరం ఉంది.దేశంలోని అనేక రాష్ట్రాలలో ఎంతో మంది యువతీయువకులు ఉన్నత విద్యను పూర్తి చేసి ఉపాధి కోసం,ఉద్యోగాల కోసం కంట్లో ఒత్తులేసుకొని ఎదురు చూస్తున్నారు. పాలకులు స్పందించి ప్రభుత్వ ఉద్యోగాలకు సంబంధించిన నోటిఫికేషన్లు జారీ చేయకుండా జాప్యం చేస్తున్నారు.ఎంతో కష్టపడి,తల్లిదండ్రుల కష్టసుఖాలను ఆకలింపు చేసుకుంటూ భవిష్యత్తును ఎంతో అందంగా ఊహించుకున్నా యువత నేడు దిక్కు తోచని స్థితిలో ఆగంమవుతుంది.ఎన్నో ఆశల నడుమ కొడుకులు,కూతుళ్లు కొలువులు చేస్తారని ఆనందపడే తల్లిదండ్రులకు అది ఒక పగటికలలాగే మిగిలిపోతుంది.ఎమ్మెస్సీలు, బిఇడిలు,ఎంఈడీలు, ఫార్మసీ లు ఇలా చెప్పుకుంటూ పోతే ఉన్నతవిద్య,వృత్తి విద్య అనే ఎలాంటి తేడా లేకుండా విద్యను పూర్తి చేసిన ఎన్నో లక్షల మంది నిరుద్యోగ యువకులు ఉపాధిలేక దారి తప్పుతున్నారు. యువతీయువకులు ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి,ఊరికి,కన్నా వాళ్లకు దూరంగా ఉంటూ యూనివర్సిటీలలో,ప్రభుత్వ, ప్రవేయిట్ వసతిగృహాలలో అరకొర వసతుల మధ్య కష్టపడి చదువుకున్నా నేడు ఫలితం కానరాకుండా ఉంది. ఉన్నతవిద్యను అభ్యసించిన ఆ విద్యలో సారం లేక సరియైన నైపుణ్యంతో కూడిన విద్యావిధానం లేక నానా అవస్థలు పడుతున్నా యువత కళ్లలో కన్నీటి చెలిమలు కనిపిస్తున్నాయి. పెళ్లివయస్సు దూరమైనా,అవసరాలు ఆపదాలను సృష్టిస్తున్నా కన్న వారి కలను సాధనకై బతుకుపాలిట ఆశతో బరువెక్కిన గుండెతో కొన్ని సంవత్సరాల కాలంతో పాటు పోటీ పడుతూ ప్రభుత్వ కొలువులకై సాధన చేస్తున్నారు. అయిన ఆ కొలువల జాడలేకుండా ఉంది.ప్రభుత్వ కొలువులు లేకపోయినా స్వయం ఉపాధికై కూడా దారులు కానరాకుండా ఉన్నాయి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అనేక ప్రాంతాల్లో ప్రభుత్వ,ప్రభుత్వయేతర పరిశ్రమలలో,వివిధ రకాల సంస్థలలో స్థానికంగా ఉన్న విద్యావంతులయిన యువతకు అవకాశాలు కల్పించే దిశగా అడుగులు వేయాలి. ఎంతో మేధస్సు,విజ్ఞానం ఉండి కూడా నిర్వీర్యాయం అవుతున్నా యువతకు చేయుతనిచ్చే పథకాలు,కార్యక్రమాలకై ఒక నిర్దిష్టమైన కార్యచరణతో కూడిన ప్రణాళికను రూపొందించాలి.యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేసేలా చర్యలు చేపట్టాలి.స్వయం ఉపాధి అవకాశాల కల్పనకై సమగ్రమైన ఆలోచనాలు చేసి వ్యాపార వాణిజ్య పెట్టుబడులకై ప్రత్యేకమైన నిధిని ఏర్పాటు చేసి ఋణసదుపాయాలను కల్పించాలి.కాలంతో పాటు ప్రతి ఒకరి అవసరాలు పెరుగుతూనే ఉంటాయి. అవసరాలు పెరిగిన కొలది మనిషి ఆలోచనాలలో కూడా మార్పులు వస్తాయి. అదేవిధంగా ఎలాంటి ఉపాధి లేక ఆగం అవుతున్నా యువత ఆలోచనాలు దారి తప్పి జరుగుతున్నా ఎన్నో అఘాయిత్యాలు,విపరీతమైన వికృత చేష్టలు చూస్తూనే ఉన్నాం.సమాజంలో ఎదురైన అవహేళనలు,కుటుంబంలో ఎదుర్కొనే విమర్శలు,సన్నిహితులు మధ్య విభేదాలు ఇలా ఎన్నో మానసిక సంఘర్షణాల నడుమ నేటి యువత ముందుకెళ్తుందాని చెప్పవచ్చు. కుటుంబాల ఆర్థికపరిస్థితిని అదుపుచేయలేక,ఆదుకోలేక గొప్ప చదువులు,ఆలోచనలు ఉండి కూలీ పని చేసేందుకు ఆత్మగౌరవం చంపుకొలేక తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురిఅవుతూ మత్తుకు,మాదకద్రవ్యాలకు, పలు రకాల వ్యాసనాలకు బానిసలవుతూ జీవితాల పట్ల విరక్తికి,ఆత్మనూన్యత భావాలకు లోనుఅయి ఆత్మహత్యలకు,హత్యలకు, దోపిడిలకు పాల్పడుతున్నారు.గొప్ప ఆలోచనాలు ఉండి,సమాజంపై అవగహన కలిగి ఉండి కూడా సంఘవిద్రోహ శక్తులకు అవసరాలుగా మారే అవకాశాలు లేకపోలేదు.కావున వీటిన్నింటిని పరిగణనలోకి తీసుకుని పాలకులు సాధ్యమైనంత త్వరగా ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకై ప్రకటనలు చేయాలి.అదేవిధంగా ఉపాధి అవకాశాలకు దారి చూపాలి.దేశమైనా, రాష్ట్రంమైనా అభివృద్ధిలో ముందంజలో ఉండాలంటే యువతే కీలకం. యువత ఆలోచనాల విధానంపై సమగ్రభివృద్ధి ఆధారపడి ఉంటుంది. యువతకు తమ శక్తి సామర్థ్యాల మీద నమ్మకాన్ని,అభిమానాన్ని కలిగించే ప్రయత్నాలు మొదలైనప్పుడే వారి జీవితాల్లో వెలుగులు చూడగల్గుతాం.

**కామిడి సతీష్ రెడ్డి జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా 9848445134**

# మంత్రి వర్గ విస్తరణ లో

## మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి చోటు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి**

**అమరచింత వనపర్తి జిల్లా.**

బిసి ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కి మంత్రి వర్గం లో స్థానం ఖరారు అయినట్లు తెలిసింది. సీఎం రేవంత్ రెడ్డి గత ఏడాది ఎంపీ ఎన్నికల ప్రచారం భాగంగా మహబూబ్ నగర్ లో మాట్లాడుతూ మంత్రివర్గ విస్తరణలో బీసీ ముదిరాజ్ కు రానున్న మంత్రివర్గ విస్తరణలో స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చిన విషయం అందరికి తెలిసిందే.రేపు జరగనున్న మంత్రి వర్గ విస్తరణ లో బిసి, ఎస్సీ, రెడ్డి సామాజిక వర్గాలకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలకు మంత్రి వర్గంలో స్థానం ఖరారు అయినట్లు తెలిసింది. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మక్తల్, సర్పంచ్ గా, జడ్పీటీసీ గా,కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా సమర్ధవంతంగా పదవి బాధ్యతలు నిర్వహించడంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం వాకిటి శ్రీహరిని గుర్తించి మక్తల్ ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వడం తో అయన అన్ని వర్గాలను కూడగట్టి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎమ్మెల్యే పనితీరును గమనించిన కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఉమ్మడి పాలమూరు జిల్లా మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి మంత్రి వర్గంలో చోటు కల్పించనున్నారు. మక్తల్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పేరు మంత్రివర్గంలో ఖరారు అయినట్లు శనివారం రాత్రి అన్ని ప్రదాన టీవీ ఛానల్లో రావడంతో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



# కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లో ప్రచారం చేయాలి -ఎర్రం మహేష్

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

గత 11 సంవత్సరాలుగా చేసిన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృతంగా ప్రచారం చేయాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎర్ర మహేష్, రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో మండల బిజెపి అధ్యక్షులు సొల్ల క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యశాలలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. సేవా సుపరిపాలన పేదల సంక్షేమం, వికాసిత్ భారత్ దార్శనికతల కార్యక్రమాలను అన్ని గ్రామాలలో నాయకులు కార్యకర్తలు ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు ఆంజా గౌడ్, చిట్నేనీ శ్రీనివాసా రావు, మెంగనీ మహేందర్, జనార్ధన్, బాధా నరేష్, చిగురు వెంకన్న, కోల కృష్ణా, గోపీ, గూడ బాల్ రెడ్డి, చీకొటి మహేష్, ప్రభాకర్ రెడ్డి, మీసా శంకర్,బట్టు ప్రశాంత్, దీటి సత్తయ్య, బుర్ర శ్రీను, కాసరపు రవి, పీరాల విజయ్,కట్ల అజయ్, పేంటం నరేష్, దుంపలపెల్లి అజయ్ పాల్గొన్నారు.



## కార్యకర్తలకు బక్రీద్ శుభాకాంక్షలు -తెలిపిన మాజీ మంత్రి జోగు రామన్న

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

బక్రీద్ పండుగను పురస్కరించుకొని శనివారం రోజు అభిమాని పంపించిన సేమియాలను కార్యకర్తలతో కలిసి తాగుతూ ముస్లిం సోదరులందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి జోగు రామన్న.పట్టణానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త ఆలం బక్రీద్ సందర్భంగా సేమియాలను బిఆర్ఎస్ పార్టీ కార్యాలయానికి తీసుకొచ్చారు.మాజీ మంత్రి జోగు రామన్న సంతోషం వ్యక్తం చేస్తూ కార్యకర్తలతో కలిసి బక్రీద్ సేమియాలను తాగుతూ ఆనంద వ్యక్తం చేశారు.ప్రతి ఒక్కరూ బక్రీద్ పండగను కుటుంబ సమేతంగా సంతోషంగా జరుపుకోవాలని కోరారు.ప్రతి ఏటా రంజాన్ బక్రీద్ పండగలను భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్నాయన్నారు.




## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన మొహమ్మద్ అలీ షబ్బీర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి కామారెడ్డి బ్యూరో**

కామారెడ్డి పట్టణంలోని కోర్టు ఆవరణలో గల ఈద్గాలో బక్రీద్ పండుగ సందర్భంగా నమాజ్ కార్యక్రమం అనంతరం ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్అలీ షబ్బీర్, ముస్లిం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ సలహాదారుడు మొహమ్మద్ షబ్బీర్ అలీ కి ప్రజా ప్రతినిధులు అధికారులు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



## ఊరూరా బడిబాట కార్యక్రమం

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం బదనకల్ ఆవునూరు గూడెం మొదలుకొని ఊరూరా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రైవేటుకు దీటుగా నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో బడి ఈడు పిల్లలను చేర్పించాలని కోరుతూ ఆయా పాఠశాలల హెచ్ఎంల ఆధ్వర్యంలో అధ్యాపకులు, పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.



## బక్రీద్ పండుగ

### బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన - పోలీస్ కమిషనర్

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి నిజామాబాద్ బ్యూరో**

బక్రీద్ పండుగ సందర్భంగా నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, నిజామాబాద్, ఆర్మూర్, బోధన్ డివిజన్ పరిధిలోని ఈద్గాలు, మసీదుల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసి పర్యవేక్షించారు. ప్రధానంగా నిజామాబాదు లోని శాంతి నగర్ ఈద్గా, బోధన్ లోని నర్సి రోడ్డు ఈద్గాలు పర్యవేక్షించారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రజలకు ట్రాఫిక్ సమస్యలు రాకుండా పోలీస్ అధికారులకు సూచించారు. ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, బోధన్ ఏసీపీ పి. శ్రీనివాస్, ఏసీపీ శ్రీ రవీందర్, సి.ఐ లు, ఎస్సైలు గలరు.



## అప్పుల బాధతో మేస్త్రి ఆత్మహత్య

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

అప్పుల బాధతో జీవితంపై విరక్తి చెంది రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలో శనివారము మేస్త్రి పెరుమాండ్ల కృష్ణ(50), గ్రామ శివారులో చెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు. మృతుడి భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు ఎస్సై చిందం గణేష్ దర్యాప్తు చేపట్టారు.



## మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన గజ్జల రాజు

**సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్**

హైదరాబాదులో మంత్రి పొన్నం ప్రభాకర్ ను శనివారము రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గజ్జలరాజు మర్యాదపూర్వకంగా కలిశారు. మండలంలో ప్రజా సమస్యల పరిష్కారానికి, ప్రభుత్వ పథకాల అమలకు కృషి చేస్తున్నట్లుగా తెలిపారు.



## అమరచింత లో ఘనంగా బక్రీద్ వేడుకలు

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి అమరచింత వనపర్తి జిల్లా.**

అమరచింత మండల కేంద్రం లో ఘనంగాభక్తిశ్రద్ధల మధ్య ఈద్-ఉల్-అధా (బక్రీద్) వేడుకలను శనివారం ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా అమరచింత, నందిమల్ల మస్తీపూర్ తదితర గ్రామాల్లో బక్రీద్ సందర్భంగా ముస్లింలు ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మండల కేంద్రంలో ఉదయనే జామియా మజీద్ నుంచి ర్యాలీగా భారీ ఊరేగింపుతో ముస్లింలు ఈద్గాకు చేరుకొని నిర్ణీత సమయానికి ఈద్గాలో మౌలానా అల్తాఫ్ బెగ్ ఈద్-ఉల్ ఆదా (బక్రీద్) ప్రత్యేక ప్రార్థనలను చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అల్లా చూపిన మార్గంలో మనమంతా నడుచుకోవాలని అన్నారు. త్యాగానికి ప్రతిరూపంగా నిలిచే బక్రీద్ పండుగ సమస్త మానవాళికి శాంతి చేకూర్చాలని ఆయన ఆకాంక్షించారు, ఈ పండుగ సందర్భంగా



ఇబ్రహీం ప్రవక్త త్యాగాన్ని స్మరిస్తూ సోదర భావం, పరోపకారం, దానధర్మాలు, దైవ సేవకు మన మనసు అంకితం చేయాలని అన్నారు. అల్లాను స్మరిస్తూ మహమ్మద్ ప్రవక్త చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడుచుకోవాలని అన్నారు.ఈ సందర్భంగా ఒకరికొకరు అలింగం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం హాజరత్ షా రాజావలి దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా వివిధ పార్టీల నాయకులు ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## ముస్లిం సోదరులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు. సిపిఐ జిల్లా ప్రధాన -కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి

**సమయజ్యోతి న్యూస్ ఆదిలాబాద్ :**

బక్రీద్ పండుగ సందర్భంగా శనివారం జిల్లా కేంద్రం ఆదిలాబాద్ లోని ఈద్గా మైదానం ప్రక్కనగల,గర్ల్స్ హై స్కూల్ ముందర ముస్లిం సోదరులను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ముడుపు ప్రభాకర్ రెడ్డి.అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు ఎంఎ షకీల్,ఎంఐఎం నాయకులు సలీం తో పాటు దాదాపు 500 మందిని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రభాకర్ రెడ్డి.



## ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

**సమయజ్యోతి న్యూస్ ప్రతినిధి బాల్కొండ**

బాల్కొండ పట్టణ కేంద్రంలో శనివారము కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు తౌట్ అరవింద్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. నాయకులు కుందరం శ్రీనివాస్, ఆరేపల్లి గంగాధర్, సంతోష్ గౌడ్, గోపు ఉషన్న, నవీన్ కుమార్, మేక సతీష్, సన్నీ యాదవ్, దినేష్, తేజ, బిట్టు, నాగేష్ పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే -భూపతిరెడ్డి పరామర్శ

**సమయజ్యోతి న్యూస్ నిజామాబాద్ బ్యూరో**

నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతి రెడ్డి శనివారము నియోజక వర్గంలోని పలువురి బాధిత కుటుంబాలను క్షేత్రస్థాయిలో పరామర్శించి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

బాధితులు జెడి మల్లేశం, విలేఖరి గంగాధర్, బనావత్ శ్రీనివాస్, బాదావత్ నవీన్ కుటుంబాలను పరామర్శించి సంతాపం తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సొప్పరి వినోద్, మునిపల్లి సాయిరెడ్డి, శేఖర్ గౌడ్, భాస్కర్ రెడ్డి, ఉమ్మాజీ నరేష్, చిన్నారెడ్డి, కాట్ పల్లి నర్సిరెడ్డి, మునిపల్లి చిన్న సాయి రెడ్డి, గొర్తే రాజేందర్, జక్కం బాలకిషన్, కిషన్ నాయక్, గంగారెడ్డి, కొలిప్యాక్ భాస్కర్, జితేందర్ నాయక్, గంగారెడ్డి, రమణ రెడ్డి, ముద్దుల రమేష్ గడ్డం సంజయ్ వసంత్ రావు, నట్టా తీరపతి, గన్న లక్ష్మణ్, శ్రీనివాస్ గౌడ్, సోప్పరి సుధీర్, బాలయ్య, గంగాధర్, శ్రీను, రవి పాల్గొన్నారు.



# కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రూ.31 కోట్లతో ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణం

**సీఆర్ఐఎఫ్ నిధులతో 1314 కి.మీల పరిధిలో రోడ్లను విస్తరించాం**

**పీఎంజీఎస్ వై కింద మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించాం**

**కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వెల్లడి**

**కొత్తపల్లిలో ఉపాధి హామీ నిధులతో నిర్మించిన రోడ్డును ప్రారంభించిన కేంద్ర మంత్రి**

**ఆసిఫ్ నగర్ లో ఎంపీ లాడ్స్ నిధులతో కూరగాయల మార్కెట్ షెడ్ కు శంకుస్థాపన**

కరీంనగర్ బ్యూరో సమయజ్యోతి

కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం రోడ్ల నిర్మాణం, మౌలిక సదుపాయాలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ తెలిపారు. అందులో భాగంగా జాతీయ ఉపాధి హామీ పథకం కింద రూ.31 కోట్ల 12 లక్షల రూపాయలతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో అంతర్గత రోడ్ల నిర్మాణం జరుగుతోందన్నారు. ఈరోజు ఉదయం కరీంనగర్ నియోజకవర్గం కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును బండి సంజయ్ ప్రారంభించారు. అనంతరం కొత్తపల్లి మండలంలోని ఆసిఫ్ నగర్ లో 9 లక్షల 50 రూపాయల ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మించనున్న మార్కెట్ షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ "కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద మొత్తం పెద్ద ఎత్తున పనులు కొనసాగుతున్నాయి. ప్రధానంగా రోడ్లను నిర్మిస్తున్నాం. ఈసారి ఈ పథకం కింద దాదాపు 31 కోట్ల 12 లక్షల రూపాయల పనులు జరుగుతున్నాయి. ఈ కొత్తపల్లి మండలంలో రోడ్ల నిర్మాణం కోసం ఈ ఏడాది 74 లక్షల రూపాయలను విడుదల చేశారు. అందులో భాగంగా ఖాజీపూర్ లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 14 లక్షల రూపాయలతో చేపట్టిన రోడ్డును ప్రారంభించుకోవడం సంతోషంగా ఉంది."అని పేర్కొన్నారు.

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో కేంద్ర రహదారుల మౌలిక సదుపాయాల నిధి (%జ=×ఖీ%) కింద రూ. 291 కోట్లను ఖర్చు చేసి 1341 కిలోమీటర్ల మేరకు రోడ్లను నిర్మించామన్నారు. తెలంగాణలోనే అత్యధికంగా %జ=×ఖీ% నిధులను తీసుకొచ్చి కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో రోడ్లను నిర్మించగలగడం సంతోషంగా ఉందన్నారు. ఇవిగాకుండా ప్రధానమంత్రి సడక్ యోజన కింద వందల కోట్లను ఖర్చు చేసి మారుమూల గ్రామాల్లో రోడ్లను నిర్మించినట్లు తెలిపారు.

"కరీంనగర్ పార్లమెంట్ విషయానికొస్తే...."జాతీయ రహదారుల నిర్మాణం కోసం దాదాపు 5 వేల కోట్లు ఖర్చు చేసినం... కరీంనగర్ నుండి వరంగల్, సిద్దిపేట నుండి ఎల్కతుర్తి నేషనల్ హైవేల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. అతి త్వరలోనే కరీంనగర్- జగిత్యాల రోడ్డ నిర్మాణ పనులను ప్రారంభించబోతున్నం"అని పేర్కొన్నారు.

ప్రయాణీకులకు కలుగుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని





నేషనల్ హైవే నిధులతో రాజీవ్ రహదారిని విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్దంగా ఉందని చెప్పారు. అయితే ప్రస్తుతం స్టేట్ హైవేగా ఉన్న ఈరోడ్డు మెయింటెనెన్స్ కు సంబంధించి కాంట్రాక్ట్ సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుందన్నారు. సదరు కాంట్రాక్టర్ తో మాట్లాడుకుని సమస్యను సెటిల్ చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపితే వెంటనే రాజీవ్ రహదారిని విస్తరించేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# చండూర్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు

చండూరు జూన్ 7 (సమయజ్యోతి):

నల్గొండ జిల్లా చండూరు పట్టణంలోని శనివారం బక్రీదు పండుగ సందర్భంగా ఈద్గా వద్ద ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం మత గురువు ముజాహిద్ మాట్లాడుతూ విశ్వాసానికి, కరుణ, ఐక్యతకు ప్రతీక బక్రీద్ పండుగ అని, ఈ పండుగ రోజున సమస్త మానవాళికి శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ త్యాగ నిరతికి, ధర్మ నిబద్ధతకి ప్రతీక ,అని ఆయన అన్నారు.అత్యంత భక్తి శ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో బక్రీద్ పండుగ జరుపుకున్నారు. అనంతరం ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కాంగ్రెస్ నాయకులు మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, ట్రస్మా జిల్లా అధ్యక్షులు కోడి శ్రీనివాసులు చండూరు పోలీస్ సిబ్బంది ముస్లిం సోదరుల ను కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో కమ్రుద్దీన్ ,కరెంట్ షరీఫ్,ఏజాస్,జావేద్, నిరంజన్ అలీ,సాదక్,షజ్జు పాష ,ఖలీల్,ముజ్జు, జిన్నా,లతీఫ్, రహీం బాబా, హైమద్, జమీల్, వహీద్ , అజీమ్,బెల్లంకొండ శేఖర్, మాస కృష్ణ, విజయ్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# మొహబ్బత్ కి షాన్ బక్రీద్

**మరికల్ గ్రామ ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ -ఈద్-ముబారక్**

పెద్దకొత్తపల్లి,జూన్ 07, సమయజ్యోతి

"త్యాగం, సహనం, ఐక్యమత్యానికి ప్రతీక బక్రీద్. అని దైవ ప్రవక్త ఇబ్రహీం త్యాగాన్ని స్మరించుకుంటూ పండుగను జరుపుకున్న ముస్లిం సోదర-సోదరీమణులందరికి. బక్రీద్ పర్వదిన శుభ సందర్భంగా మరికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొల్లె ఈశ్వర్ మరికల్ గ్రామంలో శనివారం ఈద్గా ప్రార్ధనలో గ్రామ ముస్లిం సోదరులకు పేరుపేరునా ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో మరికల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొల్లె ఈశ్వర్ గారు,ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బొల్లె నరసింహ నిరంజన్ , హబీబ్ అషు, బడపాశ, అలాహుద్దీన్, షఫీ, షరీఫ్, కాజా, ఆర్ఎంపీ డాక్టర్ నిరంజన్, బాలమియా, కానిస్టేబుల్ గౌస్, ఫక్రుద్దీన్, ఆజం, సలాం,అశ్రఫ్, ఖలీల్, జహీర్, రఫీ, ఫయాజ్, నహీం పాష, గోరీమియా, షబ్బీర్, ముక్తార్, గౌస్, సయ్యద్, రహీం, సలీం, అయూబ్, గ్రామ ముస్లిం సోదరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు




# రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో త్రాగు నీరు

నాగర్ కర్నూల్ జూన్ 07, సమయజ్యోతి

బి కే ఉప్పునుంతల గ్రామంలో రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ వారి సహకారంతో త్రాగు నీరు చెంచు వారు చాలా దూరం నుండి ఇంటికి తీసుకొని వెళ్ళాలి అలాంటి సందర్భంలో కోనేరు సంస్థ బాలకృష్ణ వీరి సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి చెంచులకు రోటరీ క్లబ్ కన్న సోమశాస్త్రి ,శ్రీనివాస్ , వినోద్ ,వైశాలి వారికి విన్నవించగా చెంచులకు వాటర్ ఆన్ వీల్స్ అందిచడం జరిగింది దీనికి గాను చెంచులు చాలా సులువుగా నీటిని తీసుకొని రావొచ్చును అదేవిదంగా వీరి గ్రామంలో ఇల్లు అగ్నికి దహనమైన ఘటన వలన ఈదయ కు ఇంటి సామాగ్రి దుప్పట్లు వంటివి సహాయం చెయ్యటం జరిగింది ఈ కార్యక్రమం లో ఉపాధి హామీ ఏపీఓ రఘు రాటరీ క్లబ్ బృందం, కోనేరు సభ్యులు బాలకృష్ణ తిరుపతి ప్రవీణ్, గ్రామ చెంచులు పాల్గొనటం జరిగింది




# మోడీ వికసిత్ భారత్ అమృత కలం సేవ

మాడుగుల పల్లి జూన్ 07 సమయజ్యోతి

వికసిత్ భారత్ అమృత కలం సేవ సుపరిపాలన పేదల సంక్షేమానికి 11 ఏళ్ళు మోడీ ప్రభుత్వం పూర్తి చేసుకున్న సందర్భముగా మండల అధ్యక్షుడు ఇటికాల జాన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఈరోజు మండల కార్యశాల సమావేశం జరిగింది మరియు మొక్కలు నాటే కార్యక్రమం కూడా జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల ఇన్చార్జి సజ్జల నాగిరెడ్డి గారు రావడం జరిగింది ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి గారు జిల్లా కౌన్సిలర్ నెంబర్ బొమ్మ కంటే నరసింహ గారు యువమోర్చా జిల్లా నాయకుడు కడియం సైదులు మండల ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్ మండల నాయకులు మల్లేష్ గురు స్వామి దశరథ జక్క ఇంద్ర రామ్ రెడ్డి దశరథ బిక్షం నాయక్ విద్యాసాగర్ బూత్ అధ్యక్షులు రంజిత్ చిలుముల శ్రీనివాసరెడ్డి నల్లపూస సైదులు కాటం మురళి ఉపేందర్ భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు



# విజయ డైరీ పార్లర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం, చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డి

సమయజ్యోతి వలిగొండ మండలం జూన్ 07

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో నూతనంగా ఏర్పాటుచేసిన విజయ డైరీ పార్లర్ ను విజయ డైరీ చైర్మన్ గుత్తా అమిత్ రెడ్డితో కలిసి భువనగిరి శాసన సభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి శనివారం ప్రారంభించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయ డైరీ సేవలు పాల ఉత్పత్తి ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉండాలని అన్నారు ప్రజలందరూ విజయ డైరీని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు విజయ డైరీలో సభ్యత్వం తీసుకుని పాలు పోసే ఉత్పత్తిదారుల ఇంట్లో జరిగే వివాహాలకు ఉన్నత చదువులకు ప్రోత్సాహక నగదు అందిస్తామని అన్నారు గ్రామంలోని పాల ఉత్పత్తిదారులు విజయ సంస్థలో సభ్యత్వం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ డిప్యూటీ డైరెక్టర్ జి ప్రదీప్, మేనేజర్ మహేష్, ప్రొపరేటర్లు మల్లారెడ్డి ,కుషాల్ రెడ్డి , రైతులు తుమ్మల ఆగిరెడ్డి ,తుమ్మల మల్లారెడ్డి ,లింగారెడ్డి ,విజయ డైరీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నిరుపేద దళిత కుటుంబాల ఆడపిల్లల వివాహాలకు పెళ్ళికానుక

**యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్**

ఇబ్రహీంపట్నం, 07 జూన్ సమయజ్యోతి

రంగారెడ్డి జిల్లా, ఈరోజు గుడుగుంట్ల సునీత రమేష్ కుమార్తె పూజ, గుడుగుంట్ల నిర్మల కుమార్ కుమార్తె కవిత, గుడుగుంట్ల పద్మ రాములు కుమార్తె అశ్విని, వస్కుల అండాలు రాములు కుమార్తె శివలీల, ముదిగొండ మంజుల రామచంద్రి కుమార్తె అనూష వివాహాలకు పెళ్ళికానుకగా యాచారం మండలం కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బట్టు శ్రీనివాస్ ముదిరాజ్ రూ 50,000/- ల ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చిన్నోళ్ల పద్మజ జహంగీర్ మాజీ వార్డు సభ్యులు గొల్లపల్లి వెంకటేష్, చిన్నోళ్ల వెంకటయ్య విహెచ్ పిసి అధ్యక్షులు దేరంగుల ఈశ్వర్ నాయకులు కప్పాటి యాదయ్య గుడుగుంట్ల రాములు గుడుగుంట్ల కృష్ణ గుడుగుంట్ల కుమార్ చిన్నోళ్ల బుచ్చయ్య కలకొండ పర్వతాలు కంబాలపల్లి సాయిలు జాపాల రాములు ఎర్రం సోమయ్య జాపాల కృష్ణయ్య కొప్పుల వెంకటేష్ మిద్దె పెద్ద జంగయ్య గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# బి కె.యం.యు జిల్లా మహాసబలను జయప్రదం చేయండి

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం లక్ష్మణ్**

తొర్రూరు జూన్ 7 సమయజ్యోతి



నేడు జరిగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా 3 వ మహా సభలు జయప్రదం చేయండి అని జిల్లా ఉపాధ్యక్షులు ఘనపురం లక్ష్మణ్ మండల కేంద్రంలోని విలేకరుల సమావేశంలోమాట్లాడుతూ అన్నారు.మండల కేంద్రంలో ఉపాధి కూలీలకు మాస్టర్లు వేయకుండా, డబ్బులు చెల్లించకుండా ఇబ్బందు లకు గురిచేస్తున్న అధికారు లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.తోరూర్ డివిజన్ కేంద్రం (లయన్స్ క్లబ్) లో రేపు 8న జరిగే తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా 3 వ మహాసభలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారులి మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉపాధి హామీ పనులు కార్మికులకు కల్పించ డంలో అధికారుల వైఫల్యం చెందుతున్నారని అన్నారు. ఉపాధి కూలీలకు సంవత్స రానికి ?200 రోజులు పని దినాలు కల్పించి, రోజుకు 600 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీపథకం అవినీతికి అడ్డాగా మారిందని,ఆధికారు లపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఉపాధి, వ్యవసాయ కూలీలకు ప్రతి రోజు పనులు కల్పించాలని హెచ్చరించారు. నేడు తొర్రూర్ లో జరిగే జిల్లా మహాసభలలోలి జాతీయ గ్రామీణ ఉపాధిహామీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం అనేక నిర్ణయాలు తీసుకో బోతున్నామని అన్నారు. నిరంతరం వ్యవసాయ,ఉపాధి హామీ కార్మికులకోసం రైతాంగం కోసం, పేద ప్రజల కోసం పోరా టాలు చేసే వ్యవసాయ కార్మిక సంఘాన్ని ఆదరించాలని అన్నారు. ఈ మహాసభ లను జిల్లావ్యాప్తంగా కూలీలు, ఉపాధి హామీ గ్రామీణ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

# కేబినేట్ విస్తరణకు కాంగ్రెస్ గ్రీన్ సిగ్నల్

**నేడు మంత్రివర్గ ప్రమాణస్వీకారం**

**రాజ్‌భవన్‌లో ఏర్పాట్లకు ఆదేశాలు**

**ముగ్గురు లేదా నలుగురు ప్రమాణం**

**ఏయే వర్గాలకు ఛాన్స్ దక్కేది సస్పెన్స్**

హైదరాబాద్,జూన్ 7(సమయజ్యోతి):

తెలంగాణ మంత్రివర్గ విస్తరణపై కొనసాగుతున్న ఊహాగానాలకు తెరపడింది. ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఆదివారం తెలంగాణ కేబినెట్ విస్తరణ జరుగనుందని సమాచారం. మంత్రి వర్గంలో కొత్తగా ముగ్గురికి చోటు- దక్కనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇప్పటి వరకు 12 మంది కేబినెట్‌లో మంత్రులుగా ఉన్నారు. మరో ఆరు స్థానాలను భర్తీ చేయాల్సి ఉంది. అయితే ఏడాదిన్నరకు పైగా కేబినెట్ విస్తరణ జరగలేదు. దీంతో కాంగ్రెస్ పార్టీలో ఆశావాహుల సంఖ్య పెరిగింది. తమకు అవకాశం ఇవ్వాలంటూ అధిష్టానం చుట్టూ నేతలు తిరుగుతున్న పరిస్థితి. ఇటీవల మీనాక్షీ నటరాజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నియమితులైన తర్వాత ఆశావాహులంతా కూడా ఆమె కలిసి మంత్రి పదవి కోసం వినతులు చేశారు. కొత్తగా ఎన్నికైన నేతలు, సీనియర్ నేతలు తమకు అవకాశం కల్పించాల్సిందిగా సీఎం రేవంత్ రెడ్డితో పాటు-, ఢిల్లీలో కాంగ్రెస్ పార్టీ పెద్దలను కలుస్తున్నారు. ఈ క్రమంలో మంత్రి వర్గ విస్తరణపై కాంగ్రెస్ హైకమాండ్ సంకేతాలు ఇచ్చింది. ఈ క్రమంలో నేడు మంత్రి వర్గ విస్తరణ ఉండే అవకాశాలు కన్పిస్తున్నాయి. దీనిపై రాజ్‌భవన్ నుంచి అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. మంత్రివర్గ విస్తరణకు సంబంధించి ఏర్పాట్లు- చేయాల్సిందిగా రాజ్‌భవన్ వర్గాలను సీఎం కోరినట్లు తెలుస్తోంది. కేబినెట్ విస్తరణలో ముగ్గురికి చోటు- దక్కే అవకాశం ఉందని,అయితే ఈ ముగ్గురు ఎవరనే దానిపై ఉత్కంఠ నెలకొంది. మంత్రి వర్గంలో చోటు దక్కించుకునేందుకు అనేక మంది పోటీపడుతున్నారు. ఎస్సీ సామాజిక వర్గం నేతలు, రెడ్డి సామాజిక వర్గం నేతలు మంత్రి వర్గంలో స్థానం కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు- తెలుస్తోంది. ఇప్పటి వరకు ఎస్సీ సామాజికవర్గానికి కేబినెట్‌లో ప్రాధాన్యత లేదు. ముదిరాజ్‌లకు కచ్చితంగా అవకాశం ఇస్తానని గత ఎన్నికల సమయంలో సీఎం రేవంత్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. అంతేకాకుండా మైనార్టీలకు కూడా కేబినెట్‌లో చోటు లభించలేదు. ఈ క్రమంలో రేపటి కేబినెట్ విస్తరణలో బీసీ, ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఎమ్మెల్యేలకు చోటు లభించే ఛాన్స్ ఉన్నట్లు- తెలుస్తోంది. ఓసీ సామాజిక వర్గానికి లేకుండా బీసీ, ఎస్సీ సామాజిక వర్గాలకు చెందిన వారికి మాత్రమే ఇచ్చే అవకాశం ఉందని కూడా ప్రచారం జరుగుతోంది. మాజీమంత్రి సుదర్శన్‌రెడ్డికి మంత్రివర్గంలో కచ్చితంగా చోటు ఇవ్వాల్సిందేనని కొందరు నేతలు పట్టుబడుతున్నట్టు సమాచారం. ఇప్పటికే కసరత్తు చేసిన పేర్లను పార్టీ అధిష్టానానికి నివేదించినట్టు- తెలుస్తోంది. ఈరోజు రాత్రికి లేదా రేపు ఉదయానికి మంత్రివర్గంలోకి తీసుకునేవారి పేర్లపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఆదివారం ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహణకు గవర్నర్ జిష్ణుదేవ్‌శర్మకు సమాచారం ఇచ్చినట్లు- తెలుస్తోంది. రేపు నాలుగైదు ముహూర్తాలు ఖరారు చేసినట్లు- సమాచారం. అయితే కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పేర్లు నిర్ధరణ అయ్యాక.. ఏ ముహూర్తంలో ప్రమాణస్వీకారం ఉంటుందో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. పార్టీ ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్‌తో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, సీఎం రేవంత్‌రెడ్డి ఇప్పటికే పలు దఫాలుగా చర్చించారు.

# ఎఐజి ఆస్పత్రిలో స్వల్ప అగ్నిప్రమాదం

## అంబులెన్స్‌లో మంటలు చెలరేగి దగ్ధం

హైదరాబాద్,జూన్7(సమయజ్యోతి):

హైదరాబాద్ నగరంలోని గచ్చిబౌలి ఏఐజీ హాస్పిటల్ గ్రౌండ్ ఫ్లోర్‌లో శనివారం స్వల్ప అగ్ని ప్రమాదం సంభవించింది. అత్యవసర విభాగం వద్ద పార్కింగ్ చేసిన అంబులెన్స్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. వాహనం నుంచి బయటకు పొగలు వ్యాపించాయి. మంటలు వ్యాపించడంతో రోగులు, రోగుల బంధువులు భయాందోళనకు గురై అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు. మంటలను గుర్తించిన ఆస్పత్రి సిబ్బంది వెంటనే ఫైర్ సిబ్బందికి సమాచారం అందజేశారు. అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన అక్కడకు చేరుకుని రెండు ఫైర్ ఇంజన్లతో మంటలను అదుపు చేశారు. దీంతో పెను ప్రమాదం తప్పింది. ప్రమాదంలో అంబులెన్స్ పూర్తిగా దగ్ధమైంది. ఏఐజీ ఆస్పత్రికి నిత్యం రోగులు వస్తుంటారు. రద్దీగా ఉన్న ప్రాంతంలో ఈ ప్రమాదం జరగడంతో అంతా ఉలిక్కిపడ్డారు. అగ్నిప్రమాదంతో ఏఐజీ ఆస్పత్రి వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది. దీంతో ట్రాఫిక్ పోలీసులు కూడా అక్కడకు చేరుకుని 30 నిమిషాల పాటు శ్రమించి పూర్తిగా ట్రాఫిక్‌ను క్లియర్ చేశారు. అయితే మంటలు ఎలా వచ్చాయనే దానిపై ఆస్పత్రి సిబ్బందితో పాటు- ఫైర్ సిబ్బంది కూడా విచారణకు ఆదేశించారు. ఇదే ఆస్పత్రిలో గత కొద్దిరోజులుగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ చికిత్స పొందుతున్నారు. ఆయనను పరామర్శించేందుకు బీఆర్ఎస్‌కు చెందిన రాజకీయ నేతలు ఆస్పత్రికి వచ్చి వెళు తున్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా ఉదయం ఆస్పత్రికి వచ్చి మాగంటి కుటుంబసభ్యులను పరామర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు. మాగంటి గోపీనాథ్‌కు అందుతున్న చికిత్స వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వచ్చి వెళ్లిన కాసేపటికే అగ్నిప్రమాదం చోటు చేసుకోవడం సంచలనంగా మారింది. మాగంటిని పరామర్శించేందుకు బీఆర్ఎస్ నేతలతో పాటు- కాంగ్రెస్ నేతలు కూడా ఆస్పత్రికి వస్తున్నారు. ఎమ్మెల్యే ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీస్తున్నారు. అయితే ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగా ఉంది. అపస్మారస్థితిలో ఉన్న ఎమ్మెల్యేకు వైద్యులు వెంటిలేటర్‌పై చికిత్స అందజేస్తున్నారు. రెండు రోజుల క్రితం ఆయనకు ఛాతినొప్పి రావడంతో కుటు-ంబసభ్యులు వెంటనే ఏఐజీ ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఆయనకు సీపీఆర్ చేశారు. ఆ తరువాత వెంటిలేటర్‌పై ఉంచి చికిత్స అందజేస్తున్నారు. నిన్న మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కూడా ఆస్పత్రికి వచ్చి ఎమ్మెల్యే కుటుంబసభ్యులను పరామర్శించారు. వైద్యులతో మాట్లాడి మాగంటి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు.

# మహారాష్ట్ర ఎన్నికల్లో రిగ్గింగ్

## రాహుల్ ఆరోపణలపై ఇసి తీవ్ర స్పందన - ఇది నిరాధార ఆరోపణలని వెల్లడి

న్యూఢిల్లీ,జూన్7(సమయజ్యోతి):

మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలపై లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపై ఎన్నికల కమిషన్ తీవ్రంగా స్పందించింది. రాహుల్ వాదనలు నిరాధారమని, చట్ట నియమాలకు అవమానమని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఎన్నికల కమిషన్ 2024 డిసెంబర్ 24న కాంగ్రెస్‌కు పంపిన సమాధానంలో ఈ వాస్తవాలన్నింటినీ ఎన్నికల కమిషన్ తన వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచింది. ఇలాంటి అంశాలను మళ్లీ మళ్లీ లేవనెత్తడం ద్వారా ఈ వాస్తవాలన్నింటినీ పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తోంది. ఎవరైనా ఏదైనా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తే అది చట్టంపై అగౌరవానికి సంకేతం మాత్రమే కాకుండా, వారి సొంత రాజకీయ పార్టీ నియమించిన వేలాది మంది ప్రతినిధుల ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని ఎన్నికల కమిషన్ పేర్కొంది. ఇది ఎన్నికల సమయంలో అవిశ్రాంతంగా, పారదర్శకంగా పనిచేసే లక్షలాది మంది ఎన్నికల సిబ్బందిని నిరాశ పరుస్తుంది. ఓటర్ల నుంచి ఏదైనా ప్రతికూల నిర్ణయం తర్వాత ఇలా చెప్పడం ద్వారా ఎన్నికల కమిషన్‌ను అపఖ్యాతి పాలు చేయడానికి ప్రయత్నించడం పూర్తిగా అసంబద్ధం అని పేర్కొంది. గత ఏడాది నవంబర్‌లో జరిగిన మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని రాహుల్ ఆరోపించారు. ఇదే తరహాలో త్వరలో బిహార్‌లో జరుగనున్న ఎన్నికల్లోనూ రిగ్గింగ్ జరుగుతుందని ఆరోపించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా ట్వీట్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల రిగ్గింగ్‌పై రాహుల్ రాసిన కథనాన్ని ఓ పత్రికలో పోస్టు చేశారు. ఆ పత్రిక రిపోర్టును ఆయన తన ఎక్స్‌లో షేర్ చేశారు. రిగ్గింగ్ ప్రజాస్వామ్యానికి 2024 మహారాష్ట్ర ఎన్నికలు బ్లూప్రింట్ అని, ఆ రిగ్గింగ్ ఎలా జరిగిందో ఈ ఆర్టికల్‌లో తెలుస్తుందన్నారు. ఐదు దశల్లో రిగ్గింగ్ జరుగుతుందని రాహుల్ పేర్కొన్నారు. తొలి దశలో ఎన్నికల సంఘంలో రిగ్గింగ్ పక్రియ ప్రారంభమవుతుందని.. ఎలక్టోరల్ రోల్‌కు నకిలీ ఓటర్లను జోడిస్తారని ఆరోపించారు. ఆ తర్వాత బోగస్ ఓట్ల ఆధారంగా బీజేపీ గెలుస్తుందని, ఆధారాలను దాచిపెడుతారని విమర్శించారు. రిగ్గింగ్‌ను మ్యాచ్ ఫిక్సింగ్‌తో పోల్చారు. చీటింగ్ చేసిన పార్టీ గెలుస్తుందని, కానీ దాని వల్ల వ్యవస్థలన్నీ నష్టపోతాయన్నారు. ప్రజల్లో విశ్వాసం నాశనం అవుతుందన్నారు. మహారాష్ట్రలో జరిగిన మ్యాచ్ ఫిక్సింగ్ .. త్వరలో బీహార్ ఎన్నికల్లో జరుగ బోతోందన్నారు. మ్యాచ్ ఫిక్స్ ఎన్నికలు ఏ ప్రజాస్వామ్య దేశానికైనా విషం లాంటిందని వ్యాఖ్యానించారు.

# నగరంలో కొత్తగా 65వేల ఆటోలకు అనుమతి

## ఎలక్ట్రిక్ర్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు చోటు - ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

హైదరాబాద్,జూన్7(సమయజ్యోతి):

హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న జనాభా కారణంగా వాహనాల సంఖ్య కూడా రోజురోజుకు పెరుగుతూ వస్తోంది. దీంతో వాయు కాలుష్యం నుంచి నగరాన్ని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా పెట్రోల్, డీజిల్ లేని 65 వేల కొత్త త్రీ వీలర్ ఆటో రిక్షాలకు అనుమతిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలో కొంతకాలంగా కొత్త ఆటో రిక్షాలకు పరిమితి ఉంది. అయితే కొత్త ఆటో రిక్షాలకు పరిమిట్లు ఇవ్వడానికి లేదు. దీంతో ఆ పరిమితిని సడలిస్తూ జీహెచ్ఎంసీ, ఓఆర్ఆర్ లోపల పరిమిత సంఖ్యలో ఎలక్ట్రిక్ర్, సీఎన్జీ, ఎల్పీజీ ఆటో రిక్షాలకు అనుమతి ఇస్తూ జీవో నెంబర్ 263 విడుదల చేసింది. నగరంలో జనాభా అపారమైన పెరుగుదల కారణంగా ఆటో రిక్షా పర్మిట్లకు డిమాండ్ పెరిగింది. ఈ క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం డీజిల్, పెట్రోల్ వాహనాలకు సంబంధించిన ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్ చేసి వాటి ఇంజిన్ను ఎలక్ట్రిక్ర్, సీఎన్జీ, ఎల్పీజీ లాగా మార్చుకోవడానికి 25 వేల వాహనాలకు అనుమతి ఇచ్చింది. అయితే ఇప్పటివరకు ఉన్న డీజిల్, పెట్రోల్ ఆటో రిక్షాల ట్రాన్స్‌ఫర్, డీజిల్, పెట్రోల్తో నడిచే కొత్త ఆటో రిక్షాలకు ఓఆర్ఆర్ పరిధిలో అనుమతించబడవు అని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. డిమాండ్ కు తగ్గట్లుగా ప్రజా రవాణాను మెరుగు పరుస్తూనే నగర కాలుష్యాన్ని తగ్గించవచ్చు. అందులో భాగంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ÷-రభుత్వ ఆదేశాలతో 65 వేల కుటుంబాలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివరించారు. ఓఆర్ఆర్ లోపల కొత్త ఆటోలకు పరిమిత సంఖ్యలో అనుమతిస్తూ రవాణాశాఖ ఆదేశాలు జారీ చేసిందని, ఈ మేరకు ఎలక్ట్రిక్ర్, సీఎన్జీ, ఎల్‌పీజీ ఆటోలకు అనుమతిస్తూ జీవో 263 విడుదల చేసినట్లు-గా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఓఆర్ఆర్ లోపల కొత్తగా 20 వేల ఎలక్ట్రిక్ర్, 10 వేల ఎల్‌పీజీ ఆటోలకు అనుమతిస్తున్నామని వివరించారు. 10 వేల సీఎన్జీ ఆటోలకు అనుమతిస్తున్నామని వెల్లడించారు. 25 వేల డీజిల్, పెట్రోల్ ఆటోలకు రెట్రో ఫిట్‌మెంట్ చేయడానికి అనుమతిస్తు ఇస్తున్నట్లు- తెలిపారు. 25 వేల ఆటోలను ఎలక్ట్రిక్ర్, సీఎన్జీ, ఎల్‌పీజీలుగా మార్చడానికి అనుమతిచ్చామన్నారు.

## శ్రేయస్ అయ్యర్‌కు జాక్‌పాట్!

ఐపీఎల్ 2025 సీజన్ ఫైనల్లో పంజాబ్ కింగ్స్ ఓడినా.. శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీకి భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) ఉన్నతాధికారులు ఫిదా అయినట్లు తెలుస్తోంది. భవిష్యత్తులో టీమిండియా కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ పేరును కూడా పరిశీలించాలని బీసీసీఐ అధికారులు చర్చించుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. అతి త్వరలోనే శ్రేయస్ అయ్యర్‌కు టెస్ట్ టీమ్‌లో కూడా చోటు దక్కుతుందని, భవిష్యత్తులో మూడు ఫార్మాట్లలో టీమిండియా కెప్టెన్‌గా అతను వ్యవహరించే అవకాశం ఉందని క్రికెట్ వర్గాల్లో జోరుగా చర్చ జరుగుతుంది.ఇప్పటికే చాలా మంది మాజీ క్రికెటర్లు శ్రేయస్ అయ్యర్‌కు టీమిండియాను నడిపించే సత్తా ఉందని అభిప్రాయపడ్డారు. ఐపీఎల్‌లో మూడు వేర్వేరు జట్లను ఫైనల్ చేర్చిన ఏకైక సారథి శ్రేయస్ అయ్యర్. ఢిల్లీ క్యాపిటల్స్‌తో పాటు కేకేఆర్, పంజాబ్ కింగ్స్‌ను అయ్యర్ ఫైనల్ చేర్చాడు. కేకేఆర్‌కు టైటిల్ కూడా అందించాడు. ఐపీఎల్ 2025 మెగా వేలం ముంగిట కేకేఆర్‌ను అయ్యర్ వదిలేయడంతో పంజాబ్ కింగ్స్ రూ. 26.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. కెప్టెన్‌గా అవకాశం ఇచ్చింది. రికీ పాంటింగ్ పర్యవేక్షణలో శ్రేయస్ అయ్యర్ దుమ్మురేపాడు. అటు బ్యాటర్‌గా.. ఇటు కెప్టెన్‌గా సత్తా చాటాడు. ఐదుగురు అనామక ఆటగాళ్లతో పంజాబ్ కింగ్స్‌ను ఫైనల్ చేర్చాడు.దురదృష్టవశాత్తు ఫైనల్లో శ్రేయస్ అయ్యర్ బ్యాటింగ్‌లో విఫలమవ్వడంతో పంజాబ్‌కు ఓటమి తప్పలేదు. అయినా ఆఖరి బంతి వరకు ఆ జట్టు పోరాడి 6 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఫైనల్లోనూ అయ్యర్ కెప్టెన్సీ అందర్నీ ఆకట్టుకుంది. ముఖ్యంగా జోష్‌లో ఉన్న ఆర్‌సీబీ బ్యాటర్లను కట్టడి చేసిన విధానం అందరికీ నచ్చింది. ఈ క్రమంలోనే శ్రేయస్ అయ్యర్ కెప్టెన్సీపై జోరుగా చర్చ సాగుతోంది. ఇంగ్లండ్ పర్యటనలో శుభ్‌మన్ గిల్ తేలిపోతే.. అయ్యర్‌కు అవకాశం దక్కనుంది. ప్రస్తుతం భారత్.. మూడు ఫార్మాట్లకు వేర్వేరు కెప్టెన్లను నియమించింది. టీ20ల్లో సూర్యకుమార్ యాదవ్, వన్డేల్లో రోహిత్ శర్మ, టెస్ట్‌ల్లో శుభ్‌మన్ గిల్ భారత జట్టును నడిపిస్తున్నారు. వాస్తవానికి భారత్ జట్టు మూడు ఫార్మాట్లకు వేర్వేరు కెప్టెన్ల విధానానికి వ్యతిరేకంగా ఉంటుంది.

# బంగారం ధరల దోబూచులాట

## స్వల్పంగా తగ్గిన ధరలు

న్యూఢిల్లీ,జూన్7(సమయజ్యోతి):

బంగారం ధరలు అటుఇటుగా లక్ష దగ్గర దోబూచులాడుతున్నాయి. కొనుగోళ్లు భారీగా పడిపోయాయని అంచనాలు ఉన్నా ధరల్లో మాత్రం తగ్గుదల కానరావడం లేదు. బంగారం భారత దేశ సంస్కృతిలో ఓ భాగం. మిగిలిన దేశాలతో పోల్చుకుంటే భారత్‌లోనే బంగారం వాడకం అధికంగా ఉంటుంది. మరీ ముఖ్యంగా ఆడవాళ్లు బంగారం వైపు ఎక్కువ మొగ్గుచూపుతూ ఉంటారు. అన్ని శుభకార్యాల్లో బంగారానికి పెద్దపీట వేస్తారు. ఏ పని చేసినా బంగారంతో ముడిపడి ఉంటుంది. అలాంటి బంగారం ధరలు గత కొన్ని రోజులనుంచి చుక్కలు చూపిస్తున్నాయి. 24 క్యారెట్ల స్వచ్ఛమైన బంగారం ధర మళ్లీ లక్ష దగ్గరకు చేరింది. బంగారం కొనాలనుకునే వారికి షాక్ ఇచ్చింది. అయితే, గత కొన్ని రోజుల నుంచి వరుసగా పెరుగుతూ పోతున్న బంగారం ధరలు శనివారం స్వల్పంగా తగ్గాయి. హైదరాబాద్ నగరంలో నిన్న 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,300 రూపాయల దగ్గర..10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,600 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర 74,700 రూపాయల దగ్గర ట్రేడ్ అయింది. నిన్నటితో పోల్చుకుంటే పది గ్రాముల బంగారంపై.. గ్రాముకు ఒక రూపాయి చొప్పున 10 రూపాయలు తగ్గింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 99,590 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 22 క్యారెట్ల బంగారం ధర 91,290 రూపాయల దగ్గర.. 10 గ్రాముల 18 క్యారెట్ల బంగారం ధర .. 74,690 రూపాయల దగ్గర ట్రేడ్ అవుతోంది. ?మే నెల చివరి వారం వరకు వెండి ధరలు ప్రతీ రోజు ఎంతో కొంత తగ్గుతూ వచ్చాయి. కానీ, జూన్ ప్రారంభం నుంచి వెండి ధరలు పెరుగుతున్నాయే తప్ప తగ్గటం లేదు. నిన్న హైదరాబాద్ నగరంలో 100 గ్రాముల వెండి ధర 10,700 దగ్గర ట్రేడ్ అయింది. కేజీ వెండి ధర 1,07,000 దగ్గర ట్రేడ్ అయింది. ఈ రోజు 100 గ్రాముల వెండిపై 10 రూపాయలు, కేజీ వెండిపై 100 రూపాయలు పెరిగింది. 100 గ్రాముల వెండి ధర నేడు 10,710 దగ్గర ట్రేడ్ అవుతోంది. కేజీ వెండి ధర 1,07,100 దగ్గర ట్రేడ్ అవుతోంది.

# భవిష్యత్‌ను తీర్చిదిద్దు కోవాలి !

## (ఆధ్యాత్మికం )

తిరుమల,జూన్7(సమయజ్యోతి):

భవిష్యత్తు గురించి ముందుగా ప్రణాళికలు వేసుకుని పనిచేసే సామర్థ్యం చాలామందికి ఉండదు. అలా చేస్తేనే విజయం సాధిస్తాం. ఏదైనా ప్రణాళిక, పద్ధతి అవసరం. భగవంతుడి మీద భారం వేసి మిన్నకుంటే కుదరదు. ఎందుకంటే మనం వర్తమానానికి మనమంతా బందీలం అని గుర్తించాలి. పక్కనేఉన్న ప్రమాదాలను, సంతోషాలను అధిగమించి పనిచెయ్యడం ఒక గొప్ప శక్తి. వెనక్కి తగ్గే స్వభావాన్ని విడిచిపెట్టాలి. కళ్లకు కనిపించేదానికన్నా భవిష్యత్తులో గొప్పవి జరగబోతున్నాయని ఊహించడం నేర్చుకోవాలి. ముమ్ముందు అంతా మంచే జరుగుతందని ఊహించాలి. అందుకు అనుగుణంగా అడుగులు వేయాలి. సాధారణంగా మనం తప్పులు చెయ్యడానికి కారణం- మన దగ్గరగా ఉన్న ప్రమాదాలకు భయపడటం, దూరంగాఉన్న ప్రమాదాలను పట్టించుకోకపోవడం! వాటినిగాని మనం ముందుగా ఊహించి అంచనా వెయ్యగలిగితే చాలా పొరపాట్లు నివారించవచ్చు.ఒకవేళ అనుకోని ప్రమాదం ఏదైనా ఎదురైతే, దాన్ని తెలివిగా మనకు అనుకూలంగా మార్చుకోవాలి. ఆంజనేయుడి తోకకు రావణాసురుడు నిప్పుపెట్టాడు. లంకలో రాక్షసులంతా తెగ ఆనందపడిపోయారు, హనుమంతుడు కాలి బూడిదైపోతాడని. అలా జరగలేదు. లంకనే తన తోకతో తగలబెట్టాడు హనుమంతుడు. ప్రమాదాన్ని తనకు అవకాశంగా ఉపయోగించుకుని చరిత్రలో ఒక గొప్ప రసవత్తరమైన ఘట్టంగా మలిచాడు ఆయన.పనులు ప్రారంభించేటప్పుడు వ్యవహారం నడిపేది మనం. వాటిని ఒక పద్ధతిలో నడిపించేది మనమే. ఒకసారి అవి ప్రారంభమయ్యాక, చాలాసార్లు అవే మనకు దారి చూపిస్తాయి. మన లక్ష్యాన్ని నెరవేరుస్తాయి!

# తెలంగాణ కేబినేట్లఓ విజయశాంతికి చోటు?

**హైదరాబాద్‌లో జోరుగా ప్రచారం**

**ప్రచారంలో రాజగోపాల్ రెడ్డి, వివేక్‌ల పేర్లు**

హైదరాబాద్,జూన్7(సమయజ్యోతి):

రాష్ట్ర మంత్రివర్గంలో ఎవరెవరికి చోటు దక్కుతుందనే విషయంలో అప్పుడూ ఊహాగానాలు మొదలయ్యాయి. ఈ క్రమంలో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి చోటు దక్కే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. మంత్రివర్గ విస్తరణ జరుగనున్నదనే ప్రచారం జోరుగా సాగుతున్న నేపథ్యంలో గ్రేటర్ హైదరాబాద్ నుంచి ఎమ్మెల్సీ విజయశాంతికి మంత్రి పదవి ఖాయం అనేది సర్వత్రా చర్చ మొదలైంది. అలాగే వివేక వెంకట్ స్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్‌లకు కూడా చోటు దక్కవచ్చని ప్రచారం సాగుతోంది. గతంలో గ్రేటర్ నుంచి రాష్ట్రమంత్రి వర్గంలో ప్రాతినిధ్యం ఉండేది. ప్రస్తుతం లేదు. అయితే, ఎన్నికల్లో గ్రేటర్ నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులెవరూ విజయం చేజిక్కించుకోలేదు. దీంతో గ్రేటర్ హైదరాబాద్ ప్రాంతానికి రాష్ట్ర క్యాబినెట్ దక్కలేదు. నామినేటెడ్ కేటగిరిలోనూ పలువురు ఎమ్మెల్సీలుగా నియమితులయ్యారు. అందులో విజయశాంతి ఒకరు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక.. రాజేంద్రనగర్, శేరిలింగంపల్లి, ఖైరతాబాద్ నియోజకవర్గాలకు చెందిన వారు కాంగ్రెస్ పార్టీలో చేరారు. దీంతో ప్రస్తుతం గ్రేటర్‌కు మంత్రి పదవి రావడం ఖాయమనేది, అందులో విజయశాంతి పేరు అధికంగా వినిపిస్తున్నది. ఎన్నికల్లో పార్టీ తరపున ప్రచారం చేశారు. అధికారం వచ్చాక ఏమీ అడగలేదనీ, ఎమ్మెల్సీ పదవిని పిలిచి ఇచ్చారనేది టాక్ ఉన్నది. ప్రస్తుతం రాష్ట్ర మంత్రివర్గం 11 మందితో ఉండగా అందులో ఇద్దరు మహిళలు కొండా సురేఖ, సీతక్కలకు మాత్రమే మంత్రి పదవి లభించింది. ఉన్న వారిలోనూ 1:3 గా చూసినా మరో మహిళకు మంత్రివర్గంలో చోటుకల్పించాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనూ విజయశాంతికి మంత్రి పదవి లభించే అవకాశాలు అధికంగా కనిపిస్తున్నాయి. దీనికి తోడు సినీరంగానికి చెందిన ఆమెకు మంత్రి పదవి ఇవ్వడం వల్ల చలనచిత్ర పరిశ్రమ కాంగ్రెస్‌కు అనుకూలంగా మారే దిశగా ప్రయత్నం చేసినట్టుగా ఉంటుందనేది రాజకీయ వర్గాల్లోని అభిప్రాయం. ఇకపోతే వివేక్ వెంకటస్వామి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిల పేర్లుకూడా వినిపిస్తున్నాయి. రాహుల్ వీరిద్దరికీ హామీ ఇచ్చారని ప్రచారం. అయితే ఎవరెవరు అదృష్టవంతులో ఆదివారం ఉదయానికి తేలనుంది.

# మద్యం మత్తులో విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నకారు

## ఇద్దరు వ్యక్తులు స్పాట్‌లోనే మృతి

హైదరాబాద్,జూన్7(సమయజ్యోతి):

మద్యం మత్తులో విద్యుత్ స్తంభాన్ని కారు ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు అక్కడిక్కడే మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదులాబాద్‌లో శుక్రవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ..సైనిక్‌పురికి చెందిన వర్షిత్, కుంట్లూరుకు చెందిన భార్గవ్ యాదవ్, ఓల్డ్ అల్వాల్‌కు చెందిన ప్రవీణ్, వైజాగ్‌కు చెందిన దినేష్ మిత్రులు. వీరు ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పనులు చేస్తున్నారు. శుక్రవారం ఎదులాబాద్ సమీపంలోని విహారి ఫామ్‌హౌస్‌లో విందు ఏర్పాటుచేసుకొని మరింత ఆహార పదార్థాల కోసం అర్ధరాత్రి సమయంలో నలుగురు ప్రయాణిస్తున్న కారు ఎదులాబాద్ నుండి మాదారం క్రాస్ వద్ద విద్యుత్ స్తంభాన్ని బలంగా ఢీకొంది. ఈ ప్రమాదంలో వర్షిత్, భార్గవ్ యాదవ్ అక్కడికక్కడే మృతి చెందగా కారు నడుపుతున్న ప్రవీణ్‌కు తీవ్రగాయాలు అయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నామోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు- సిఐ పరుశురాం తెలిపారు.

# నేటినుంచి రెండ్రోజలు పాటు చేపమంది

## నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఏర్పాట్లు

హైదరాబాద్,జూన్7(సమయజ్యోతి):

బత్తిన సోదరుల ఆధ్వర్యంలో నేటి నుంచి చేప మందును పంపిణీ చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశారు. మృగశిరకార్తె సందర్భంగా ఈ కర్యక్రమం ఏటా కొనసాగుతోంది. ఇందులో భాగంగా ఆదివారం, సోమవారం రెండురోజుల పాటు ఈ మందును పంపిణీ చేసేందుకు భారీగా ఏర్పాట్లు- చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో ఉదయం తొమ్మిది గంటల నుంచి చేప ప్రసాదాన్ని పంపిణీ చేసేందుకు 32 కౌంటర్లను ఏర్పాటు చేశారు. మృగశిర కార్తె సందర్భంగా ఉబ్బసం వ్యాధిగ్రస్తుల కోసం ప్రతి యేటా బత్తిని కుటుంబం ఆధ్వర్యంలో నిర్వహించే చేప మందు పంపిణీ కార్యక్రమాన్ని ఈ నెల 8, 9 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించేందుకు జిహెచ్ఎంసి, మత్యశాఖ, ఆర్ అండ్ బి, వాటర్ వర్క్, విద్యుత్, పోలీస్, ట్రాఫిక్, రెవెన్యూ తదితర శాఖ ల అధికారులు సమన్వయంతో చేప మందు కోసం వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఏర్పాట్లు- పూర్తిచేశారు. చేపమందు కోసం వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే అస్తమా రోగులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. చేప మందు కోసం లక్షలాది గా తరలివచ్చే అవకాశం ఉన్నందున లా అండ్ ఆర్డర్ పోలీసులు ముందు జాగ్రత్త చర్యగా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. చేప మందు పంపిణీ కోసం లక్షన్నర చేప పిల్లలను అందుబాటులో ఉంచనున్నట్లు- మత్యశాఖ అధికారులు పేర్కొన్నారు.అయితే, ఐదు లక్షల మంది చేపమందు చేసుకునేందుకు రావచ్చని, ఇందుకోసం అవసరమైన ఏర్పాట్లు- చేస్తున్నట్లు- బత్తిన సోదరులు, అధికార వర్గాలు పేర్కొంటున్నారు. వందలాది మంది ఉత్తర భారతీయులు చేప మందు కోసం 2 రోజుల ముందుగానే ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు చేరుకుని, చేపమందు కోసం ఏర్పాటు- చేసిన షెడ్లలో సేద తీరుతున్నారు. దీంతో వివిధ స్వచ్ఛంధ సంస్థలు ఇతర రాష్ట్రాల నుండి చేప మందు కోసం ఎగ్జిబిషన్ గ్రౌండ్‌కు తరలివచ్చిన అస్తమా రోగులు, వారి సహాయకులకు భోజన సదుపాయం కల్పిస్తున్నాయి. మొత్తం 32 కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి సన్నాహాలు చేస్తుండగా, మహిళలు, పురుషులకు వేర్వేరుగా క్యూ లైన్‌లు ఏర్పాటు- చేసి, వృద్ధులు, వికలాంగులు, చిన్నారులతో పాటు- విఐపిలకు ప్రత్యేక కౌంటర్ల ద్వారా చేపమందు పంపిణీకి ఏర్పాట్లు- చేస్తున్నారు. చేపమందు పంపిణీ సందర్భంగా ప్రజల సౌకర్యార్థం మొబైల్ టాయిలెట్లను ఏర్పాటు- చేయడంతో పాటు- పారిశుద్ధ నిర్వహణ కోసం 3 షిఫ్టుల్లో 300 మంది పారిశుద్ధ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి షిఫ్టుకు 100 మంది పారిశుద్ధ సిబ్బందితో నిర్వహణ ఏర్పాట్లను పర్యవేక్షించనుండగా, జలమండలి అ ధికారులు లక్షలాది మంచినీటి ప్యాకెట్ల పంపిణీ కోసం ఏర్పాట్లు- చేశారు. అన్ని ప్రధాన ప్రాంతాల నుండి ప్రత్యేక బస్సులను నడిపేందుకు ఆర్టీసీ అధికారులు చర్యలు చేపట్టారు.

# వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దు

ప్రజల్లోకి వెళ్లండి..కార్యక్రమాలు వివరించండి

ప్రతి ఒక్కరూ పనితీరు మెరుగు పర్చుకోవాల్సిందే

కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే లాగా వ్యవహరించాలి

ప్రభుత్వం ఏర్పడి ఏడాది సందర్భంగా 12న ర్యాలీలు, విజయోత్సవాలు

పార్టీ నేతలతో చంద్రబాబు టెలికాన్ఫరెన్స్

అమరావతి,జూన్7(సమయజ్యోతి):

కూటమిపై ఎన్నో ఆశలతో ప్రజలు గెలిపించారని.. ఎమ్మెల్యేలు అందరూ అందుకు అనుగుణంగా నడుచుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు కోరారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారనే విషయాన్ని ఎమ్మెల్యేలు గుర్తుపెట్టుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. వన్ టైం ఎమ్మెల్యేలుగా మిగిలిపోవద్దని, పనితీరు మెరుగు పరుచుకోవాలని ఆదేశించారు. ప్రజల్లో కూటమి ప్రభుత్వంపై నమ్మకాన్నిపెంచే విధంగా ఎమ్మెల్యేలు వ్యవహరించాలని కోరారు. శనివారం తెలుగుదేశం కార్యకర్తలు, నేతలు, ఎమ్మెల్యేలతో అమరావతిలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబు టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదైనా సందర్భంగా జూన్ 12వ తేదీన అమరావతిలో 2 వేలమందితో ఓ కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ టెలీ కాన్ఫరెన్స్‌లో ఏడాది పాలనపై 12న నియోజకవర్గాల్లో విజయోత్సవ ర్యాలీలు చేయాలని నిర్ణయించారు. అదే రోజున సాయంత్రం ఎన్డీయే పక్షాలు, అధికార యంత్రాంగంతో సమీక్ష నిర్వహించనున్నారు. వచ్చే నాలుగేళ్లలో చేపట్టే కార్యక్రమాలపై ఇక్కడ చర్చించనున్నారు.ఆ తర్వాత కూడా ఏపీవ్యాప్తంగా ఇలాంటి కార్యక్రమం చేపట్టాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎన్డీఏ ప్రభుత్వం ఏడాదిలో చేపట్టిన అభివృద్ధి పనుల గురించి ప్రజలకు వివరించాలని సూచించారు. ఎమ్మెల్యేలు ఎవరెవరు ఏం చేస్తున్నారనే సమాచారం తన దగ్గర ఉందని తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నేతలు నిరంతరం ప్రజలకు అందుబాటు-లో ఉండాలని ఆదేశించారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చే నాటికి ఏపీలో ఉన్న పరిస్థితులు కూడా ప్రజలకు తెలియజేయాలని సీఎం చంద్రబాబు ఆదేశాలు జారీ చేశారు. 2024 జూన్‌కి ముందు రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉందని గుర్తుచేశారు. తాను నాలుగోసారి సీఎం అయ్యానని.. కానీ ఇలాంటి పరిస్థితి ఎప్పుడు చూడలేదని వెల్లడించారు. అయినా ఏపీ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నామని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. సంక్షేమం, అభివృద్ధిని కొనసాగిస్తున్నామని తెలిపారు. మనం రాష్ట్ర సంక్షేమం కోసం యజ్ఞం చేస్తుంటే రాక్షసులు కొంతమంది భగ్నం చేసేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. ఇలాంటి వారిని కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందని చెప్పుకొచ్చారు. ఏపీలో గతంలో గంజాయి విచ్చలవిడిగా లభ్యం అయ్యేదని.. ఇప్పుడు కంట్రోల్ చేస్తున్నామని అన్నారు. శాంతి భద్రతలు, గంజాయి, రౌడీయిజాన్ని నిర్దాక్షిణ్యంగా అణచి వేస్తామని.. ఎవరిని ఉపేక్షించే ప్రసక్తే లేదని హెచ్చరించారు. మహానాడు ఈసారి బాగా జరిగిందని చెప్పారు. వచ్చే నెల నాటికి అన్ని కమిటీ-



లు, రాష్ట్ర కమిటీ-లను నియామకం పూర్తి చేస్తామని తెలిపారు. యోగా డేను జయప్రదం చేయాలని కోరారు. కార్యకర్తలు యోగా చేయడం వల్ల ఆరోగ్యం మెరుగవుతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఏడాది కాలంలో స్పష్టమైన మార్పు చూపించినట్లు- సీఎం చంద్రబాబు తెలిపారు. అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీలో ప్రతి ఒక్కరి పనితీరుపై సర్వేలు చేయిస్తున్నాం. బాగా పనిచేసిన వారికి ప్రోత్సాహం ఉంటుంది. పార్టీ, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తే ఎవరినైనా వదులుకుంటాం. మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి. వన్‌టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది నా ఆలోచన. గత ప్రభుత్వంలో రాష్ట్రమంతా నిరాశ, నిస్పృహ, చీకటి అలముకుంది. భయంకర పరిస్థితులను రాష్ట్ర ప్రజలు చూశారు. రాష్ట్రం పేరు వింటేనే దగ్గరకు వచ్చే పరిస్థితి లేకుండా చేశారు. అసమర్థ పాలనతో ఏపీని ఆర్థికంగా పాతాళానికి తొక్కేశారు. మనం తీసుకునే నిర్ణయాలతోనే మంచి ఫలితాలు వస్తున్నాయి. గత ప్రభుత్వాన్ని భరించలేకే ప్రజలు ఏకపక్షంగా మనల్ని గెలిపించారు. ప్రతి 6 నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు, నివేదికలు ఉంటాయి. మంచి చేస్తే అభినందిస్తా.. తప్పు చేస్తే దూరం పెడతా. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహిస్తా. ఎవరు ఎంత అడ్డుపడినా రాష్ట్ర పునర్నిర్మాణ యజ్ఞం ఆగదు. ఈ నెల 12 లేదా 14 లోపే తల్లికి వందనం నగదు తల్లులకు అందిస్తాం చంద్రబాబు తెలిపారు.

# రాజీవ్ స్వగృహ ప్లాట్ల వేలం

## ఆదాయం కోసం సర్కార్ ఆమోదం

హైదరాబాద్,జూన్7(సమయజ్యోతి):

రాష్ట్రంలో రాజీవ్ స్వగృహ హౌసింగ్ బోర్డు ఫ్లాట్లు-, స్థలాలు విక్రయంపై సర్కారు ప్రత్యేక దృష్టి సారించింది. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా పలు ప్రాంతాల్లో ఉన్న ఖాళీ స్థలాలు, ఫ్లాట్లు బహిరంగ వేలం వేయాలని హౌసింగ్ బోర్డు, రాజీవ్ స్వగృహ సంస్థలు నిర్ణయించాయి. ఇందుకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి జ్యోతి బుద్ధప్రకాశ్, హౌసింగ్ బోర్డు కమిషనర్ వీపీ గౌతం సిద్ధం చేసిన ప్రతిపాదనలకు వనరుల సమీకరణపై ఏర్పాటైన మంత్రి వర్గ ఉపసంఘం ఆమోదం తెలిపింది. ఈనెల 20వ తేదీ నాటికి ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్ విడుదల చేయాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు- చేయాలని నిర్ణయం తీసుకున్నారు. రాజీవ్ స్వగృహ ఆధ్వర్యంలో పలు జిల్లాల్లోని 11 ప్రాంతాల్లో ఇప్పటికే పూర్తయి, పాక్షికంగా పూర్తయిన అపార్ట్ మెంట్ల ఫ్లాట్లతో పాటు, ఓపెన్ ప్లాట్లు, హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో నాలుగు ప్రాంతాల్లోని ఓపెన్ ప్లాట్లు-, ఖాళీ స్థలాలు బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నారు. ఎటువంటి వివాదాలు లేని భూములు, మంచి అందుబాటులో ఉండే సరసమైన ధరలతో నిర్మించిన అపార్ట్‌మెంట్లు-, ఫ్లాట్లు- కొనుగోలు చేసుకునేందుకు ఆసక్తి ఉన్నవారు ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని గృహ నిర్మాణ సంస్థ కమిషనర్ గౌతం విజ్ఞప్తి చేశారు.

# మాకూ కేబినేట్‌లో చోటివ్వండి

## సిఎంను కోరిన మాదిగ ఎమ్మెల్యేలు

హైదరాబాద్,జూన్7(సమయజ్యోతి):

మంత్రివర్గ విస్తరణలో మాదిగలకు అవకాశంకల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసంలో పలువురు మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్యేలు కలిశారు. మంత్రివర్గంలో తమ సామాజిక వర్గానికి అవకాశం కల్పించాలని కోరారు. వీరు ఇంతకు ముందే దిల్లీలో ఏఐసీసీ నేతలను కూడా కలిసి మంత్రివర్గంలో ఎస్సీ మాదిగ సామాజికవర్గం ఎమ్మెల్యేలకు అవకాశం కల్పించాలని విన్నవించారు. అనంతరం ఆ ఎమ్మెల్యేలు హైదరాబాద్‌కు తిరిగివచ్చి సీఎం రేవంత్‌రెడ్డిని కూడా కలిసి ఇదే అంశంపై విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్‌రెడ్డిని కలిసిన వారిలో ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఉన్నారు.

# మేనిఫెస్టో హామీలకు మంగళం

## వైసిపి కన్నా తగ్గించిన పెన్షన్లు

## మాజీమంత్రి సిదిరి అప్పలరాజు విమర్శలు

అమరావతి,జూన్7(సమయజ్యోతి):

వైసీపీ ఇచ్చిన పెన్షన్ల కంటే కూటమి ప్రభుత్వం తక్కువ ఇస్తోందని.. ఈ ఘనత చంద్రబాబుదే అని మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు విమర్శించారు. మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చంద్రబాబు విఫలం అయ్యారంటూ దుయ్యబట్టారు. 50 ఏళ్లు నిండిన వారికి పెన్షన్ ఇస్తా అన్న చంద్రబాబు.. ఇప్పుడు అతిగతి లేకుండా వదిలేశారంటూ మండిపడ్డారు. ఇంటింటికి పెన్షన్స్ ఇచ్చే విధానం పోయిందని.. వృద్ధులు, వికలాంగులు ఎండలలో ఉంటూ ఇబ్బడి పడుతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వచ్చిన పెట్టు-బడిదారులు భయపెడుతున్నారని తెలిపారు. దావోస్ కు వెళ్లిన చంద్రబాబు, లోకేష్ ఖాళీ చేతులతో వచ్చారు. ఏమైనా ప్రశ్నిస్తే రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. ఉచిత సిలెండర్ అన్నారు.. ఫ్రీ బస్ అన్నారు. అన్ని హామీల్లోనూ వెన్నుపోటు- పొడిచారు. నిరుద్యోగులకు భృతి, అమ్మకు వందనం, రైతులకు పీఎం కిసాన్ కిసాన్ ఇవ్వకుండా మోసం చేశారు. ఇంత చేతకాని ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదు. ఇచ్చిన హామీలను మొదటి సంవత్సరంలో ఇచ్చిన ఘనత వైసీపీది. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో మొదట స్థానం తెచ్చింది సీఎం జగన్. రాష్ట్రంలో 22 శాతం జిడిపి రేట్ తగ్గిపోయింది. కూటమి వచ్చిన మొదటి ఏడాదిలోనే లక్షా యాభై వేళ కోట్ల అప్పులు చేశారు. ఇప్పటి వరకు ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు' అంటూ మండిపడ్డారు.



# అమరావతి మహిళలను కించపర్చడం దారుణం

## వైకాపా తీరుపై మండిపడ్డ మంత్రి అనగాని

అమరావతి,జూన్7(సమయజ్యోతి):

అమరావతి మహిళలను కించపరచడంపై మంత్రి అనగాని సత్యప్రసాద్ సీరియస్ అయ్యారు. అమరావతి మహిళలను అత్యంత దారుణంగా కించపరచడం నీచాతినీచం అంటూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ సీఎం జగన్ కు, ఆయన పేటీ-ఎం బ్యాచ్ కు ఇంత కన్నా మంచి మాటలే రావా. ఇంతలా విషం కక్కుతారా. చివరకు మహిళలను కించపరచడం వైసీపీ చిల్లర బుద్ధికి నిదర్శనం. సీఎం చంద్రబాబు చెప్పినట్టు- అమరావతి నిజంగానే దేవతల రాజధాని. రాజధానిని నిర్మించడానికి మేం చాలా రకాలుగా కష్టపడుతున్నాం. కానీ జగన్ బ్యాచ్ ఇలాంటి వాటితో వివాదాలు సృష్టిస్తున్నారు. అమరావతి మహిళల ఉసురు కారణంగానే 11 సీట్లకు పడిపోయారు. అమరావతి మహిళలను ఇంకా అవమానిస్తే ఆ పార్టీకి పుట్టగతులు ఉండవు. ఐదు కోట్ల మంది ఆంధ్రులకు అమరావతియే రాజధాని. మన రాజధాని మనకు ఎప్పటికీ ఉండిపోతుంది. వైసీపీ ఎన్ని కుట్రలు చేసినా అమరావతి ఆగదు. చంద్రబాబు హయాంలో కచ్చితంగా రాజధానిని కట్టి చూపిస్తాం. మాకు రాజధాని మహిళల గౌరవం ముఖ్యం. వైసీపీ వాళ్లకు ఇలా అవమానించడమే ముఖ్యం. వారికి ప్రజలు మరింత బుద్ధి చెప్పాలని అంటూ సత్యప్రసాద్ ఫైర్ అయ్యారు.

# బోడుప్పల్ లో ఘనంగా బక్రీద్ వేడుకలు

సమయజ్యోతి మేడిపల్లి జూన్ 7

త్యాగానికి, విశ్వాసానికి, మానవతా విలువలకు, మత, సామాజిక ఐక్యతను పెంపొందించే బక్రీద్ పండుగను మేడ్చల్ మాల్కాజ్గిరి జిల్లా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొన్నారు. నగరంలోని ప్రఖ్యాత కుతుబ్షాహీ అలంగీర్ మస్జిద్ నందు ముస్లింలు ప్రత్యేక ఈద్ అల్ అధా ప్రార్థనలు నిర్వహించారు. ఖుర్బానీ అంటే బలిదానం ఇవ్వడం, త్యాగం అనే అర్థాలున్నాయని ముస్లీం పెద్దలు అన్నారు. ఖుర్బానీ ఇవ్వడానికి హాజరత్ ఇబ్రహీం అనే ప్రవక్త త్యాగమే కారణమని చెప్పారు. బక్రీద్ రోజున మాంసాన్ని మూడు భాగాలుగా చేసి ఒక భాగం పేదలకు, రెండో భాగం బంధువులకు, మరో భాగం తన కుటుంబం కోసం వినియోగించడం ఆనవాయితీ అని ముస్లీం సోదరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మొహమ్మద్ తాజుద్దీన్,మహబూబ్ అలీ, ఖాదర్,హమీద్,పాషా,షఫీ, ఉరూజ్, ఫిరోజ్,అబ్బాస్, నిజాం,జాకీర్ తదితరులు పాల్గొన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన

## - మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్

కల్వకుర్తి జూన్ 07 సమయజ్యోతి

కల్వకుర్తి పట్టణంలో అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన నేరటి అర్జున్ నిన్న సాయంత్రం అకస్మాత్తుగా మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహాన్ని పరిశీలించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి వారి కుటుంబానికి 5000/- వేల రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ అండ్ విజిలెన్స్ కమిటీ మెంబర్ జిల్లెల్ల రాములు పట్టణ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కౌన్సిలర్స్ గోరటి చిన్న మబ్బు రామరాజు నాయకులు కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు



# తిప్పాపూర్ లోని గోశాలలో కోడెల హెల్త్ బులెటిన్

## - జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి

సమయజ్యోతి న్యూస్ ముస్తాబాద్

తిప్పాపూర్ లోనీ గోశాలలో అనారోగ్యంతో ఉన్న కోడెలలో శనీవారం 2 కోడెలు మృతి చెందినట్లు మిగిలిన వాటికి వెటర్నరీ వైద్యులు అందించే చికిత్సకు స్పందిస్తున్నాయని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గోశాలలో ఉన్న 1300 పశువులలో ప్రస్తుతం మొత్తం 14 కోడెలకు వెటర్నరీ డాక్టర్లు వైద్యం అందిస్తున్నట్లు , వైద్యానికి 10 కోడేలు స్పందిస్తు, అనారోగ్యం నుండి కోలుకుంటున్నట్లు, మరో 2 కోడేలు ఆరోగ్య పరిస్థితి క్లిష్టమైన పరిస్థితిలో ఉన్నట్లు, కొత్తగా ఏవీ కూడా అనారోగ్యమునకు గురికాలేదని తెలిపారు. కోడెల ఆరోగ్య సంరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి పేర్కొన్నారు.

# "కన్నీటి గాధ "లఘు చిత్రం

## - షూటింగ్ ప్రారంభించిన

## కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్

**సమయజ్యోతి, కరీంనగర్ టౌన్**

రెడీమేడ్ షో రూమ్ లు రావటం వల్ల, బంగారం ధర పెరగడం వల్ల, పెట్టుబడి లేక పోవటం వల్ల చేతి వృత్తి పై ఆధారపడిన స్వర్ణకారులు ఎదురుకుంటున్న సమస్యలు ఇతివృత్తంగా రూపొందిస్తున్న " కన్నీటి గాధ " సందేశాత్మక లఘు చిత్రాన్ని మహాశక్తి దేవాలయం లో కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ క్లాప్ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సందేశాత్మక చిత్రాన్ని రూపొందిస్తున్న దర్శకుడు అనసూరి భూనాత చారి, నిర్మాత కట్ట సత్యనారాయణ చారి మరియు నటీ, నటులను అభినందించారు. ఈ కార్యక్రమం లో మేకప్మెన్ శ్రీరామోజు అశోక్, కెమెరా మెన్ బొద్దుల ప్రవీణ్, చిత్రం లోని నటులు గద్దె ఉదయ్ కుమార్, రంగు భాస్కరచారి, సొల్లు అజయ్, తిప్పర్తి ప్రభు, బేబీ శ్రీకృతి, బేబీ మధుమిత,రాష్ట్ర, జిల్లా, పట్టణ స్వర్ణకార సంఘాల నాయకులు మత్తోజు శ్రీనివాస్, కడార్ల శివప్రసాద్, రావుల శ్రీకాంత్, కందుకూరి శ్రీనివాస్, కడార్ల శ్రీనివాస్, వెగ్గలం రామకృష్ణ, ఎదులాపురం మహేష్, ముత్తోజు మహేష్ పాల్గొన్నారు...



# ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలి

## బూటకపు ఎన్ కౌంటర్లను ఖండించండి.

## మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

## సిపిఐ,సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన

**కరీంనగర్ సమయజ్యోతి**

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆపరేషన్ కగార్ ను వెంటనే నిలిపివేయాలని, దేశంలో జరుగుతున్నటువంటి బూటకపు ఎన్ కౌంటర్ లను ప్రజలు ఖండించాలని, మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేస్తూ,కేంద్ర ప్రభుత్వా వైఖరిని నిరసిస్తూ సిపిఐ,సిపిఎం జిల్లా నేతలు డిమాండ్ చేశారు.

మావోయిస్టుల పట్ల కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ, బూటకపు ఎన్ కౌంటర్ లకు నిరసనగా శనివారం రోజున లికరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో నల్ల జెండాలు పట్టుకుని నిరసన చేపట్టారు.

ఈ సందర్భంగా లిసిపిఎం జిల్లా కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డిలి మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి మూడోసారి వచ్చిన తర్వాత మావోయిస్టులను హతమార్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతుందన్నారు మావోయిస్టు పార్టీని నిర్మూలిస్తామంటూ డెడ్ లైన్ విధించడం పాలకుల రాక్షసత్వానికి నిదర్శనమన్నారు. మావోలకు మద్దతుగా ఉంటున్నారని నేపంతో అమాయక ఆదివాసుల ప్రాణాలను బలి కొంటు టున్నారని అన్నారు.భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును మేధావులు ప్రజలు ప్రజాసంఘాలు ముందుకు వచ్చి వ్యతిరేకించాలని కోరారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం మొన్న పాకిస్తాన్ ఉగ్రవాదులు దేశంపై దాడి చేసిన వారితో చర్చలు జరపడానికి బిజెపి శ్రద్ధ వహిస్తుంది కానీ భారతదేశంలో ఉండి పేద వారి కోసం కూడు, గుడ్డ,నీడ కావాలనే సిద్ధాంతంతో



పనిచేస్తున్న మావోయిస్టులతో చర్చలు జరపడానికి మాత్రం సిద్ధంగా లేకపోవడం సిగ్గుచేటు అన్నారు. కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా మార్చ్ నెలలో మావోయిస్టుల ను అంతం చేస్తామని ప్రగల్భాలు పలుకుతున్నాడని ఇది అసాధ్యమని వారు పేర్కొన్నారు. పేదరికం ఉన్నంతకాలం మావోయిస్టులు ఉంటారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే మావోయిస్టులతో చర్చలు జరపాలని లేకుంటే వామపక్షాల ఆధ్వర్యంలో రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని వారు హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుడికందుల సత్యం, గిట్ల ముకుంద రెడ్డి సిపిఐ, సిపిఎం జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సభ్యులు కిన్నెర మల్లమ్మ, పైడిపల్లి రాజు, కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, ఎడ్ల రమేష్,కోనేటి నాగమణి, మచ్చ రమేష్ బ్రాహ్మణపల్లి యుగంధర్, కొట్టే అంజలి, జీ.తిరుపతి, గజ్జల శ్రీకాంత్, కాంపల్లి అరవింద్, సత్తయ్య, సిహెచ్ మురళి, నగునూరు రమేష్, గాజుల కనకరాజు, కోంపల్లి సాగర్, తిరుమలయ్య, పవన్ కండిరాజు, సందేశ్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని ఎంపీ డీకే అరుణ కు వినతి

**సుల్తానాబాద్, పెద్దపెల్లి జిల్లా జూన్-06 సమయజ్యోతి**

రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలనుపరిష్కరించాలని ఎఫ్ సిఐ, కన్సెంటివ్ చైర్మన్ ఎం పీ, డీ కే, అరుణ కు బిజెపి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా రైస్ మిల్లర్లు వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం హైదరాబాద్ కార్యాలయంలో అరుణ ను కలిసి రైస్ మిల్లర్లు తమ మిల్లుల సమస్యలను వివరించారు. మిల్లులకు రావాల్సిన పాత బిల్స్ బకాయిలు వెంటనే బిల్లులు విడుదల చేయాలని అభ్యర్థించారు. ఎఫ్ సి ఐ సమస్యలతో పాటు బియ్యం ప్రాసెసింగ్ పై, మిల్లర్ల ను విస్మార్సిస్తే రానున్న రోజుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు. వెంటనే రైస్ మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని అభ్యర్థించారు. పాత బిల్లులు వెంటనే విడుదల చేయాలని కోరారు, మిల్లర్ల సమస్యలపై ఎఫ్ సి ఐ చైర్మన్ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు..



# బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే జిఎంఆర్

## - త్యాగానికి ప్రతీక బక్రీద్ పర్వదినం

**పటాన్చెరు / సమయజ్యోతి**

త్యాగానికి చిహ్నమైన బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరీ సోదరీమణులందరికీ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. బక్రీద్ పర్వదినం పురస్కరించుకొని తన నివాసంలో ఏర్పాటుచేసి కార్యక్రమంలో ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లింలు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండుగలలో ఈ బక్రీద్ పండుగ ఒకటని అన్నారు. ఈ పండుగ త్యాగానికి ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ బక్రీద్ పండుగను సుఖసంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు.







# దిగ్విజయంగా ముగిసిన వేసవి శిక్షణా తరగతులు

**గంపలగూడెం, సమయజ్యోతి ప్రతినిధి**

గంపలగూడెం మండలం పెనుగొలను శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి జె శ్రీలత ఆధ్వర్యంలో విద్యార్థులకు వేసవి శిక్షణా తరగతులు దిగ్విజయంగా నిర్వహించబడ్డాయి, ముగిశాయి. వివిధ పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు గ్రంథాలయ సంస్థ తరఫున అనేక ప్రశంసా పత్రాలు, జ్ఞాన దీపికలు దాతల ఆధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన, పాల్గొన్న విద్యార్థులకు, విద్యాధికారులకు, గ్రామ పెద్దలకు, పాఠకులకు గ్రంథాలయ అధికారి జె శ్రీలత అభినందనలు తెలిపారు.




# నాగార్జున డెయిరీ సేవాగుణం

## ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక చేయూత!

## మంతెన సుకన్య వివాహానికి రూ. 10,116 ఆర్థిక సహాయం.!

**హుజురాబాద్ 07 జూన్ సమయజ్యోతి**

హుజురాబాద్ మండలం మంతనపల్లి గ్రామానికి చెందిన మంతెన ఐలయ్య గారి కుమార్తె మంతెన సుకన్య వివాహం శనివారం ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకకు నాగార్జున డెయిరీ మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరు ప్రభాకర్ రావు హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా డెయిరీ తరపున సుకన్య వివాహానికి రూ. 10,116 ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా పుల్లూరు ప్రభాకర్ రావు మాట్లాడుతూ, నాగార్జున డెయిరీకి పాలు సరఫరా చేసే ప్రతి గ్రామం నుండి, ప్రతి పాడి రైతు ఆడబిడ్డ వివాహానికి డెయిరీ ద్వారా "పూస్తే మట్టెలు" బదులుగా రూ. 10,116 అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 577 మంది ఆడబిడ్డల వివాహాలకు రూ. 58,36,932 సహాయం అందించామని వివరించారు. నాగార్జున డెయిరీ చేపడుతున్న కార్యక్రమాలను ఆయన వివరిస్తూ, పాడి పశువుల కొనుగోలుకు రుణాలు, సాధారణ బీమా, ప్రమాద బీమా, లక్ష రూపాయల పశువుల బీమా, వైద్య సదుపాయం వంటి కార్యక్రమాలు చేపడుతున్నందునే పాడి రైతులు తమను కుటుంబ సభ్యులుగా భావించి తోడుగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. ప్రైవేట్ డెయిరీ రంగంలో అత్యధిక పాల సేకరణ కలిగిన డెయిరీ నాగార్జున డెయిరీ అని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డెయిరీ డైరెక్టర్ గణేష్ రావు, డెయిరీ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ ఆకునూరి సుధాకర్, సీసీఎం మల్లారెడ్డి, సూపర్వైజర్ శ్రీధర్ రావు, స్థానిక ఏజెంట్ నరేందర్ రెడ్డి, గ్రామ రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఈద్ అల్ అధా వేడుకలు

**సుల్తానాబాద్,పెద్దపల్లి జిల్లా జూన్-07 సమయజ్యోతి**

సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణం లో ఈద్ అల్ అధా వేడుకలను ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు. ప్రవక్త ఇబ్రహీం విశ్వాసం విధేయతకు గుర్తుగా ఈద్ అల్ అధా బక్రీద్ పండుగ ను ముస్లిం లు ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈద్ ఉల్ అధా ను బక్రీద్,అని కూడా పిలుస్తారు. ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు జరుపుకునే అతి ముఖ్యమైన పండుగలలో ఒకటి. చంద్రుని దర్శనాన్ని బట్టి తేదీ ఖండాలలో మారుతుంది.సౌదీ అరేబియా, ఇండోనేషియా, ఒమన్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ దేశాలలో ఈ పండుగ ఒక రోజు ముందు వస్తుంది. ఆ తర్వాత మన భారత దేశం లో ఒక రోజు తర్వాత జరుపుకుంటారు.ఉదయం ఎనిమిది గంటలకు ఉపదేశం మొదలు కాగా ఎనిమిది ముప్పై నిమిషాలకు నమాజ్ ఆచరించడం తో పండుగ లో అతి ముఖ్య చరణం ముగుస్తుంది. ముస్లిం సోదరులు ఒకరి తో ఇంకొకరు ఆలింగనాలు చేసుకుని ఈద్ శు భాకాంక్షలు తెలుపుకున్నారు.శాంతి భద్రతల దృష్టి పోలీసు బందోబస్త్ ఏర్పాటు చేశారు..



# తాడూరు మండలం కేంద్రం లో 550 లబ్ధిదారులకి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాల పంపిణీ

## - డాక్టరు. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

**నాగర్ కర్నూల్,జూన్ 07, సమయజ్యోతి**

నాగర్ కర్నూల్ నియోజకవర్గంలోని తాడూరు మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నాగర్ కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి స్వయంగా లబ్ధిదారులకు పత్రాలు అందజేశారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ.. ఇల్లు అనేది ప్రతి మనిషి కల. ఆ కలను సాకారం చేయడమే ఇందిరమ్మ హౌసింగ్ పథక లక్ష్యం. అర్హత కలిగిన ప్రతి పేద కుటుంబానికి ఆర్థికంగా అండగా నిలిచి, గృహ నిర్మాణానికి ఈ మంజూరు పత్రాలు అండగా ఉంటాయి. ఇదే చైతన్యంతో నియోజకవర్గంలోని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి ఇల్లు అందించాలన్నదే మా సంకల్పం. ప్రజల మద్దతుతో ప్రభుత్వ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తాం అని తెలిపారు..ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, పార్టీ సీనియర్ నాయకులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు. పత్రాలు అందుకున్న లబ్ధిదారులు, తమ జీవితాల్లో ఇది ఓ మైలురాయిగా నిలుస్తుందని భావిస్తూ, ప్రభుత్వానికి, ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు..



# ఉక్కు పరిశ్రమల ఏర్పాటుతోనే భవిష్యత్

## ఉద్యోగ,ఉపాధి రంగాలను ప్రోత్సహించాలి

**కడప,జూన్7(సమయజ్యోతి):**

దేశంలో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం ముఖ్యం. అలాగే ఈ విషయంలో కొంత నష్టం లేదా కష్టం కలిగిన యువతకు ఉపాధి లక్ష్యంగా ముందుకు సాగాలి. అంతేగానీ వీటి ఏర్పాటు సాధ్యం కాదనుకుంటే దేశంలో లక్షలాదిగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి దక్కదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదని పక్కన పెట్టరాదు. అలాగే స్థానకంగా లభ్యమవుతున్న ముడిసరుకుని విదేశాలకు తరలిస్తున్న తీరును అడ్డుకునేలా లేదు. కడప, బయ్యారం ఉక్కు కర్మాగారాల ఏర్పాటు సాధ్యం కాదంటూ సెయిల్ గతంలో నివేదిక ఇచ్చినా..దేశం కోసం వీటిని నిర్మించాల్సిందే. కేంద్రప్రభుత్వ దగా స్పష్టమవుతోంది. ఈ అంశంపై ఇరు రాష్ట్ర ప్రభుత్వాలు, ఆర్ఐఎన్ఎల్, ఎంఎంటిసి, మెకాన్ సంస్థల ప్రతినిధులతో ఒక టాస్క్‌ఫోర్స్‌ను 2016 అక్టోబర్‌లో నియమించారు. అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లో అపారమైన ఇనుప ఖనిజ నిల్వలున్నాయనీ, అనంతపురం గనుల ఖనిజం నాణ్యత ఎక్కువనీ మెకాన్ సంస్థ నిర్ధారించింది. కడప ఉక్కు కర్మాగారానికి ఆ ఖనిజ నిక్షేపాలను కేటాయిస్తామని రాష్ట్ర ప్రభుత్వం సంసిద్ధతనూ తెలిపింది. వీటన్నిటి ఆధారంగా కడప ఉక్కు కర్మాగార ఏర్పాటు సాధ్యమేనని మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికలో పేర్కొంది. ఇలాంటి విషయాల్లో కాలయాపన చేసి చేతులెత్తేయడం ద్వారా బృహత్తర లక్ష్యాన్ని దెబ్బతీయడం కాక మరోటి కాదు. ఇలా చేయడం ద్వారా నిరుద్యోగ యువతకు ఉన్న అవకాశాలను దెబ్బతీయడం తప్ప మరోటి కాదు. కడప ఉక్కు విషయంలో మోసాన్ని రాష్ట్ర ప్రజలు ముక్త కంఠంతో నిరసించాలి. మెకాన్ సంస్థ సమర్పించిన ప్రాథమిక నివేదికను గురించి ప్రస్తావించలేదంటేనే కడప ఉక్కుపట్ల కేంద్రం ఎంత ప్రతికూలంగా వుందో స్పష్టమవుతోంది.. రైల్వే జోన్ ఏర్పాటుపైనా ఎన్‌డిఎ ప్రభుత్వం దోబూచులాడింది. గిరిజన విశ్వవిద్యాలయ స్థాపనలో కాలయాపన చేసింది. ఉద్దేశపూర్వకంగానే జాప్యం చేస్తోంది. వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక నిధులు మూడేళ్లు మాత్రమే ఇచ్చి, తర్వాత నిలిపివేసింది. పోర్టు ఏర్పాటుకూ తిలోదకాలిచ్చింది. ఇలా అనేక అంశాల్లో తెలుగు ప్రజలపట్ల మోడీ సర్కారు ద్వేషపూరితంగా వ్యవహరిస్తోంది. సంకుచిత స్వార్థ రాజకీయ ప్రయోజనాలకు విరుద్ధంగా అభివృద్ధి సాగాలి. అప్పుడే ఉక్కు పరిశ్రమల ఏర్పాటు సాకారం కాగలదు.

# ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల పేర మోసం

### - 53 లక్షలు నొక్కేసిన ఏడుగురు సభ్యుల ముఠా

### - కాపుకాసి అరెస్ట్ చేసిన విజయనగరం పోలీసులు

**విజయనగరం,జూన్7(సమయజ్యోతి):**

ఆంధ్రప్రదేశ్ సెక్రటేరియట్‌లో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మించి మోసం ఏసిన ముఠాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఏడుగురు నిరుద్యోగుల నుంచి రూ. 53 లక్షలు వసూలు చేసిన ముఠాను పోలీసులు అరెస్టు చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రదీప్ నగర్‌కు చెందిన నిందితుడు కె.సాయి వెంకట్ సుజిత్.. ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తానని, ఆసక్తి ఉన్నవారు తనను సంప్రదంచాలని ఫేస్‌బుక్‌లో పోస్టు పెట్టాడు. దానిని చూసిన విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి ప్రాంతాలకు చెందిన ఏడుగురు నిరుద్యోగ యువకులు సుజీత్‌ను సంప్రదించారు. విజయవాడలోని సెక్రటేరియట్‌లో పలు ప్రభుత్వ విభాగాల్లో ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగాలు వేయిస్తామని చెప్పి వారి నుంచి రూ.53 లక్షలు తీసుకొని మోసం చేశాడు.నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లను సృష్టించి నిందితులు రూ.53 లక్షలు కాజేశారు. ఈ మేరకు నలుగురుని ఒకటో పట్టణం పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి రూ.6 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను విజయనగరం డీఎస్పీ ఎం.శ్రీనివాసరావు శనివారం మీడియాకు వెల్లడించారు. నకిలీ అపాయింట్‌మెంట్ ఆర్డర్లు సృష్టించి వారికి అందించారు. ఏడుగురు బాధితులను విజయవాడ తీసుకొచ్చి నెల రోజుల పాటు- అక్కడే ఉంచారు. తొందర్లోనే మీకు సమచారం ఇస్తామని చెప్పి వారిని వెళ్లిపొమ్మన్నారు. ఎంతకీ ఎలాంటి సమాచారం రాకపోవడంతో బాధితుల్లో ఒకరైన ఎస్.కోటకు చెందిన ఎస్.వినోద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఐ ఎస్. శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. నిందితుల్లో ఐదుగురు ఏపీ వాసులు, నలుగురు హైదరాబాద్‌కు చెందిన వారు ఉన్నట్లు- పోలీసులు గుర్తించారు. వారిపై కేసు నమోదు అయిందనే విషయం తెలిసిన వెంటనే నిందితులు పరారయ్యారు. ముఠాలో కీలక నిందితుడైన సాయి వెంకట్ సుజిత్‌కు ఆరోగ్యం బాగోలేదని చూసేందుకు మిగతా నిందితులు సీహెచ్ మహేష్, రూబిన్ కుమార్, జాన్, యాకూబ్ విజయనగరం వస్తున్నట్లు- పోలీసులకు సమాచారం వెళ్లింది. అప్రమత్తమైన పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో మాటు-వేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు. నింది తులు నేరం చేసినట్లు- అంగీకరించారు. హైదరాబాద్‌లో నకిలీ ఐడీ కార్డులు, అపాయింట్‌మెంట్ ఆర్డర్లు తయారు చేసినట్లు- విచారణలో తేలింది. పరారీలో ఉన్న మిగిలిన నిందితులనూ త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ తెలిపారు.

# రాష్ట్ర మహిళలను అవమానిస్తారా

### ఇంత దిగజారుడు రాతలతో పైశాచికానందమా

### అమరావతి తల్లుల శాపం తగలక మానదు

### జగన్ వెంటనే క్షమాపణలు చెప్పాలి

### మంత్రి లోకేశ్ ట్వీట్

**అమరావతి,జూన్7(సమయజ్యోతి):**

అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి టీవీ జర్నలిస్టు చేసిన వ్యాఖ్యలను మంత్రి నారా లోకేష్ తీవ్రంగా తప్పుబట్టారు. అమరావతి మహిళలను ఉద్దేశించి సాక్షి మీడియాలో వచ్చిన వార్తలపై సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా మంత్రి లోకేశ్ తీవ్రంగా స్పందించారు. రాజధాని మహిళలను అవమానిస్తే కాలగర్భంలో కలిసిపోవడం ఖాయమంటూ హెచ్చరించారు. మహిళలను ఇంత ఘోరంగా అవమానిస్తారా అంటూ విరుచుకుపడ్డారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మంత్రి లోకేష్ స్పష్టం చేశారు. మహిళలను ఇంత ఘోరంగా మీడియా సాక్షిలో అవమానిస్తారా జగన్ అంటూ ప్రశ్నించారు.రాష్ట్ర మహిళలను అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్ రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ కోరాలని డిమాండ్ చేశారు. లేకపోతే రాష్ట్రంలో మహిళలని హింసించే మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయ రోగం పూర్తిగా నయం చేస్తామన్నారు. 'దేవతల రాజధాని అమరావతి.. దెయ్యం జగన్ పనిపడుతుంది' అంటూ మంత్రి ట్వీట్ చేశారు అమ్మల ఆత్మాభిమానం మీద, అమరావతి మీద విద్వేషంతో చేస్తున్న అసత్య ప్రచారం దిగజారుడుతనానికి పరాకాష్ట అంటూ వ్యాఖ్యలు చేశారు. ఆకాశంపై ఉమ్మేయాలనుకుంటే, అది మీ మీదే పడుతుందన్నారు. అమరావతిపై విషం చిమ్మాలనుకుంటే అది తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుందని తెలిపారు. అమరావతి ముమ్మాటికీ దేవతల రాజధానే అంటూ మరోసారి స్పష్టం చేశారు. భూములను త్యాగాలు చేసిన అమ్మల అమరావతి అని అన్నారు. మూడు రాజధానుల కపట కుట్ర పొత్తిళ్లలో తంతుంటే, జై అమరావతి అని నినదించిన శాంతమూర్తుల పవిత్ర భూమి రాజధాని అని చెప్పుకొచ్చారు. జగన్ అనే సైతాన్‌ను తరిమేసిన అన్ని మతాల దేవతలు, దేవుళ్లు కొలువైన రాజధాని అమరావతి అని అన్నారు. కన్నతల్లిని, సొంత చెల్లిని తరిమేసిన దుర్మార్గుడికి మహిళల త్యాగాలు, గొప్పతనం ఏం తెలుస్తుంది అంటూ ఫైర్ అయ్యారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే చివరి రోజు అని ముఖ్యమంత్రి చంద్రబాబు పదేపదే హెచ్చరిస్తున్నారన్నారు. విద్యార్థి దశ నుంచే మహిళలను గౌరవించేలా పాఠాలు బోధిస్తున్నామని తెలిపారు. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తున్నామన్నారు. అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహిళా లోకాన్ని కించపరిచిన జగన్ రెడ్డి గ్యాంగ్‌ను ఎట్టి పరిస్థితుల్లో క్షమించమన్నారు. మహిళలను కించపరిచేలా చీర, గాజులు పెడతాం.. ఆడపిల్లలా ఏడొద్దు, తామేమి గాజులు తొడుక్కోలేదు.. వంటి మాటలు ఎవ్వరు మాట్లాడినా కూటమి ప్రభుత్వం ఊరుకోదని వార్నింగ్ ఇచ్చారు. అమరావతి: అమరావతిపై విషం చిమ్మేందుకు జన్మనిచ్చిన అమ్మలను, జన్మంతా మనతో నడిచిన మహళా లోకాన్ని కించపరిచిన జగన్‌రెడ్డి గ్యాంగ్‌ని ఎట్టి పరిస్థితుల్లో క్షమించబోమని ఐటీ-, విద్యాశాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. మహిళల్ని అవమానపరుస్తూ క్షమించరాని నేరానికి పాల్పడిన జగన్‌రెడ్డి బేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళల జోలికి వచ్చినా, ఆడపిల్లలను అల్లరి చేసినా, అఘాయిత్యాలకు పాల్పడినా వారికి అదే



చివరి రోజని సీఎం చంద్రబాబు పదే పదే హెచ్చరించారని గుర్తు చేశారు. మందుల్లేని మహమ్మారితో బాధపడుతున్న జగన్ మాయరోగం నయం చేస్తాం. మహిళలను అవమానించిన వారు కాలగర్భంలో కలిసిపోవడం ఖాయం. అమరావతిపై విషయం చిమ్మితే అది వెళ్లి తాడేపల్లి ప్యాలెస్‌లో పడుతుంది. మహిళల ఆత్మవిశ్వాసాన్ని దెబ్బతీసేలా మాట్లాడిన వారిని చట్ట ప్రకారం శిక్షిస్తాం' అని లోకేశ్ హెచ్చరించారు.

# రాష్ట్రంలో బ్రాహ్మణులపై దౌర్జన్యాలు

### శాతవాహన కాలేజీ కూల్చివేతే నిదర్శనం

### మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు

**విజయవాడ,జూన్7(సమయజ్యోతి):**

రాష్ట్రంలో బ్రాహ్మణులపై దౌర్జన్యాలు పెరిగిపోయామని.. బ్రాహ్మణులను కూటమి ప్రభుత్వం బలహీనులుగా చూస్తోందంటూ వైఎస్సార్‌సీపీ నేత, మాజీ ఎమ్మెల్యే మల్లాది విష్ణు మండిపడ్డారు. అందుకు నిదర్శనమే విజయవాడలో శాతవాహన కాలేజీ కూల్చివేతేనన్నారు. కాలేజీని కూల్చేస్తుంటే పోలీసులు ఏం చేస్తున్నారు?. ప్రభుత్వం సమాధానం చెప్పాలంటూ విష్ణు డిమాండ్ చేశారు. విద్యార్థుల సర్టిఫికెట్లు- సైతం శిథిలాల కింద ఉండి పోతే ప్రభుత్వం చోద్యం చూస్తోందని.. ఇదే కేసుకు సంబంధించి టీ-డీపీ ఎమ్మెల్సీ.. కాలేజీ ప్రతినిధిని కిడ్నాప్ చేశారు.. అయినా ప్రభుత్వం పట్టించుకోలేదని మల్లాది విష్ణు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీకి చెందిన ఐదు ఎకరాల భూమిని కబ్జా చేయటానికే ఇలా దౌర్జన్యం చేశారు. కోర్టు తీర్పు ఉందని ఎలాంటి దౌర్జన్యమైనా చేస్తారా?. బ్రాహ్మణులు బలహీనంగా ఉన్నారని ఇలాంటి దాడులు చేస్తారా?. రెడ్ బుక్ రాజ్యాంగాన్ని కాలేజీల మీద కూడా చూపిస్తారా?. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దీనికి సమాధానం చెప్పాలన్నారు. అక్రమంగా భూములు లాక్కుంటే లోకేష్ ఏమీ మాట్లాడరా?. బ్రాహ్మణులను బలహీనులుగానే చూస్తారా?. పోలీసులకు ఫిర్యాదు చేస్తే కేసు కూడా నమోదు చేయలేదు. దీన్ని వైఎస్సార్‌సీపీ సీరియస్‌గా తీసుకుంటుంది. మా హయాంలో ఎప్పుడూ ఇలాంటి దారుణాలు జరగలేదు. విజయవాడలో దౌర్జన్యం రాజ్యమేలుతోంది. కిడ్నాప్ చేసిన వారి మీద, కాలేజీని ధ్వంసం చేసిన వారిపై న్యాయ పోరాటం చేస్తాంఅని మల్లాది విష్ణు హెచ్చరించారు.

# పొగాకు రైతులను రోడ్డున పడేసిన కూటమి

### కొనుగోళ్లు లేక అల్లాడుతున్న రైతులు

### పొగాకు రైతులకు అండగా 11న పొదిలికి జగన్

### మాజీ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు

**అమరావతి,జూన్7(సమయజ్యోతి):**



రాష్ట్రంలో పొగాకు పండించిన రైతుల గోడు వర్ణనాతీతంగా ఉందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు మండిపడ్డారు. తాడేపల్లిలోని ఆ పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ కొనుగోలు చేసే వారు లేక పొగాకు రైతులు అల్లాడుతుంటే కూటమి ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు- వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.పొగాకు రైతులకు అండగా నిలిచేందుకు ఈనెల 11న ప్రకాశం జిల్లా పొదిలికి మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ వెడుతున్నారని వెల్లడించారు. ఒక్క పొగాకే కాకుండా రాష్ట్రంలో కోకో, మామిడి, మిర్చి ఇలా ఏ పంట చూసినా రైతుల కష్టాలను ఆదుకునే వారే కనిపించడం లేదని ధ్వజమెత్తారు. వ్యవసాయం దండుగ అనే రీతిలోనే సీఎం చంద్రబాబు వ్యవహరిస్తున్నారని అన్నారు. పొగాకు రైతుల కష్టాల గురించి తెలుసుకుని, వారికి అండగా ఉండేందుకు మాజీ సీఎం వైఎస్ జగన్ పొదిలి వెడుతున్నారని ప్రకటించగానే, కూటమి ప్రభుత్వం స్పందించి హడావుడిగా పొగాకు కొనుగోళ్ళ విషయంలో చర్యలు తీసుకుంటు-న్నామని ప్రకటించి, చేతులు దులుపుకుంది. వర్షాల వల్ల వైఎస్ జగన్ ముందుగా ప్రకటించిన తేదీకి బదులుగా ఈ నెల 11వ తేదీన వెళ్ళేందుకు సిద్ధపడ్డారు. ఈ విషయం తెలియగానే మళ్లీ మంత్రులు ప్రెస్‌మీట్ పెట్టి రైతులను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటు-న్నామంటూ హామీలు గుప్పిస్తున్నారు. కేవలం మాటలకే తప్ప చేతల పరంగా ఎటు-వంటి చర్యలు కనిపించడం లేదని రైతులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. కూటమి ప్రభుత్వం వందల కోట్ల రూపాయలతో కొత్త హెలికాప్టర్‌లను కొనుగోలు చేసేందుకు చూపే శ్రద్ధలో కనీసం రైతులను ఆదుకునేందుకు రూ.1000 కోట్లతో అయినా స్థిరీకరణ నిధిని ఏర్పాటు- చేయలేరా అని రైతులే ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో పొగాకు సాగు చేసిన రైతులు కొనుగోలు చేసేవారు లేక అల్లాడిపోతున్నారు. బర్లీ పొగాకును ప్రోత్సహించిన పలు కంపెనీలు తరువాత ఆ పొగాకును కొనుగోలు చేయకుండా మోసం చేస్తున్నా ప్రభుత్వం తమకు పట్టనట్లుగా వ్యవహరిస్తోంది. రెండుమూడు బేళ్ళు కొనుగోలు చేసి, మిగిలిన దానిని వదిలిస్తుండటంతో రైతులు అన్యాయమైపోతున్నారు. మొత్తం ఏడు కంపెనీలు సిండికేట్‌గా మారి రేటు- పెరగకుండా రైతులను దగా చేస్తున్నాయి. ఈ రోజు రైతుల వద్ద మొత్తం 55 మెట్రిక్ టన్నుల పొగాకు నిల్వలు ఉంటే, ఇప్పటి వరకు కేవలం 25 మెట్రిక్ టన్నులు మాత్రమే కొనుగోళ్ళు చేశారు. మిగిలిన పొగాకును దాచుకునేందుకు కూడా అవకాశం లేకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందుతున్నారు. ఎకరానికి రూ.1.50 లక్షలు పెట్టు-బడులు పెట్టిన వారికి కనీసం పెట్టిన వ్యయం కూడా గిట్టు-బాటు- కావడం లేదు. తక్షణం మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దింపి పొగాకు కొనుగోళ్ళు జరిపించాలి. గతంలో వైఎస్ జగన్ పాలనలో పొగాకు రైతులు ఇలాంటి పరిస్థితినే ఎదుర్కొంటే ఏకంగా రూ.100 కోట్లు- కేటాయించి కొనుగోళ్ళు చేయించేందుకు చర్యలు తీసుకున్నారు. గతంలో ఈక్రాప్, ఇన్సూరెన్స్ కట్టించి, రైతులకు అండగా నిలిచారు. గతంలో ఒంగోలులో కందులు పండకపోతే ఈ-క్రాప్, ఇన్సూరెన్స్ వల్ల నష్టపోయిన రైతులకు ఎకరానికి రూ.12000 పరిహారం అందింది. రాష్ట్రంలో రైతుల వేదన అరణ్య రోదనగా మిగిలిపోతోంది. రాష్ట్రంలో కోకో రైతులు రూ.900 రేటు- కావాలంటే రూ.450 కొంటు-న్నారు. అదనగా రూ.50 కల్పిస్తామని చెప్పారే తప్ప అది కూడా కల్పించడం లేదు. గత ప్రభుత్వంలో రేటు- పడిపోయిన సందర్భంలో రూ.3000 కోట్లతో ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు- చేసి, అవసరమైతే మార్క్‌ఫెడ్‌తో కూడా కొనుగోళ్ళు చేయించి రైతులను ఆదుకున్నాం. మిర్చి రైతులను ఆదుకున్న పరిస్థితి కనిపించడం లేదు. అమ్మబోతే అడవి, ప్రజలు కొనబోతే కొరివిలా తయారైందన్నారు. రాష్ట్రంలో దళారీ వ్యవస్థను పెంచిపోషిస్తున్నారు. మామిడి, కోకో, పొగాకు పంటలకు గిట్టు-బాటు- రేటు- కోసం ప్రభుత్వం ఎటు-వంటి చర్యలు తీసుకోవడం లేదు. ధాన్యానికి మద్దతు ధర ఇస్తామని, 24 గంటల్లో సొమ్ము రైతుకు చెల్లిస్తామని చెప్పారు. ఏప్రిల్ 6న ధాన్యం కొనుగోలు చేసి, నేటికీ చెల్లింపులు చేయలేదు.

# వేశ్యల రాజధాని అంటూ నిందలు వేస్తారా

### అమరావతిపై ఇంతగా నిందలు వేయడమా

### ఇలాంటి వ్యాఖ్యల ప్రసారంపై సాక్షిపై చర్యలు తీసుకోవాలి

### భారతీరెడ్డి మీరు ఇలాంటి వాటిని ప్రోత్సహిస్తారా

### ఆందోళనకు దిగిన అమరావతి మహిళలు,రైతులు

**అమరావతి,జూన్7(సమయజ్యోతి):**

తుళ్లూరులో రాజధాని రైతులు, మహిళలు ఆందోళనకు దిగారు. సాక్షి ఛానల్‌లో వైసీపీ నేతలు పని గట్టుకుని అమరావతిపై విష ప్రచారం చేస్తున్నారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విష ప్రచారంపై కార్యాచరణ కోసం శనివారం రైతులు, మహిళలు సమావేశమయ్యారు. అమరావతి దేవతల రాజధాని కాదు అది వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్‌లో జర్నలిస్ట్ కృష్ణంరాజు నోరుపారేసుకున్నారు. ఇటువంటి చర్చ పెట్టినందుకు కొమ్మినేని శ్రీనివాసరావుపై.. అటువంటి వ్యాఖ్యలు ప్రసారం చేసినందుకు సాక్షి యాజమాన్యం మీద చట్టపరంగా కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని రైతులు, మహిళలు డిమాండ్ చేస్తున్నారు. మరావతి రైతులు, మహిళలపై విషం చిమ్ముతారా అంటూ ఫైర్ అయ్యారు. సెక్స్ వర్కర్లు, వేశ్యలు అని నీచంగా మాట్లాడతారా అంటూ మండిపడ్డారు. 'మీరంతా వచ్చి ఇక్కడ నీచమైన పనులు చేసి వెళ్లారా. మీ ఇళ్లల్లో ఆడవాళ్లు లేరా.. మిమ్మలను చెప్పుతో కొట్టాలి. మమ్మల్ని వేశ్యలు అంటారా, ఎయిడ్స్ కేంద్రాలు ఉన్నాయని అంటారా. గత ఐదేళ్లల్లో జగన్ చేసిన పాపాలకు 270 మంది రైతులు చనిపోయారు. ఆడవాళ్లను గౌరవించలేని వాడు అసలు మగాడే కాదు. భారతీ రెడ్డి ... మీ ఆయన్ను అదుపులో పెట్టు-కో.. నిన్ను తిట్టినప్పుడు మేమంతా తప్పు అని చెప్పాం. ఇప్పుడు మీ సాక్షిలో మమ్మల్ని తిట్టిస్తావా. ఈ కార్యక్రమంపై భారతీ రెడ్డి మాకు క్షమాపణ చెప్పాలి. మాధ్యమాల్లో నుంచి ఆ వీడియోను తొలగించాలి. 24 గంటల్లో క్షమాపణ చెప్పకపోతే సాక్షి కార్యాలయాలను ముట్టడిస్తాం. ఇందులో భాగంగా తుళ్లూరు ఉద్యమ శిబిరం నుంచి పోలీస్టేషన్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఆపై పోలీస్టేషన్‌లో కృష్ణంరాజు, సాక్షిపై ఫిర్యాదు చేశారు. రాజధాని ప్రాంత మహిళలను అవమానించిన వారిపై కఠిన చర్య లు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం రాజధాని మహిళలు మాట్లాడుతూ.. అ కృష్ణం రాజు అనే వాడిని అరెస్టు చేయాలి. లేదంటే వాడి ఇంటికి వెళ్లి చెప్పులతో కొడతాం. అమరావతి దేవతల రాజధాని కాదా. అసలు కృష్ణం రాజు అనే వాడు జర్నలిస్టా. నీ ఇంట్లో ఆడవాళ్లే నిన్ను చెప్పుతో కొట్టినా తప్పులేదు. సాక్షి డిబేట్‌లో ఇంత దారుణ వ్యాఖ్యలు చేస్తే భారతీ రెడ్డి స్పందించరా. నీవు మహిళగా ఈ ఘటనపై క్షమాపణ చెప్పాలి. నీ భర్తకు ఎలాగు సిగ్గు లేదు... నువ్వు అయినా మహిళగా స్పందించు. పోలీసులు కృష్ణంరాజుపై, కొమ్మినేనిపై చర్యలు తీసుకోవాలి. లేదంటే మళ్ళీ అమరావతి నుంచి మరో ఉద్యమం మొదలవుతుంది. జగన్ నీచ రాజకీయాలు మానుకో... లేదంటే నువ్వు, నీ భార్య రోడ్ల మీద తిరగలేరు' అంటూ రాజధాని మహిళలు వార్నింగ్ ఇచ్చారు.

# రాష్ట్రంలో గాడితప్పిన వ్యవస్థలు

**అమరావతి,జూన్7(సమయజ్యోతి):**

ఏపీలో వ్యవస్థలు గాడి తప్పాయి.. రాష్ట్రంలో జరుగుతోన్న క్రైమ్, ప్రస్తుత పరిస్థితినిప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దృష్టికి తీసుకెళ్తాం అని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.. పోలీసుల వేధింపులు భరించలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడి చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యులను గుంటూరు రమేష్ హాస్పిటల్‌లో వైసీపీ నేతలతో కలిసి పరామర్శించిన సందర్భంగా సజ్జల రామకృష్ణారెడ్డి.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చంద్రబాబు నాయకత్వంలో కూటమి ఏర్పాటై ఏడాది అయ్యింది. ఎన్నికలకుముందు మా పాలన డిఫరెంట్ గా ఉంటుందన్నారు. ఇప్పుడు రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారు. పోలీసు వ్యవస్థను ప్రైవేటు- ఆర్మీలా తయారు చేసి ప్రత్యర్థులపై దాడులు చేస్తున్నారు.. తప్పుడు కేసులు పెడుతున్నారు.. రోజూ పది తప్పుడు కేసులు పెడుతున్నారంటూ విమర్శించారు. అరాచక శక్తులు, గూండాలు చేసే పనులు వీళ్లు చేస్తున్నారు. రాష్ట్రంలో ఆర్గనైజ్డ్ గా క్రైం చేస్తున్నారు. క్రిమినల్ గ్యాంగ్‌కు యూనిఫారం వేసినట్లుంది ఈ వ్యవహారం అంటూ సంచలన ఆరోపణలు చేశారు సజ్జల రామకృష్ణారెడ్డి.. ఇక, లక్ష్మీనారాయణ ఏ పార్టీ అన్నది కాదు.. కులాన్ని తీసుకొచ్చారు. అసలు డీఎస్పీకి సివిల్ మ్యాటర్ లో ఏం పని..? అని ప్రశ్నించారు.. ఫ్రెండ్లీ పోలీస్ మరిచి యాభై ఏళ్లక్రితం ఎమర్జెన్సీకి తీసుకెళ్తున్నారని విమర్శించారు. రక్షించాల్సిన వారే అరాచక శక్తి అయితే ఎవరు ఏం చెయ్యగలరు..? అని ఆవేదన వ్యక్తం చేశారు.. శాతవసహన కాలేజీని అర్థరాత్రి కూలగొట్టాల్సిన అవసరం ఏంటి..? దీని వెనుక టీ-డీపీ నేత ఉన్నారన్న ఆయన.. సంఘవిద్రోహక శక్తుల మాదిరిగా ప్రవర్తిస్తున్నారు. నిజాయితీ ఉన్న పోలీసులు లూప్ లైన్ లో ఉన్నారు. వ్యవస్థ గాడి తప్పింది.. అయినా, ఒక్కరిపై చర్యలు లేవు.. పోలీసులే పంచాయతి చేస్తారు... శిక్షలు కూడా వాళ్లే వేస్తారు అంటూ మండిపడ్డారు. మరణవాంగ్మూలం కంటే ఏది ఎక్కువ కాదు.. లక్ష్మీనారాయణ స్వయంగా పోలీసుల వేధింపుల గురించి చెప్పారు.. కృష్ణవేణి, సుధారాణిలను వేధించారు. ఆర్గనైజ్డ్ అరాచకానికి చట్టాన్ని కాపాడే పోలీసులను అడ్డం పెట్టు-కున్నారు.. ఇంత కన్నా దిగజారేది లేదు అంటూ ఫైర్ అయ్యారు సజ్జల.. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ లు పరిస్థితి గమనించాలి.. అదుపుతప్పుతున్న వ్యవస్థలు రేపు మరింత డేంజర్ అవుతాయని హెచ్చరించారు. లక్ష్మినారాయణ ఘటపై జ్యుడీషియల్ విచారణ జరిపించాలి.. తప్పులకు పాల్పడుతున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. తప్పుడు కేసులు, వేధింపులపై కోర్టులు, మానవ హక్కుల సంఘం దృష్టికి తీసుకెళ్తాం అన్నారు.. ఇక, ప్రధాని మోడీ, రాష్ట్రపతి దృష్టికి రాష్ట్రంలో జరుగుతున్న ఘటనలు తీసుకెళ్తాం అని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు..

## చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనపై ఫిర్యాదు

బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాటలో 11 మంది మృతి చెందిన ఘటన యావత్ క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. ఇది యాజమాన్యం నిర్లక్ష్యమేనని సోషల్ మీడియాలో ప్రచారం సాగింది. తాజాగా ఈ ఘటనపై కర్ణాటకకు చెందిన ఎచ్?ఎమ్ వెంకటేశ్ అనే ఓ సామాజిక కార్యకర్త కుబ్బన్ పార్క్ పోలీసు స్టేషన్?లో ఫిర్యాదు చేశాడు.ఐపీఎల్? అనేది జూదం లాంటిదని ఆయన అన్నాడు. అలాగే ఈ విషాదానికి పరోక్షంగా ఆ జట్టు స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీనే కారణం అని ఫిర్యాదులో పేర్కొన్నాడు. అంత భారీ ఎత్తున అభిమానులు అక్కడికి రావడానికి కోహ్లీనే కారణం అని అభిప్రాయపడ్డాడు. అలాగే ఐపీఎల్ అనేది క్రీడ కాదని, అది జూదంలాగా మారిపోయిందని పేర్కొన్నాడు. 'ఈ విషాదానికి రాయల్ ఛాలెంజర్స్ జట్టు, విరాట్ కోహ్లీ ప్రధాన కారణం. అందుకే విరాట్?తోపాటు ఆర్సీబీ ప్లేయర్లను కూడా ఇందులో నిందితులుగా చేర్చి, తగిన చర్యలు తీసుకోగలరు' అని వెంకటేశ్ తన ఫిర్యాదులో పేర్కొన్నాడు.అయితే ఈ కంప్లైంట్?పై బెంగళూరు పోలీసులు స్పష్టతనిచ్చారు. ఈ ఘటనపై ఇప్పటికే దర్యాప్తు ప్రారంభమైనందున దీనిపై మరో ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని సీనియర్ పోలీసు అధికారి తెలిపారు. అలాగే స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీపై కూడా ఎలాంటి కేసు నమోదు కాలేదని క్లారిటీ ఇచ్చారు.ఈ ఘటనపై ఇప్పిటికే ఎఫ్?ఐఆర్ నమోదైంది. ఆర్సీబీ యాజమాన్యం, కేఎస్సీఏ అధ్యక్షుడు రఘురామ్ భట్, ఈవెంట్ మేనేజ్‌మెంట్ కంపెనీ డీఎన్ఏ ఎంటర్టైన్మెంట్‌ను బాధ్యులుగా పేర్కొంటూ పోలీసులు కేసు నమోదు చేశారు. అంతేకాకుండా ఆర్సీబీ మార్కెటింగ్ హెడ్ నిఖిల్ సొసలెతో పాటు డీఎన్ఏ మేనేజ్‌మెంట్ ప్రతినిధులు సునీల్ మ్యాథ్యూ, కిరణ్, సుమంత్‌లను పోలీసులు అరెస్టు చేశారు.మరోవైపు, ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ కర్ణాటక స్టేట్ క్రికెట్ అసోసియేషన్ సంఘం కార్యదర్శి ఎ.శంకర్, కోశాధికారి ఇ.ఎస్. జైరాం తమ పదవులకు రాజీనామా చేశారు. ఈ మేరకు శనివారం అధికారిక ప్రకటన విడుదల చేశారు.



## ఆర్సీబీ అత్యుత్సాహమే తొక్కిసలాటకు కారణం

### బీసీసీఐ సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా వెల్లడి

రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్సీబీ) విజయోత్సవ వేడుకల్లో చోటు చేసుకున్న తొక్కిసలాటకు ఆ ఫ్రాంచైజీ అత్యుత్సాహమే ప్రధాన కారణమని భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా అన్నారు. కాస్త సమయం తీసుకొని వేడుకలు నిర్వహించి ఉంటే ఈ దురదృష్టకర సంఘటన చోటు చేసుకునేది కాదని అభిప్రాయపడ్డారు. తగు జాగ్రత్తలు తీసుకొని ఉంటే ప్రాణ నష్టం తప్పేదన్నారు. ఐపీఎల్ 2025 సీజన్‌లో విజేతగా నిలిచిన ఆర్సీబీ.. 18 ఏళ్లుగా ఊరిస్తున్న టైటిల్‌ను అందుకుంది. దాంతో ఆ జట్టు అభిమానుల ఆనందానికి హద్దే లేకుండా పోయింది. దేశవ్యాప్తంగా ఆర్సీబీ అభిమానులు.. తమ అభిమాన జట్టు విజయాన్ని సెలెబ్రేట్ చేసుకున్నారు. ఆర్సీబీ సైతం బెంగళూరు వేదికగా విజయోత్స వేడుకలను నిర్వహించింది. ఆర్సీబీ ఫ్రాంచైజీ పిలుపుతో విజయోత్సవ సంబరాలకు అభిమానులు లక్షల్లో తరలివచ్చారు. దాంతో బెంగళూరు మొత్తం ఎరుపుమయంగా మారింది. సరైన ప్రణాళిక లేకపోవడంతో పాటు పోలీసుల భద్రతా వైఫల్యం కారణంగా చిన్నస్వామి స్టేడియం ముందు భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో 11 మంది మృతి చెందగా.. 50 మంది గాయపడ్డారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులతో పాటు ఓ మహిళ కూడా ఉంది. ఈ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమవుతోంది.ఈ సంఘటనపై తాజాగా మీడియాతో మాట్లాడిన బీసీసీఐ సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా.. ఇలాంటి ఘటనలను మౌనంగా చూస్తూ ఉండలేమని చెప్పారు.



## నార్వే చెస్ టోర్నీ ఛాంపియన్‌గా కార్ల్‌సన్

నార్వే చెస్ 2025 టోర్నమెంట్‌లో ప్రపంచ ఛాంపియన్ దొమ్మరాజు గుకేశ్ చివరి రౌండ్‌లో ఊహించని రీతిలో ఓటమి చెందడం వల్ల మూడో స్థానానికే పరిమితయ్యాడు. దీంతో ప్రపంచ నంబర్ వన్ మాగ్నస్ కార్ల్‌సన్ తన చివరి రౌండ్?లో గెలిచిన టైటిల్?ను తన ఖాతాలో వేసుకున్నాడు. ఉత్కంఠగా జరిగిన పదో రౌండ్‌లో గుకేశ్‌కు తీవ్ర నిరాశనే మిగిల్చింది. తొమ్మిదో రౌండ్ వరకు గుకేశ్ 14.5 పాయింట్లతో రెండో స్థానంలో ఉన్నాడు. టైటిల్? రేసులో ఉన్న గుకేశ్? పదో రౌండ్?లో ఫాబియానో కరువానా (అమెరికా)తో తలపడ్డాడు. నువ్వా నేనా అన్నట్లు సాగిన ఈ రౌండ్?లో చివరి క్షణాల్లో గుకేశ్ ఓడిపోయాడు. దీంతో మూడో స్థానానికి పరిమితమయ్యాడు. అగ్రస్థానంలో ఉన్న కార్ల్‌సన్ చేతిలో అర్జున్ ఓడిపోయాడు.ఇక మహిళల విభాగంలో కోనేరు హంపి కూడా మూడో స్థానంతోనే టోర్నీని ముగించింది. తొమ్మిదో రౌండ్?లో లీ టింగ్‌జీ (చైనా) చేతిలో ఓడి 13.5 పాయింట్లతో రెండో స్థానంలో ఉంది. చివరి రౌండ్?లో వెన్‌జున్ (చైనా)తో హంపి క్లాసికల్ గేమ్‌ను డ్రా చేసుకుంది. అయితే ఆర్మగెడినో విభాగంలో హంపి విజయం సాధించింది. దీంతో హంపి ఖాతాలో 15 పాయింట్లు వచ్చి చేరాయి. అగ్రస్థానంలో ఉన్న అనా ముజ్‌చుక్ (ఉక్రెయిన్, 16.5), వైశాలితో జరిగిన క్లాసికల్ గేమ్‌ను డ్రా చేసుకోవడం వల్ల టైటిల్‌ను సొంతం చేసుకుంది. చివరి రౌండ్‌లో పుంజుకున్న చైనా క్రీడాకారిణి లీ టింగ్‌జీ (16) రెండో స్థానం సాధించింది.

# ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం అంటే నాకెంతో గౌరవం

## ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిషెల్ స్టార్క్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 సీజన్ కు దుమ్మా కొట్టడంపై ఆస్ట్రేలియా స్టార్ పేసర్ మిషెల్ స్టార్క్ మనసులోని మాటలను బయట పెట్టాడు. తన నిర్ణయాన్ని సమర్థించుకున్నాడు. గతనెల రెండో వారంలో భారత్, పాక్ మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో వారం రోజులపాటు ఐపీఎల్ ను సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. వారం తర్వాత అంటే మే 18 నుంచి ఐపీఎల్ స్టార్ట్ కాగా, చాలామంది విదేశీ ప్లేయర్లు తాము ప్రాతినిథ్యం వహిస్తున్న ఆయా జట్ల ట్రైనింగ్ సెషన్లకి చేరుకున్నారు. అయితే కొంతమంది విదేశీ ప్లేయర్లు మాత్రం బ్రేక్ తర్వాత ఇండియాకు రాలేదు. తమ స్వదేశంలోనే ఉండిపోయారు. అలాంటి వారిలో ఆస్ట్రేలియాకు చెందిన స్టార్క్ తోపాటు జాక్ ఫ్రేజర్ మెక్ గర్క్ తదితరులు ఉన్నారు. తాజాగా ఐపీఎల్ రీ స్టార్ట్ కు తను రాకపోవడం వెనకాల కారణాన్ని స్టార్క్ బయట పెట్టాడు. ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఉండటంతో తన మనసు రెడ్ బాల్ పైకి మళ్ళిందని, అందుకే ఇండియాకు తిరిగి రాలేదని చెప్పుకొచ్చాడు. లాస్ట్ ఎడిషన్ ఫైనల్లో భారత్ ను ఓడించిన ఆసీస్.. ఈసారి డిఫెండింగ్ చాంపియన్ గా బరిలోకి దిగుతోంది. ఇక ఐపీఎల్ రీ స్టార్ట్ తర్వాత తను తిరిగి రాకపోవడానికి కట్టుబడి ఉన్నానని స్టార్క్ తెలిపాడు. ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో సరైన సమచారం లేకుండా తిరిగి రావడం కరెక్టు కాదని భావించినట్లు వెల్లడించాడు. ఇప్పటికీ దీనికి తాను కట్టుబడి ఉన్నానని పేర్కొన్నాడు. మరోవైపు ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఈనెల 11 నుంచి లార్డ్స్ మైదానంలో జరుగుతుంది. డిఫెండింగ్ చాంపియన్ ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికాతో తలపడుతుంది. అయితే ఆసీస్ జట్టులోనే జోష్ హేజిల్ వుడ్ మాత్రం ఐపీఎల్ రీ స్టార్ట్ అయ్యాక తిరిగి వచ్చాడు. తను ప్రాతినిథ్యం వహిస్తున్న రాయల్ చాలెంజర్స్ బెంగళూరు మెయిడిన్ టైటిల్ గెలవడంలో కీలకపాత్ర పోషించాడు. ఇక ఐపీఎల్ రీస్టార్ట్ కు రాకపోవడం, టోర్నీ నుంచి తప్పుకోవడం లాంటిది కాదని స్టార్క్ అన్నాడు. తననెంతో ఆదరించిన ఢిల్లీ క్యాపిటల్స్ యాజమాన్యం అంటే తనకెంతో గౌరవమని చెప్పాడు. అయితే కొంతమంది ప్లేయర్ ఐపీఎల్ యాక్షన్ లో ఎంపికయ్యాక, టోర్నీ ప్రారంభానికి ముందు తప్పుకున్నారని, తాను అలాంటి వాడిని కాదని చెప్పుకొచ్చాడు. అయితే ఈ విషయాన్ని ఇంగ్లాండ్ స్టార్ బ్యాటర్ హేరీ బ్రూక్ ను ఉద్దేశించే అన్నట్లు పలువురు భావిస్తున్నారు. తను గత రెండేళ్లుగా ఐపీఎల్ యాక్షన్ లో పేరు నమోదు చేసుకుని, వేలంలో అమ్ముడు పోయాక, టోర్నీ నుంచి తప్పుకున్నాడు. దీంతో అతనిపై ఈసారి బీసీసీఐ కొరడా ఝుళిపించి, నిషేధం కూడా విధించింది. అయితే తను బ్రూక్ మాదిరిగా చేయలేదని స్టార్క్ సంజాయిషీ ఇచ్చాడు. ఇక ఐపీఎల్లో ఆడిన మ్యాచ్ ల మేరకే డబ్బులు వస్తాయని సమాచారం. దీంతో స్టార్క్ కు తన రెమ్యునరేషన్ లో ఆ మేరకు కోత పడుతుందని తెలుస్తోంది. దీంతో తనకు లభించిన దానితోనే సంతృప్తి పడతానని స్టార్క్ ఈ సందర్భంగా చెప్పుకొచ్చాడు..

# ఫైనల్‌కు చేరిన అల్కరాజ్



స్పెయిన్ యువ టెన్నిస్ సంచలనం కార్లోస్ అల్‌కరాజ్ 2025 ఫ్రెంచ్ ఓపెన్ (రోలాండ్ గ్యారోస్) ఫైనల్‌కు చేరాడు. శుక్రవారం జరిగిన సెమీఫైనల్‌లో అతడు ఇటలీ ఆటగాడు లోరెంజో ముసెట్టీపై విజయం సాధించాడు. అయితే ఈ మ్యాచ్ నాటకీయంగా ముగిసింది %-% ముసెట్టీ గాయం కారణంగా మధ్యలోనే ఆటను వదిలివేశాడు.స్పెయిన్ సంచలనం కార్లోస్ అల్‌కరాజ్ ఫ్రెంచ్ ఓపెన్ 2025 ఫైనల్‌కు ప్రవేశించాడు. ఇటలీ ఆటగాడు లోరెంజో ముసెట్టీతో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. చివరి వరకు పోరాడిన ముసెట్టి గాయం కారణంగా వైదలొగడంతో కార్లోస్ అల్‌కరాజ్‌ను విజేతగా ప్రకటించారు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో అల్కరాజ్ మొదటి సెట్‌లో వెనుకంజలో ఉన్నాడు. మొదటి సెట్‌లో మాత్రం మూసెట్టీ చూలా దూకుడుగా ఆడాడు. రెండో సెట్‌లో మాత్రం అల్కకరాజ్ పుంజుకొని విజయం సాధించాడు. ఈ సెట్ హోరాహోరీగా సాగింది. తగ్గేదేలే అన్నట్టు ఇరువురు వీరోచితంగా పోరాడారు. ఆట ఆడుతున్న ముసెట్టి, అల్కరాజ్ ఊపిరి తీసుకోకుండా పోరాడుతుంటే చూసే ప్రేక్షకులు కూడా ఊపిరి బిగబట్టి చూశారు. మ్యాచ్ టై-బ్రేక్‌లో అల్కరాజ్ సెట్‌ను గెలుచుకున్నాడు. మూడో సెట్‌లో స్పెయిన్ ఆటగాడు పూర్తి ఆధిపత్యం చూపించాడు. 6-0తో సెట్ గెలుచుకున్నాడు. నాల్గో సెట్‌లో కూడా 2-0తో అల్కరాజ్ ఆధిక్యంలో ఉన్నారు. ఇంతలో ముసెట్టీకి గాయమైంది. ఆయన ఎడమ తొడ కండరాల పట్టేశాయి. మూడో సెట్ సమయంలో కూడా కాస్త ఇబ్బంది పడ్డాడు. అయినా ఆటను కంటిన్యూ చేశాడు. నాల్గో సెట్‌లో మాత్రం ఆ పోరాటాన్ని కంటిన్యూ చేయలేకపోయాడు. గాయం బాధ ఎక్కువైనందున ఆట నుంచి వైదొలగుతున్నట్టు ప్రకటించాడు. ఈ విజయం స్పందించిన అల్కరాజ్ తాను సంతృప్తిగా లేనని చెప్పాడు. ముసెట్టీ అలా వైదొలగడం బాధగా ఉందన్నాడు. ఎప్పుడైనా పోరాడి గెలిస్తేనే కిక్ ఉంటుందని చెప్పుకొచ్చాడు. ఇలా ప్రత్యర్థి గాయం కారణంగా వైదొలగి మనం గెలిస్తే అది ధర్మబద్ధమైన గెలుపు కాదని అభిప్రాయపడ్డాడు. ఫ్రెంచ్ ఓపెన్ ఫైనల్‌కు చేరుకున్న అల్కరాజ్ జానిక్ సిన్నర్ లేదా నోవాక్ జొకోవిచ్‌తో తలపడబోతున్నాడు. తమ సెమీఫైనల్ మ్యాచ్ వాళ్లిద్దరు ఆడనున్నారు. అందుకే ఈ మ్యాచ్ తాను చూస్తానని అన్నాడు అల్కరాజ్. అత్యుత్తమ మ్యాచ్‌లలో ఒకటి అవుతుందని అభిప్రాయపడ్డాడు. అందులో వాళ్లిద్దరి టెక్నిక్ ఎలా ఉంటుందో తెలుసుకోవడానికి కూడా ఉపయోగపడుతుందని తెలిపారు. 2025 నాటికి కార్లోస్ అల్కరాజ్ నికర ఆస్తులు సుమారు 350 కోట్ల రూపాయలకుపైగా ఉంటాయని ఫోర్బ్స్ సహా అంతర్జాతీయ మీడియా సంస్థలు అంచనా వేస్తున్నాయి. కార్లోస్ అల్కరాజ్ ప్రపంచంలోనే అత్యంత సంపన్న టెన్నిస్ క్రీడాకారుడిగా సీఈవో టుడే 2025 లెక్కల చెబుతున్నాయి. పే చెక్ ఇండియా నివేదిక ప్రకారం అతని ఏడాది సంపాదన 38 కోట్లుపైమాటే అంటున్నారు. ప్రైజ్ మనీ ప్రకారం టోర్నమెంట్ల ద్వారా %వి%38 మిలియన్‌కు సంపాదించినట్టు తెలుస్తోంది. ఇవి కాకుండా వివిధ బ్రాండ్లకు అంబాజిడర్‌గా ఉన్నందున ఎండోర్స్‌మెంట్ డీల్ ద్వారా కూడా సంపాదన భారీగానే ఉంటుంది. ఇతను ప్రజల్లో ఒకసారి కనిపించేందుకు ఏడు నుంచి 15 కోట్ల రూపాయలు వరకు ఛార్జ్ చేస్తాడట. అల్కరాజ్ వద్ద మొత్తం నాలుగు లెటెస్ట్ ఫీచర్డ్ కార్లు ఉన్నాయి. అధునాతన టెక్ ఫీచర్లు ఉన్న బీఎండబ్ల్యూ 1 సిరీస్ లగ్జరీ, స్పోర్టీ ఎస్‌యూవీ ఉంది. హై-ఎండ్ ఎలక్ట్రిక్ ఎస్‌యూవీ బీఎండబ్ల్యూ %ఙశ%1 కలిగి ఉన్నాడు. వింబుల్డన్ 2023 తర్వాత సెల్ఫ్ రివార్డ్‌గా బీఎండబ్ల్యూ %వీ%4 కొనుగోలు చేశాడు. స్టైలిష్, ఎలక్ట్రిక్ కారు మినీ కూపర్ ఎస్ఈ లిమిటెడ్ ఎడిషన్ కారు కూడా ఉంది.

## మరోసారి సత్తా చాటిన జ్యోతి యర్రాజీ

### గోల్డ్ మెడల్ సాధించిన తెలుగు తేజం


తెలుగు తేజం, భారత హర్డిల్ క్వీన్ జ్యోతి యర్రాజీ మరోసారి సత్తా చాటింది. తైవాన్ అథ్లెటిక్స్ ఓపెన్-2025లో బంగారు పతకం సాధించింది. శనివారం జరిగిన 100 మీటర్ల హర్డిల్స్ ఫైనల్లో జ్యోతి 12.99 సెకన్లలో రేసును పూర్తి చేసి అగ్రస్థానంలో నిలిచింది. చివరి రెండు హర్డిల్స్ వరకు వెనుకంజలో ఉన్న జ్యోతి యర్రాజీ రెప్పపాటు సమయంలో అందరినీ దాటుకుంటూ వచ్చి విజేతగా నిలిచింది. ప్రస్తుతం జ్యోతి యర్రాజీ రేసుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. బంగారు పతకం సాధించిన జ్యోతి యర్రాజీకి తెలుగు రాష్ట్రాల ప్రముఖులు సోషల్ మీడియా వేదికగా అభినందనలు తెలియజేశారు.జ్యోతితో పాటు పూజ, తేజస్ శిర్సే, అబ్దుల్లా అబూబాకర్ బంగారు పతకాలు సాధించారు. పురుషుల 110 మీటర్ల హర్డిల్స్ రేసును తేజస్ శిర్సే 13.52 సెకన్లలో పూర్తి చేసి పసిడి పతకాన్ని సొంతం చేసుకున్నాడు. ఇది అతని కెరీర్ బెస్ట్ టైమింగ్ కావడం విశేషం. పురుషుల ట్రిపుల్ జంప్‌లో అబ్దుల్లా అబూబాకర్ తన మూడో ప్రయత్నంలో 16.21 మీటర్లు దూకి బంగారు పతకం గెలిచాడు. మహిళల 1500 మీటర్ల రన్నింగ్ ఈవెంట్‌లో పూజ 4:11.65 సెకన్ల టైమింగ్‌తో అగ్రస్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించింది. ప్రస్తుతం భారత్ ఖాతాలో నాలుగు బంగారు పతకాలు చేరాయి. ఈ మెడల్స్ సంఖ్య పెరిగే అవకాశం ఉంది.జ్యోతి యర్రాజీ సూపర్ ఫామ్‌లో ఉంది. ఇటీవల సౌత్‌కొరియా వేదికగా జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లోనూ జ్యోతి యర్రాజీ గోల్డ్ మెడల్ సాధించింది. ఈ టోర్నీలో 100 మీటర్ల హర్డిల్స్‌ను జ్యోతి యర్రాజీ 12.96 సెకన్లలోనే పూర్తి చేసింది.కేరళ వేదికగా ఈ ఏడాది ఏప్రిల్‌లో జరిగిన నేషనల్ ఫెడరేషన్ సీనియర్ అథ్లెటిక్స్ 2025 పోటీల్లోనూ జ్యోతి యర్రాజీ బంగారు పతకం సాధించింది. ఫిబ్రవరిలో ఉత్తరాఖండ్ వేదికగా జరిగిన నేషనల్ గేమ్స్‌లోనూ జ్యోతి యర్రాజీ 100 మీటర్ల హర్డిల్స్‌తో పాటు 200 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకాలు గెలిచింది.



# వచ్చే ఏడాదిలో ఆ రెండు సినిమాలపైనే దృష్టి



ఇండియన్ సినిమా ఇండస్ట్రీలో భారీ బడ్జెట్ చిత్రాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్నాయి. ప్రతి సినిమా కూడా రికార్డులని బ్రేక్ చేసేలా చిత్రీకరించబడుతుంది. అయితే పురాణేతిహాసం 'రామాయణం' ఆధారంగా 'దంగల్' ఫేం నితీష్ తివారీ తెరకెక్కిస్తున్న రామాయణం -1, రామాయణం -2 చిత్రాలపై అందరిలో చాలా ఆసక్తి నెలకొంది. అందుకు కారణం ఇందులో బిగ్గెస్ట్ స్టార్స్ నటిస్తుండడం. ఇందులో రావణాసురుడి పాత్ర పోషిస్తున్న యష్ ఈ చిత్రాన్ని నిర్మిస్తుండడం విశేషం. దాదాపు ఈ చిత్రాలని రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందిస్తున్నట్టు టాక్. రావణాసురుడి పాత్ర ప్రేక్షకులకి పిచ్చెక్కించనుందని అంటున్నారు. ఇప్పటికే 70రోజుల పాటు రావణాసురుడి పాత్రపై చిత్రీకరణ సాగినట్టు వార్తలు రావడంతో రాముడు, లక్ష్మణుడు, సీతల పాత్రకి సంబంధించిన సన్నివేశాలు కూడా దాదాపు పూర్తైనట్టు తెలుస్తుంది. ఇక ఇందులో కునాల్ కపూర్ ఇంద్రదేవుని పాత్ర పోషిస్తున్నాడు. ఈ మధ్య రావణ్, ఇంద్ర దేవుని మధ్య పోరాటంకి సంబంధించిన సన్నివేశాలు కూడా చిత్రీకరించారు. ఈ చిత్రంలో రణబీర్ కపూర్ రాముడిగా, సాయి పల్లవి సీతగా నటిస్తుండగా, సన్నీడియోల్ ఆంజనేయుడి పాత్రను పోషిస్తున్నారు. 2026 దీపావళికి తొలి భాగం రిలీజ్ చేసే ఆలోచనలో ఉన్నారు మేకర్స్. ఇక రెండో భాగం 2027లో విడుదల కానుంది. అయితే రామాయణంకి సంబంధించి అనేక సీరియల్స్, సినిమాలు వచ్చాయి. అయితే ఎన్నిసార్లు రామాయణం వచ్చిన ప్రజలు ఆదరిస్తూనే ఉన్నారు. ప్రభాస్ నటించిన ఆదిపురుష్ మాత్రం కాస్త తేడా కొట్టింది. ఈ సినిమాలో చేసిన తప్పులు నితీష్ చేయకుండా రామాయణం చిత్రాలని టెక్నాలజీని సద్వినియోగం చేసుకుంటూ అవెంజర్స్, అవతార్ రేంజులో తెరకెక్కించాలని అభిమానులు కోరుకుంటున్నారు. రామాయణంలో ఎన్నో కథలు ఉంటాయి. ఒక్కొక్కరు ఒక్కో కథని బేస్ చేసుకొని సినిమాలు తీస్తుంటారు. ఇప్పుడు నితీష్ దేనిని బేస్ చేసుకొని సినిమాలు తీస్తున్నాడనేది ప్రస్తుతం సస్పెన్స్‌గా మారింది. రావణ- రాముడి పోరాటాలు, యుద్ధాలపైనా? ఏమోషన్స్ పైనా? అనేది తెలియాలంటే కొద్ది రోజులు వేచి చూడక తప్పదు.




# కంటికి కపడని యుద్ధం చేస్తున్న త్రిష, నయన్

థగ్ లైఫ్ సినిమాతో శ్రుతిహాసన్ మాత్రమే కాదు, త్రిష అండ్ నయన్ కూడా యమాగా ట్రెండ్ అవుతున్నారు. శ్రుతి పాట పాడారు, ఆ పాట గురించి మాట్లాడారు కాబట్టి ట్రెండింగ్ ఓకే. త్రిష అందులో యాక్ట్ చేశారు కాబట్టి ఓకే. మరి నయనతార ప్రస్తావన ఎందుకొచ్చినట్టు.. కమాన్ లెట్స్ వాచ్... థగ్ లైఫ్‌లో త్రిష షుగర్ బేబీ అంటూ స్టెప్పులేసిన తీరు చూసి, వింటేజ్ పొన్ను ఈజ్ బ్యాక్ అని అనుకున్నారు. ఎలాగూ గుడ్ బ్యాడ్ అగ్లీ హిట్ మీదున్నారు కదా... థగ్ లైఫ్ కూడా ఆ సక్సెస్ స్ట్రీక్‌ని కంటిన్యూ చేస్తుందని భావించారు జనాలు. కాకపోతే అనుకున్నదొకటి అయ్యిందొకటి. థగ్ లైఫ్‌లో త్రిష రోల్ మీద ట్రోల్ స్టార్ట్ అయింది. కొన్ని సన్నివేశాల్లో త్రిష హద్దు మీద అందాల ప్రదర్శన చేశారనే టాక్ వైరల్ అవుతోంది. అంతే కాదు, ఈ సినిమాలో త్రిష రోల్ తీసేసినా కథా పరంగా పెద్దగా వచ్చే నష్టం ఏమీ లేదనే మాటలూ వినిపిస్తున్నాయి. మణిరత్నం థగ్ లైఫ్ కథ చెప్పగానే... కేరక్టర్ పేలవంగా ఉందని అర్థం చేసుకున్నారు కాబట్టే, ఈ సినిమా నుంచి నయనతార తప్పుకున్నారని అంటున్నారు నెటిజన్లు. సినిమా నుంచి క్విట్ అయి మంచి పని చేశారంటూ నయన్‌కి థాంక్స్ చెప్పుకుంటున్నారు ఫ్యాన్స్. ఒకప్పుడు నయన్‌కీ, త్రిషకీ మధ్య పచ్చగడ్డి వేసినా భగ్గుమనేది. కానీ ఇప్పుడు ఇద్దరూ ఫ్రెండ్లీగానే ఉంటున్నారు. వారిద్దరు కలిసి పోయినా, ఫ్యాన్స్ లో మాత్రం ఇంకా ఐకమత్యం రాలేదనే విషయం.. ఇప్పుడు త్రిషను నెగటివ్‌గా ట్రోల్ చేయడాన్ని బట్టి అర్థం అవుతోందంటున్నారు క్రిటిక్స్.

# అక్కడ ట్యాటు తొలగించిన సమంత

స్టార్ హీరోయిన్ సమంత ప్రస్తుతం నిర్మాతగానూ సినిమాలు చేస్తుంది. హీరోయిన్ గా స్టార్ డమ్ అందుకుంది సామ్.. ఇప్పుడు నిర్మాతగా మారింది. ఇటీవలే శుభం అనే సినిమా చేసింది. ఈ సినిమా మంచి విజయాన్ని అందుకుంది. తక్కువ సమయంలో స్టార్ హీరోయిన్‌గా మారిపోయిన సమంత.. టాలీవుడ్ లో దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించారు. సమంత అందానికి, నటనకు ఫిదా కానీ కుర్రాడు ఉండడు. సమంత తెలుగుతో పాటు తమిళ్, హిందీలోనూ నటిస్తూ మెప్పిస్తుంది. సిటాడెల్ అనే సిరీస్ తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. సామ్ గతంలో ఫ్యామిలీ మ్యాన్ 2 వెబ్ సిరీస్ లో నటించి మెప్పించింది. ఈ సిరీస్ తో హిందీ ఆడియన్స్ కు దగ్గరయిన సామ్ ఇప్పుడు. సిటాడెల్ సిరీస్ తో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకుంది. ప్రస్తుతం ఈ సిరీస్ ఓటీటీలోఅదరగొడుతోంది. నెట్ ఫ్లిక్స్ లో ట్రెండింగ్‌లో ఉంది ఈ సిరీస్. త్వరలోనే సమంత హీరోయిన్ గా ను బిజీ కానుంది. ఇదిలా ఉంటే తాజాగా సమంతకు సంబందించిన ఓ వీడియో వైరల్ అవుతుంది. ఈ వీడియోలో సమంత మెడ పై టాటూ కనిపించకపోవడంతో నెటిజన్స్ షాక్ అవుతున్నారు. సమంత టాటూ కనిపించకపోవడంతో భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. సమంత టాటూ తొలగించిందని కొంతమంది. లేదు మేకప్ తో కవర్ చేసిందని మరికొంతమంది అంటున్నారు. సమంత మెడపై వైఎమ్‌సి అనే టాటూ ఉంటుంది. తన మొదటి సినిమా ఏమాయ చేసావె గుర్తుగా ఆ టాటూ వేయించుకుంది సమంత. గౌతమ్ మీనన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో నాగ చైతన్య హీరోగా నటించాడు. అయితే ఈ వైఎమ్‌సి టాటూ గురించి పలు ఇంటర్వ్యూల్లోనూ చెప్పింది సమంత. ఇప్పుడు టాటూ కనిపించక పోవడంతో నెటిజన్స్ రకరకాలుగా స్పందిస్తున్నారు. ఇక సామ్ సినిమాల విషయానికొస్తే.. బాలీవుడ్ లో రక్త్ బ్రహ్మాండ్ అనే సిరీస్ లో నటిస్తుంది. ఈ సిరీస్ కు రాజ్ డీకే దర్శకత్వం వహిస్తున్నారు. అలాగే మా ఇంటి బంగారం అనే సినిమాలోనూ నటిస్తున్నారు సామ్.



# సినిమాకు విచిత్రమైన టైటిల్

కొన్నాళ్లుగా ఫ్లాపులతో సతమతం అవుతున్న పూరీ జగన్నాథ్ ఇప్పుడు టాలెంటెడ్ హీరో విజయ్ సేతుపతితో కలిసి ఓ ప్రాజెక్ట్ చేసేందుకు సిద్ధమయ్యాడు. ఈ సినిమాను చాలా పకడ్బందీగా ఎలా అయినా హిట్టు కొట్టాలని గట్టిగానే ప్లాన్ చేసారు పూరీ జగన్నాథ్. కొద్ది రోజులుగా ఈ సినిమాకు సంబంధించి అనేక రకాల వార్తలు సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తూ ఉన్నాయి. ఈ సినిమాలో టబు, రాధిక ఆప్టే వంటి హీరోయిన్లు నటించబోతున్నారు అంటూ వార్తలు రాగా, ఆ తర్వాత రాధికా ఆప్టే స్థానంలో నటి నివేదా థామస్ నటించనున్నట్టు ప్రచారం జరిగింది. వీటిపై ఇంతవరకు ఎలాంటి క్లారిటీ లేదు. ఇక ఈ సినిమా షూటింగ్ కోసం హైదరాబాద్ , చెన్నైలలో లొకేషన్లను వెతుకుతున్నారట. ఈ సినిమా షూటింగ్ జూన్ చివరి వారంలో ప్రారంభమవుతుందని తెలుస్తుంది. విజయ్ సేతుపతి, దర్శకుడు పూరి జగన్నాథ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం కాగా, ఈ మూవీ హిట్ కావడం పూరీ జగన్నాథ్‌కి చాలా అవసరం. ఈ సినిమాపైనే పూరీ భవితవ్యం ఆధారపడి ఉంటుంది. ఏమాత్రం తేడా కొట్టి బెడిసి కొట్టినా కూడా పూరి జగన్నాథ్ కెరీర్ అంధకారంలో పడడం ఖాయం. అందుకే ఈ మూవీని ఒళ్లు దగ్గర పెట్టుకొని చిత్రీకరించనున్నాడు. పూరి జగన్నాథ్ తనదైన శైలిలో, ఓ సరికొత్త కథాంశంతో ఈ చిత్రాన్ని పూర్తిస్థాయి మాస్ కమర్షియల్ ఎంటర్‌టైనర్‌గా తీర్చిదిద్దుతాడని తెలుస్తుంది. విజయ్ సేతుపతి ఇమేజ్‌కు తగ్గట్టుగా ఆయన పాత్రను పవర్‌ఫుల్‌గా డిజైన్ చేసినట్లు సమాచారం. పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ ఈ చిత్రాన్ని నిర్మించనుండగా, ఇప్పటికే నటీనటులు, సాంకేతిక నిపుణుల ఎంపిక పూర్తయినట్టు తెలుస్తుంది. తొలి షెడ్యూల్‌లో విజయ్ సేతుపతితో పాటు ప్రధాన తారాగణం అంతా పాల్గొననున్నారు. ఈ సినిమాలో కన్నడ నటుడు దునియా కీలక పాత్ర పోషించనున్నట్లు తెలుస్తుంది. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ఈ సినిమాను ఏకకాలంలో విడుదల చేయనున్నారు. అయితే ఈ మూవీకి 'బెగ్గర్' అనే టైటిల్ ముందుగా అనుకున్నారు..ఇప్పుడు 'భవతీ భిక్షాందేహి' అనే టైటిల్ పరిశీలిస్తున్నారని తెలుస్తుంది. మూవీ టైటిల్ చూస్తుంటే బిచ్చగాడు మూవీ తరహాలో ఈ మూవీ ఉంటుందా అని కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.



# కోలీవుడ్‌లో నెంబర్‌వన్‌గా మమిత బైజు

కొత్త సినిమాల టాపిక్ వచ్చిన ప్రతిసారీ క్రేజ్ ఉన్న హీరోయిన్లను గురించి మాట్లాడుకోవడం అలవాటు. ఇప్పుడు మమిత బైజు గురించి కూడా కోలీవుడ్‌లో అలాంటి టాపిక్కే నడుస్తోంది. ఫోర్త్ కమింగ్ స్టార్ హీరోల సినిమాల్లో నాయికగా మమిత పేరే స్ట్రాంగ్‌గా వినిపిస్తోంది. ప్రేమలు సినిమా తో పాపులారిటీ సంపాదించుకున్నారు మమిత బైజు. తెలుగులో వరుస సినిమాలతో హల్‌చల్ చేసే అవకాశాలు చాలానే ఉన్నాయనే టాక్ అప్పట్లో బాగా నడిచింది. బట్, సర్‌ప్రైజింగ్గా ఆమె కోలీవుడ్‌కే పరిమితమయ్యారు. ప్రస్తుతంవిజయ్‌తో జననాయగన్ సినిమా చేస్తున్నారు మమిత. ఇటు తెలుగు ప్రొడక్షన్ హౌస్‌కి కూడా సైన్ చేశారు ఈ బ్యూటీ. ప్రదీప్ రంగనాథన్ నెక్ట్స్ సినిమాలో నాయికగా నటిస్తున్నారు మమిత బైజు. ఈ సినిమా ఓపెనింగ్ ఆ మధ్య జరిగింది. నెక్ట్స్ సూర్య సినిమాలోనూ హీరోయిన్‌గా నటిస్తున్నారు మమిత. పళని మురుగన్ ఆలయాన్ని దర్శించి పనులు మొదలుపెట్టేసింది టీమ్. సూర్య పక్కన ప్రేమలు బ్యూటీని ఎప్పుడెప్పుడు చూస్తామా అని వెయిట్ చేస్తున్నారు ఫ్యాన్స్. వీటన్నిటికీ తోడు ధనుష్ తోనూ త్వరలో మమిత జోడీ కట్టనున్నారనే టాక్ స్ప్రెడ్ అవుతోంది. ఇప్పుడు వినిపిస్తున్న ఈ ప్రాజెక్టులన్నీ థియేటర్లకు వచ్చి సక్సెస్ అయితే, నెక్ట్స్ నెంబర్ వన్ హీరోయిన్ రేసుకి మమిత టఫ్ పోటీ ఇవ్వడానికి రెడీగా ఉన్నట్టే మరి.



EDITED, PRINTED AND PUBLISHED BY FAISAL KHAN PRINTED AT UJALA PRESS, LIG, 211 APHB COLONY ADILABAD, TELANGANA.
PUBLISHED FROM H.NO.4-4-120/C/3, SANJAY NAGAR COLONY, ADILABAD, TELANGANA STATE. EDITOR : FAISAL KHAN, RNI : APTEL/2013/53323, CELL : 94400 62685